పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# 6. అల్ అన్ ఆమ్ పరిచయం

సూరె అల్ అన్ఆమ్‌లో ఖురైషులనుద్దేశించి వారి ముందు దేవుని ఏకత్వం, తీర్పుదినం, దైవదౌత్యానికి సంబంధించిన సాక్ష్యాధారాలను విశదపరుస్తూ విశ్వసించటానికి వారికి ఆహ్వానించబడింది. దానితో పాటు ఒకవేళ విశ్వసించకపోతే దాని పర్యవసానానికి సిద్ధంగా ఉండమని హెచ్చరించబడింది. ఎందుకంటే పూర్వకాలానికి చెందిన జాతులు ప్రవక్తలను తిరస్కరించి దైవశిక్షకు గురయ్యారు.

అరబ్బులు "మేము ఇబ్రాహీమ్ జాతి వారమని, ఈ విగ్రహారాధన మొదలైనవన్నీ ఇబ్రాహీమ్ నుండి పొందామ"ని అనేవారు. అందువల్లే సూరె అన్ ఆమ్‌లో ఇబ్రాహీమ్ పద్ధతిని అంటే అతడు ఏకత్వం పాటించేవాడని, ఒక్క దైవాన్నే ప్రార్థించేవారని, అతడు విగ్రహాలను పగలగొట్టేవాడని, విగ్రహాలను పూజించేవాడు కాదని, ప్రవక్త ముహమ్మద్ (స) సందేశం కూడా అటువంటిదేనని, ముహమ్మద్ ప్రవక్త (స) కూడా దేవుడు ఒక్కడే అని, అతన్ని ఆరాధించటం సత్యమని, అల్లాహ్‌ను వదలి విగ్రహాలను పూజించటం తప్పని విగ్రహాలు దైవాలు కావని, విగ్రహాలు నిర్జీవులని, మానవుని కన్నా బలహీనమైనవని మాత్రమే బోధించారని విశదపర్చడం జరిగింది.

అందువల్లే ఎవరు అల్లాహ్‌ను పూజిస్తున్నారో వారే ఇబ్రాహీమ్ సంఘానికి చెందినవారు, మరెవరు విగ్రహాలను పూజిస్తున్నారో వాళ్ళు ఇబ్రాహీమ్ సంఘానికి చెందనివారు. ఈ సూరా మక్కాలో అవతరించింది. ఇందులో 165 ఆయత్‌లు ఉన్నాయి.

https://teluguislam.net/quran/

# 6. అల్ అన్ ఆమ్

**ఆయత్‌లు : 165** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) స్తోత్రం కేవలం అల్లాహ్ కొరకే. ఆయన ఆకాశాలనూ, భూమినీ సృష్టించాడు. చీకట్లనూ వెలుగునూ ఏర్పాటు చేశాడు. ఇంత జరిగినా తిరస్కారులు ఇతరులను తమ ప్రభువుకు సమానంగా పరిగణిస్తున్నారు.

(2) ఆయనే మిమ్మల్ని మట్టితో సృష్టించాడు. ఆపై మీ కోసం ఒక వ్యవధిని నిర్ణయించాడు. ఆయన వద్ద మరొక వ్యవధి కూడా ఉంది. మీరు ఇంకా అనుమానంలోనే పడివున్నారు. (3) ఆ ఒక్క దైవమే ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్నాడు. మీ రహస్య విషయాలూ, మీ బహిరంగ విషయాలూ అన్నీ ఆయనకు తెలుసు. మీరు సంపాదించేదాన్ని కూడా ఆయన బాగా ఎరుగును. (4) ప్రజలు తమ ప్రభువు తరఫు నుండి వచ్చిన సూచనలను తిరస్కరిస్తూ వచ్చారు.

(5) అయితే వారి వద్దకు వచ్చిన సత్యాన్ని తిరస్కరించారు. సరే. వారు ఎగతాళి చేస్తూ వచ్చిన వాటిలో కొన్ని వార్తలు త్వరలోనే వారికి అందుతాయి. (6) తమ కాలంలో ఎంతో శక్తిగల ఎన్ని జాతులను మేము వారికి పూర్వం నాశనం చేశామో వారు చూడలేదా? మేము మీకు ప్రసాదించని అధికారాన్ని భూమిపై వారికి ప్రసాదించాము. మేము వారిపై ఆకాశం నుండి వర్షాలను కురిపించాము. వారి క్రింద నదులను ప్రవహింపచేశాము. చివరకు మేము వారు చేసిన దుష్కార్యాల ఫలితంగా వారిని నాశనం చేశాము. వారి తరువాత మరొక తరం జాతులను లేపాము.

آیَاتُهَا 165 ۞ 6 سُوْرَةُ الْاَنْعَامِ مَكِّيَّةٌ ۞ رُكُوْعَاتُهَا 20

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

اَلۡحَمۡدُ لِلّٰهِ الَّذِىۡ خَلَقَ السَّمٰوٰتِ وَالۡاَرۡضَ وَجَعَلَ الظُّلُمٰتِ وَالنُّوۡرَ ؕ ثُمَّ الَّذِيۡنَ كَفَرُوۡا بِرَبِّهِمۡ يَعۡدِلُوۡنَ ﴿1﴾

هُوَ الَّذِىۡ خَلَقَكُمۡ مِّنۡ طِيۡنٍ ثُمَّ قَضٰۤى اَجَلًا ؕ وَاَجَلٌ مُّسَمًّى عِنۡدَهٗ ثُمَّ اَنۡتُمۡ تَمۡتَرُوۡنَ ﴿2﴾

وَهُوَ اللّٰهُ فِى السَّمٰوٰتِ وَفِى الۡاَرۡضِ ؕ يَعۡلَمُ سِرَّكُمۡ وَجَهۡرَكُمۡ وَيَعۡلَمُ مَا تَكۡسِبُوۡنَ ﴿3﴾

وَمَا تَاۡتِيۡهِمۡ مِّنۡ اٰيَةٍ مِّنۡ اٰيٰتِ رَبِّهِمۡ اِلَّا كَانُوۡا عَنۡهَا مُعۡرِضِيۡنَ ﴿4﴾

فَقَدۡ كَذَّبُوۡا بِالۡحَـقِّ لَمَّا جَآءَهُمۡ ؕ فَسَوۡفَ يَاۡتِيۡهِمۡ اَنۡۢـبٰٓـؤُا مَا كَانُوۡا بِهٖ يَسۡتَهۡزِءُوۡنَ ﴿5﴾

اَلَمۡ يَرَوۡا كَمۡ اَهۡلَكۡنَا مِنۡ قَبۡلِهِمۡ مِّنۡ قَرۡنٍ مَّكَّنّٰهُمۡ فِى الۡاَرۡضِ مَا لَمۡ نُمَكِّنۡ لَّكُمۡ وَاَرۡسَلۡنَا السَّمَآءَ عَلَيۡهِمۡ مِّدۡرَارًا ۖ وَّجَعَلۡنَا الۡاَنۡهٰرَ تَجۡرِىۡ مِنۡ تَحۡتِهِمۡ فَاَهۡلَكۡنٰهُمۡ بِذُنُوۡبِهِمۡ وَاَنۡشَاۡنَا مِنۡۢ بَعۡدِهِمۡ قَرۡنًا اٰخَرِيۡنَ ﴿6﴾

(7) ఓ ప్రవక్తా! ఒకవేళ మేము కాగితంపై వ్రాయబడిన ఒక గ్రంథాన్ని నీపై అవతరింపజేసినా, వారు తమ చేతులతో తాకి చూసినా, సత్య తిరస్కారులు "ఇది పచ్చి కనికట్టు తప్ప మరేమీ కాదు" అని అంటారు. (8) "ఈ ప్రవక్తపై దైవదూత ఎందుకు అవతరింపజేయబడలేదు?" అని వారు అడుగుతారు. మేము ఒకవేళ దైవదూతనే పంపి ఉంటే ఇప్పటికే తీర్పు జరిగి ఉండేది. వారికి వ్యవధి కూడా ఇవ్వబడేది కాదు. (9) ఒకవేళ మేము దైవదూతను అవతరింపజేసినా అతనిని మానవ రూపంలోనే అవతరింపజేసి ఉండేవాళ్లము. ఇంకా ప్రస్తుతం వారు ఏ సంశయంలో పడివున్నారో వారిని ఆ సంశయానికే గురిచేసి ఉండేవాళ్లము.

(10) ఓ ప్రవక్తా! నీకు పూర్వం కూడ ప్రవక్తలను ఎగతాళి చెయ్యటం జరిగింది. కాని చివరకు ఏ యదార్థాన్ని వారు ఎగతాళి చేస్తూ ఉండేవారో, ఆ యదార్థమే వారిని ఆవరించింది.

(11) వారితో ఇలా అను : "కొంచెం భూమిపై సంచరించి చూడండి, సత్య ధిక్కారుల ముగింపు ఎలా జరిగిందో తెలుస్తుంది."

(12) "ఆకాశాలలో, భూమిలో ఉన్నదంతా ఎవరిదని?" వారిని అడుగు. సమస్తమూ అల్లాహ్‌దే అని పలుకు. దయాగుణాన్ని ఆయన తన మీద విధించుకున్నాడు. ప్రళయం నాడు ఆయన మీ అందరినీ తప్పకుండా సమావేశ పరుస్తాడు. ఇందులో ఎంతమాత్రం అనుమానం లేదు. కాని తమను తాము ప్రమాదానికి గురిచేసుకున్నవారు మాత్రం దీనిని విశ్వసించరు.

(13) రాత్రిలో పగటిలో ఉండేది అంతా అల్లాహ్‌దే. ఆయన అన్నీ వినేవాడూ, అన్నీ తెలిసినవాడు.

وَلَوْ نَزَّلْنَا عَلَيْكَ كِتٰبًا فِيْ قِرْطَاسٍ فَلَمَسُوْهُ
بِاَيْدِيْهِمْ لَقَالَ الَّذِيْنَ كَفَرُوْۤا اِنْ هٰذَاۤ اِلَّا سِحْرٌ
مُّبِيْنٌ ﴿7﴾

وَقَالُوْا لَوْلَاۤ اُنْزِلَ عَلَيْهِ مَلَكٌ ؕ وَلَوْ اَنْزَلْنَا مَلَكًا
لَّقُضِيَ الْاَمْرُ ثُمَّ لَا يُنْظَرُوْنَ ﴿8﴾

وَلَوْ جَعَلْنٰهُ مَلَكًا لَّجَعَلْنٰهُ رَجُلًا وَّلَلَبَسْنَا
عَلَيْهِمْ مَّا يَلْبِسُوْنَ ﴿9﴾

وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّنْ قَبْلِكَ فَحَاقَ بِالَّذِيْنَ
سَخِرُوْا مِنْهُمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ﴿10﴾ ع 1 10 7

قُلْ سِيْرُوْا فِي الْاَرْضِ ثُمَّ انْظُرُوْا كَيْفَ كَانَ
عَاقِبَةُ الْمُكَذِّبِيْنَ ﴿11﴾

قُلْ لِّمَنْ مَّا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ قُلْ لِّلّٰهِ ؕ
كَتَبَ عَلٰى نَفْسِهِ الرَّحْمَةَ ؕ لَيَجْمَعَنَّكُمْ اِلٰى
يَوْمِ الْقِيٰمَةِ لَا رَيْبَ فِيْهِ ؕ اَلَّذِيْنَ خَسِرُوْۤا
اَنْفُسَهُمْ فَهُمْ لَا يُؤْمِنُوْنَ ﴿12﴾

وَلَهٗ مَا سَكَنَ فِي الَّيْلِ وَالنَّهَارِ ؕ وَهُوَ السَّمِيْعُ
الْعَلِيْمُ ﴿13﴾

قُلْ اَغَيْرَ اللّٰهِ اَتَّخِذُ وَلِيًّا فَاطِرِ السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَهُوَ يُطْعِمُ وَلَا يُطْعَمُ ؕ قُلْ اِنِّيْۤ
اُمِرْتُ اَنْ اَكُوْنَ اَوَّلَ مَنْ اَسْلَمَ وَلَا تَكُوْنَنَّ
مِنَ الْمُشْرِكِيْنَ ﴿14﴾
قُلْ اِنِّيْۤ اَخَافُ اِنْ عَصَيْتُ رَبِّيْ عَذَابَ يَوْمٍ
عَظِيْمٍ ﴿15﴾
مَنْ يُّصْرَفْ عَنْهُ يَوْمَئِذٍ فَقَدْ رَحِمَهٗ ؕ وَذٰلِكَ
الْفَوْزُ الْمُبِيْنُ ﴿16﴾
وَاِنْ يَّمْسَسْكَ اللّٰهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهٗۤ اِلَّا هُوَ ؕ
وَاِنْ يَّمْسَسْكَ بِخَيْرٍ فَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿17﴾
وَهُوَ الْقَاهِرُ فَوْقَ عِبَادِهٖ ؕ وَهُوَ الْحَكِيْمُ الْخَبِيْرُ ﴿18﴾

(14) ఇలా అను : “భూమ్యాకాశాల సృష్టికర్త, ఆహారం ప్రసాదించే, ఆహారం అడగని అల్లాహ్‌ను కాదని నేను ఇంకొకరిని నా సంరక్షకుడుగా చేసుకోవాలా?” ఇలా అను : అందరికంటే ముందు నేను ఆయనకు విధేయుణ్ణి కావాలని, ముష్రికులలో మాత్రం కలసి పోవద్దని ఆదేశించబడింది. (15) ఇలా పలుకు : “ఒకవేళ నేను నా ప్రభువు ఆజ్ఞలను ఉల్లంఘిస్తే, ఒక గొప్ప రోజున శిక్ష గురించి నేను భయపడుతున్నాను. (16) ఎవరు శిక్షనుండి తప్పించబడునో వారిని అల్లాహ్ కరుణించినట్లే, అదే గొప్ప సాఫల్యం. (17) ఒకవేళ అల్లాహ్ నీకు ఏదైనా బాధ కలిగిస్తే, ఆయన తప్ప దాన్నుండి నిన్ను రక్షించే వారెవరూ లేరు. ఆయన నీకు ఏదైనా మేలుజేస్తే, ఆయనకు అన్ని విషయాలపైనా అధికారం ఉంది. (18) ఆయన తన దాసులపై సంపూర్ణ అధికారాలు కలవాడు. ఇంకా అతను మహా వివేకవంతుడు, సర్వమూ తెలిసినవాడు.”

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో దేవుని ఏకత్వం ఆధారాల ద్వారా నిరూపించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో అల్లాహ్ ప్రవక్తను విశ్వసించాలని ఆమోదించబడుతోంది. అయితే ఎవరు ముహమ్మద్ (స)ను అల్లాహ్ ప్రవక్తగా విశ్వసించరో, ఇంకా ఖుర్‌ఆన్‌ను దైవగ్రంథంగా విశ్వసించరో తీర్పుదినం నాడు వారికి వ్యధాభరితమైన శిక్ష పడుతుంది. ప్రాపంచిక మరియు పరలోక శిక్షల నుండి తప్పించుకోవాలనుకుంటే ముహమ్మద్ (స) మరియు ఖుర్‌ఆన్‌ని విశ్వసించండి.

వ్యాఖ్యానం : ఖుర్‌ఆన్‌లోని మొదటి నాలుగు సూరాలు అంటే బఖరా, ఆలె ఇమ్రాన్, నిసా, మాయిదహ్ సూరాలు మదీనాలో అవతరింపజేయబడ్డాయి. అయితే ఇవి సూరె అన్ ఆమ్ తరువాత అవతరించాయి. సూరె అన్ ఆమ్ మక్కాలో, మక్కా చివరి కాలంలో, ముష్రికుల్లో సందేశ ప్రచారం చివరి దశలో ఉన్న సమయంలో అవతరించబడింది. “అన్ ఆమ్” అంటే జంతువు అని అర్థం.

ఈ సూరాలో జంతువుల హరామ్, హలాల్‌కు సంబంధించిన ఆదేశాలు వివరించబడ్డాయి. అవిశ్వాసుల అజ్ఞానం గురించి దైవప్రసన్నత పొందేందుకు జంతువులను విగ్రహాల పేరును విడిచిపెట్టడం గురించి, ఇంకా ఇతర మూఢ విశ్వాసాల గురించి పేర్కొనటం జరిగింది. అందువల్లే ఈ సూరాకు పేరు “అల్ అన్ ఆమ్” అని పెట్టబడింది. దీని ప్రత్యేకత గురించి ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించారు, సూరె అన్ ఆమ్ మక్కాలో రాత్రిపూట ఒకేసారి అవతరించబడింది. అంటే హిజ్రత్‌కు ముందు. దానిచుట్టూ డెబ్భైవేల దైవదూతలు దేవుని పవిత్రతను కొనియాడుతూ ఉన్నారు. అస్మా బిన్‌తె యజీద్ (ర.అన్‌హా) ఇలా ఉల్లేఖిస్తున్నారు : “ప్రవక్త (స)పై సూరె అన్ ఆమ్ అంతా ఒకేసారి అవతరించింది. ఆ సమయంలో నేను ఒంటె కళ్ళెం పట్టుకొని ఉన్నాను. దైవవాణి యొక్క ప్రభావం వల్ల ఒంటె

ఎముకలు విరిగిపోతాయా అనిపించేది. ఆ సమయంలో ప్రవక్త (స) ప్రయాణంలో ఉన్నారు. సూరె అన్‌ఆమ్ దైవదూతల ధ్యానం మధ్య అవతరించింది. ఆ సమయంలో భూమ్యాకాశాలు దైవదూతలతో నిండి ఉన్నాయి. అబ్దుల్లాహ్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : సూరె అన్ ఆమ్ అవతరింపజేయటానికి 70 వేల మంది దైవదూతలు వచ్చారు. జాబిర్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు : సూరె అన్ ఆమ్ అవతరించినపుడు ప్రవక్త (స) "సుబ్‌హానల్లాహ్" అని పఠించి ఇలా ఉపదేశించారు. ఈ సూరాను తీసుకొని వచ్చిన దైవదూతలతో ఆకాశం మూలలన్నీ నిండి పోయాయి. ఆ సమయంలో ప్రవక్త (స) కూడా "సుబ్‌హానల్లాహిల్ అజీమ్" అని స్మరిస్తున్నారు. సహాబాలు మొత్తం సూరె అన్ ఆమ్‌ని రాత్రికి రాత్రే వ్రాసుకున్నారు. ఈ సూరాకు రెండు ప్రత్యేకతలున్నాయి. 1. ఒకేసారి సంపూర్ణంగా అవతరించబడింది. 2. దీన్ని 70 వేల మంది దైవదూతలు తీసుకొని వచ్చారు. ఎందుకంటే ఇందులో దేవుని ఏకత్వం, దైవదౌత్యం, దైవన్యాయం మరియు తీర్పుదినం గురించి ఉంది. ఇందులో తిరస్కారుల మరియు నాస్తికుల మూఢనమ్మకాలను ఖండించడం కూడా జరిగింది. ఈ విధంగా ఇస్లాం ప్రధాన నమ్మకాల యొక్క ప్రాముఖ్యత కూడా విదితమవుతుంది. అవతరణా కాలం తెలుసుకున్న తరువాత చాలా సులువుగా దాని వెనుక ఉన్న పరమార్థాన్ని గ్రహించవచ్చును. ప్రవక్త (స) ఇస్లాం వైపు సందేశ ప్రచారం చేస్తూ 12 సం.లు గడిచిపోయాయి, ఇస్లాం స్వీకరించిన అనేకమంది ఖురైష్ అత్యాచారాలు భరించలేక దేశం వదలి వెళ్ళి హబష్ దేశంలో నివసిస్తున్నారు. ప్రవక్త (స) సహాయం కొరకు అబూతాలిబ్ లేరు. ఆయన (స) భార్య ఖదీజా (రజి) కూడా బ్రతికి లేరు. ప్రవక్త (స) ఇంత విచారంలో కూడా సందేశ ప్రచార విధిని నిర్వర్తిస్తూ ఉండేవారు. ఆయన (స) సందేశ ప్రచారం ప్రభావం వల్ల ప్రజలు ఇస్లాం స్వీకరిస్తుండేవారు. కాని ఆయన వంశానికి చెందినవాళ్ళు ఎంతమాత్రం వినేవారు కాదు. ఇస్లాం స్వీకరించినవారిని తిడుతుండేవారు. దానికి తోడు శారీరకంగా హింసించేవారు. ఈ అంధకారమైన వాతావరణంలో ఒకచిన్న వెలుగు "యస్‌రిబ్" వైపు కనబడింది. అక్కడి ఔస్, ఖజ్‌రజ్ తెగలకు చెందిన పెద్దలు వచ్చి ప్రవక్త (స) చేతిపై ఇస్లాం స్వీకరించి ఉన్నారు. ఇంకా అక్కడ ఎలాంటి ఆటంకం లేకుండా ఇస్లాం వ్యాప్తి చెందడం మొదలైంది. కాని ఆ చిన్న ప్రారంభంలో దాగివున్న భవిష్యత్తును ఎవరూ చూడలేకపోయారు. ప్రజల కళ్ళకు ఇస్లాం ఏ దిక్కులేని ఒక చిన్న సంఘంలా కనబడేది. దాని వ్యవస్థాపకునికి, ఆయన కొంతమంది కుటుంబ సభ్యుల అండ తప్ప మరేమీ లేదు. దాన్ని స్వీకరించేవారు కొంతమందే, నిస్సహాయులైన వీరు తమ జాతి విశ్వాసాల నమ్మకాలను త్యజించి సమాజం నుండి వేరుచేయబడ్డారు. చెట్టు నుండి ఆకులు రాలినట్లు అల్లాహ్ ఈ సూరాని "అల్‌హమ్‌ద్"తో ప్రారంభించాడు. ఎందుకంటే కాఫిరైనా, ముస్లిమైనా వినేవారు స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే అని తెలుసుకోవాలి. అల్లాహ్‌కు సాటి కల్పించేవారు. ఈ విషయం తెలుసుకోవాలని, అల్లాహ్ తన గురించి వివరిస్తూ అతనే భూమ్యాకాశాలను సృష్టించాడని తెలియపరిచాడు. అందువల్ల అతడే సమస్త స్తోత్రాలకు అర్హుడు.

1వ ఆయత్ : విగ్రహారాధకుల నుద్దేశించబడింది. ఎందుకంటే భూమ్యాకాశాలను సృష్టించినవాడు అల్లాహ్‌యే అని, రాత్రి పగలు తెస్తాడని మరియు అతనే సూర్యునికి ఉనికి ప్రసాదిస్తాడని వారు నమ్మేవారు. వారిలో ఎవరు కూడా ఇవన్నీ లాత్, హుబుల్, లేదా ఉజ్జా లేదా ఇంకే దేవీదేవతలు చేస్తాయని నమ్మేవారు కాదు. అందువల్లే వారినుద్దేశించి, "బుద్ధిహీనులారా! మీ అంతట మీరు భూమ్యాకాశాల, రేయింబవళ్ళ సృష్టికర్త అల్లాహ్" అని నమ్ముతున్నప్పుడు ఇతరుల ముందు సాష్టాంగపడటం, బలి ఇవ్వటం, ప్రార్థించటం తమ కష్టాలను విన్నవించుకోవటం దేనికి? అని వారిని బోధించడం జరిగింది. ఆయత్ 8లో దుష్కార్యాల ఫలితంగా మీకు పూర్వం బలవంతులైన జాతులను నాశనం చేసిన మాకు మిమ్మల్ని నాశనం చేయడం కష్టమేమీ కాదు. దీనివల్ల తెలిసిందేమిటంటే ఒక జాతి యొక్క ప్రాపంచిక అభివృద్ధిని చూసి, అది సాఫల్యం పొందుతుందని భ్రమపడరాదు. ఈ అభివృద్ధిని ఒక పరీక్షగా అల్లాహ్ తన దాసులకు ప్రసాదిస్తాడు. కాని ఆ గడువు పూర్తవగానే ఈ అభివృద్ధి, వనరులు, ధనం, సుఖాలు వారిని అల్లాహ్ శిక్ష నుండి రక్షించలేవు.

قُلۡ اَیُّ شَیۡءٍ اَکۡبَرُ شَهَادَةًؕ قُلِ اللّٰهُۙ شَهِیۡدٌۢ بَیۡنِیۡ وَبَیۡنَکُمۡ‌ وَاُوۡحِیَ اِلَیَّ هٰذَا الۡقُرۡاٰنُ لِاُنۡذِرَکُمۡ بِهٖ وَمَنۡۢ بَلَغَ‌ؕ اَٮِٕنَّکُمۡ لَتَشۡهَدُوۡنَ اَنَّ مَعَ اللّٰهِ اٰلِهَةً اُخۡرٰى‌ؕ قُلْ لَّاۤ اَشۡهَدُ‌ۚ قُلۡ اِنَّمَا هُوَ اِلٰـهٌ وَّاحِدٌ وَّاِنَّنِیۡ بَرِیۡٓءٌ مِّمَّا تُشۡرِکُوۡنَ‌ۘ ﴿19﴾

(19) వారిని అడుగు : ఎవరి సాక్ష్యం అందరి సాక్ష్యం కంటే గొప్పది? ఇలా అను : నాకూ మీకూ మధ్య అల్లాహ్ సాక్షిగా ఉన్నాడు. ఈ ఖురాను నా వద్దకు వహీ ద్వారా పంపించటం జరిగింది. మిమ్మల్నీ, మరియు ఇది చేరిన వారందరినీ నేను హెచ్చరించాలని, అల్లాహ్‌తో పాటు ఇతర ఆరాధ్యులు కూడా ఉన్నారని మీరు సాక్ష్యం ఇస్తారా? ఇలా అను : నేను అలాంటి సాక్ష్యం ఎంతమాత్రం ఇవ్వలేను. ఇంకా ఇలా అను : ఆరాధ్యుడు ఆయన ఒక్కడే. మీరు చేసే షిర్కునుండి నేను విసిగిపోయాను.

اَلَّذِیۡنَ اٰتَیۡنٰهُمُ الۡکِتٰبَ یَعۡرِفُوۡنَهٗ کَمَا یَعۡرِفُوۡنَ اَبۡنَآءَهُمُ‌ۘ اَلَّذِیۡنَ خَسِرُوۡۤا اَنۡفُسَهُمۡ فَهُمۡ لَا یُؤۡمِنُوۡنَ‌ؒ ﴿20﴾ ع 2 10 8

(20) ఎవరికైతే మేము గ్రంథాన్ని ప్రసాదించామో, వారు తమ కుమారులను గుర్తించే విధంగా ఈ విషయాన్ని కూడా గుర్తిస్తారు. కాని తమ్ము తాము నష్టానికి గురిచేసుకున్న వారే దీన్ని విశ్వసించరు.

وَمَنۡ اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰى عَلَى اللّٰهِ کَذِبًا اَوۡ کَذَّبَ بِاٰیٰتِهٖ‌ؕ اِنَّهٗ لَا یُفۡلِحُ الظّٰلِمُوۡنَ ﴿21﴾

(21) అల్లాహ్‌పై అసత్యాలు పలికే వాడికంటే లేదా అతని సూచనలను తిరస్కరించేవాడికంటే పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు?ఇలాంటి దుర్మార్గులు ఎప్పటికీ సాఫల్యం పొందలేరు.

وَیَوۡمَ نَحۡشُرُهُمۡ جَمِیۡعًا ثُمَّ نَقُوۡلُ لِلَّذِیۡنَ اَشۡرَکُوۡۤا اَیۡنَ شُرَکَآؤُکُمُ الَّذِیۡنَ کُنۡتُمۡ تَزۡعُمُوۡنَ ﴿22﴾

(22) మేము వారినందరినీ సమావేశపరిచే దినమున విగ్రహారాధకులను ఇలా ప్రశ్నిస్తాము : "మీరు మీ దేవుళ్ళుగా భావించి నిలబెట్టుకున్న ఆ భాగస్వాములందరూ ఎక్కడున్నారు?"

ثُمَّ لَمۡ تَکُنۡ فِتۡنَتُهُمۡ اِلَّاۤ اَنۡ قَالُوۡا وَاللّٰهِ رَبِّنَا مَا کُنَّا مُشۡرِکِیۡنَ ﴿23﴾

(23) అప్పుడు వారు : "ఓ మా ప్రభూ! నీసాక్షి! మేము విగ్రహారాధకులము కానేకాము" అని పలకటం తప్ప వారికి మరే దారీ దొరకదు.

اُنۡظُرۡ کَیۡفَ کَذَبُوۡا عَلٰٓى اَنۡفُسِهِمۡ وَضَلَّ عَنۡهُمۡ مَّا کَانُوۡا یَفۡتَرُوۡنَ ﴿24﴾

(24) చూడండి! వారు తమకు తామే ఏ విధంగా అసత్యాలు కల్పించారో! వారి బూటకపు దేవుళ్ళందరూ మాయమైపోతారు.

(25) నీ మాటను ఆసక్తిగా వినేవారు వారిలో కొందరు ఉన్నారు. అయితే మేము వారి హృదయాలపై తెరలు వేసి ఉంచాము. అందువల్ల వారు ఏమాత్రం అర్థం చేసుకోలేరు. మరియు వారి చెవులను మొద్దుబారేటట్లు చేశాము. వారు మా సూచనలన్నింటిని చూసుకున్నా, వాటిని విశ్వసించటం అనేది జరగదు. చివరకు వారు నీ వద్దకు వచ్చి నీతో వాదిస్తున్నప్పుడు, వారిలో తిరస్కారులు "ఇవి పూర్వకాలపు గాథలే తప్ప మరేమీ కావు" అని అంటారు. (26) వారు ప్రజలను ఈ విషయాన్ని విశ్వసించకుండా ఆపుతారు. స్వయంగా వారు కూడా దానికి దూరంగా ఉంటారు. వాస్తవానికి వారు తమ్ము తాము నాశనం చేసుకుంటున్నారు. కాని దాన్ని వారు గ్రహించటం లేదు. (27) వారిని నరకం గట్టుపై నిలబెట్టే దృశ్యాన్ని గనక నీవు చూడగలిగితే ఎంతో బాగుంటుంది. అప్పుడు వారు ఇలా అంటారు : "అయ్యో! మళ్ళీ మేము భూలోకానికి పంపబడి, మా ప్రభువు సూచనలు తిరస్కరించకుండా ఉంటే, విశ్వాసులుగా ఉంటే ఎంత బాగుండేది?" (28) వాస్తవానికి వారు అలా అనటానికి కారణం, కేవలం వారు దాచిన సత్యం వారి ముందు బహిర్గతం కావటమే! ఒకవేళ వారిని తిరిగి పంపినా నిషేధించిన దాన్నంతా మళ్ళీ చేస్తారు. వారు అసలు అబద్ధం పలికేవారే, (29) వారు ఇలా అంటున్నారు : "జీవితం అంటే కేవలం ప్రపంచ జీవితమే. మరణించిన తరువాత మనం మళ్ళీ లేపబడటం జరగదు." (30) వారు తమ ప్రభువు ముందు నిలబెట్టబడినప్పుడు నీవు చూస్తే ఎంత బాగుంటుంది! అప్పుడు వారి ప్రభువు వారిని "ఇదంతా యదార్థం కాదా?" అని అడుగుతాడు. వారు : "అవును మా ప్రభూ!" అని అంటారు, అప్పుడు ఆయన : "సరే, మీరు తిరస్కరించిన దానికి ఫలితంగా శిక్షను అనుభవించండి" అని అంటాడు.

وَمِنْهُمْ مَّنْ يَّسْتَمِعُ اِلَيْكَ ۚ وَجَعَلْنَا عَلٰى
قُلُوْبِهِمْ اَكِنَّةً اَنْ يَّفْقَهُوْهُ وَفِيْٓ اٰذَانِهِمْ وَقْرًا ؕ
وَاِنْ يَّرَوْا كُلَّ اٰيَةٍ لَّا يُؤْمِنُوْا بِهَا ؕ حَتّٰٓى اِذَا
جَآءُوْكَ يُجَادِلُوْنَكَ يَقُوْلُ الَّذِيْنَ كَفَرُوْٓا اِنْ
هٰذَآ اِلَّآ اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ﴿25﴾
وَهُمْ يَنْهَوْنَ عَنْهُ وَيَنْـَٔوْنَ عَنْهُ ۚ وَاِنْ يُّهْلِكُوْنَ
اِلَّآ اَنْفُسَهُمْ وَمَا يَشْعُرُوْنَ ﴿26﴾
وَلَوْ تَرٰٓى اِذْ وُقِفُوْا عَلَى النَّارِ فَقَالُوْا يٰلَيْتَنَا
نُرَدُّ وَلَا نُكَذِّبَ بِاٰيٰتِ رَبِّنَا وَنَكُوْنَ مِنَ
الْمُؤْمِنِيْنَ ﴿27﴾
بَلْ بَدَا لَهُمْ مَّا كَانُوْا يُخْفُوْنَ مِنْ قَبْلُ ؕ وَلَوْ
رُدُّوْا لَعَادُوْا لِمَا نُهُوْا عَنْهُ وَاِنَّهُمْ
لَكٰذِبُوْنَ ﴿28﴾
وَقَالُوْٓا اِنْ هِىَ اِلَّا حَيَاتُنَا الدُّنْيَا وَمَا نَحْنُ
بِمَبْعُوْثِيْنَ ﴿29﴾
وَلَوْ تَرٰٓى اِذْ وُقِفُوْا عَلٰى رَبِّهِمْ ؕ قَالَ اَلَيْسَ هٰذَا
بِالْحَقِّ ؕ قَالُوْا بَلٰى وَرَبِّنَا ؕ قَالَ فَذُوْقُوا الْعَذَابَ
بِمَا كُنْتُمْ تَكْفُرُوْنَ ﴿30﴾ ع 3 10 9

قَدۡ خَسِرَ الَّذِيۡنَ كَذَّبُوۡا بِلِقَآءِ اللّٰهِ ؕ حَتّٰٓى اِذَا
جَآءَتۡهُمُ السَّاعَةُ بَغۡتَةً قَالُوۡا يٰحَسۡرَتَنَا عَلٰى مَا
فَرَّطۡنَا فِيۡهَا ۙ وَهُمۡ يَحۡمِلُوۡنَ اَوۡزَارَهُمۡ عَلٰى
ظُهُوۡرِهِمۡ ؕ اَلَا سَآءَ مَا يَزِرُوۡنَ ﴿31﴾
وَمَا الۡحَيٰوةُ الدُّنۡيَاۤ اِلَّا لَعِبٌ وَّلَهۡوٌ ؕ وَلَلدَّارُ
الۡاٰخِرَةُ خَيۡرٌ لِّلَّذِيۡنَ يَتَّقُوۡنَ ؕ اَفَلَا تَعۡقِلُوۡنَ ﴿32﴾
قَدۡ نَعۡلَمُ اِنَّهٗ لَيَحۡزُنُكَ الَّذِىۡ يَقُوۡلُوۡنَ فَاِنَّهُمۡ
لَا يُكَذِّبُوۡنَكَ وَلٰكِنَّ الظّٰلِمِيۡنَ بِاٰيٰتِ اللّٰهِ
يَجۡحَدُوۡنَ ﴿33﴾
وَلَقَدۡ كُذِّبَتۡ رُسُلٌ مِّنۡ قَبۡلِكَ فَصَبَرُوۡا عَلٰى مَا
كُذِّبُوۡا وَاُوۡذُوۡا حَتّٰٓى اَتٰٮهُمۡ نَصۡرُنَا ۚ وَلَا مُبَدِّلَ
لِكَلِمٰتِ اللّٰهِ ۚ وَلَقَدۡ جَآءَكَ مِنۡ نَّبَاِى
الۡمُرۡسَلِيۡنَ ﴿34﴾
وَاِنۡ كَانَ كَبُرَ عَلَيۡكَ اِعۡرَاضُهُمۡ فَاِنِ
اسۡتَطَعۡتَ اَنۡ تَبۡتَغِىَ نَفَقًا فِى الۡاَرۡضِ اَوۡ سُلَّمًا
فِى السَّمَآءِ فَتَاۡتِيَهُمۡ بِاٰيَةٍ ؕ وَلَوۡ شَآءَ اللّٰهُ
لَجَمَعَهُمۡ عَلَى الۡهُدٰى فَلَا تَكُوۡنَنَّ مِنَ
الۡجٰهِلِيۡنَ ﴿35﴾

(31) అల్లాహ్‌తో తమ సమావేశాన్ని అబద్ధంగా పరిగణించే వారు నష్టానికి గురిఅయ్యారు. అకస్మాత్తుగా ఆ సమయం వచ్చిపడినప్పుడు వారే వాపోతారు : “అయ్యో! ఈ విషయంలో మేము ఎంత పొరపాటు పడ్డాము!” అని వారు తమ పాపాల బరువును తమ వీపులపై మోస్తూ ఉంటారు. చూడండి! వారు మోస్తూవున్న బరువు ఎంత చెడ్డదో! (32) ప్రాపంచిక జీవితం కేవలం ఒక ఆట, ఒక తమాషా మాత్రమే. దైవభీతిపరులకు పరలోక జీవితమే శ్రేష్ఠమైనది. మరి మీ బుద్ధిని ఉపయోగించరా? (33) ఓ ప్రవక్తా! ప్రజల మాటలవల్ల నీకు బాధ కలుగుతుందని మాకు బాగా తెలుసు. కాని వారు నిన్ను ధిక్కరించటం లేదు. ఈ దుర్మార్గులు ధిక్కరిస్తున్నది అల్లాహ్ ఆయతులనే. (34) నీకు పూర్వం కూడా చాలామంది ప్రవక్తలు ధిక్కరించబడ్డారు. కాని వారు ఈ ధిక్కార వైఖరికి, వారు పెట్టే బాధలకు సహనం వహించారు. చివరకు మా సహాయం వారికి రానే వచ్చింది. అల్లాహ్ వాక్యాలను మార్చేశక్తి ఎవరికీ లేదు. పూర్వపు ప్రవక్తలకు సంబంధించిన వార్తలు నీకు అంది వున్నాయి. (35) అయినా ఒకవేళ నీకు వారి అయిష్టం భరించటం కష్టంగా ఉంటే, నీకు శక్తివుంటే, భూమిలో ఒక సొరంగాన్ని వెదకి లేదా ఆకాశానికి నిచ్చెనవేసి, వారివద్దకు ఏదైనా మహిమను తీసుకొని వచ్చే ప్రయత్నం చెయ్యి. ఒకవేళ అల్లాహ్ తలచు కుంటే, వారందరినీ సన్మార్గంపై నడిపించేవాడే. కనుక నీవు అవివేకుల్లో చేరవద్దు.

19 – 35 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : తిరస్కారులు, విగ్రహారాధకులు ముహమ్మద్ (స)ని, ఖుర్‌ఆన్‌ని తిరస్కరించారని వెనుకటి ఆయత్‌లలో చెప్పబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఖుర్‌ఆన్ ఒక వెలుగు అని, విశ్వాసులు దాన్నుండి లాభం పొందుతున్నారని, ఆ వెలుగులో సత్యం–అసత్యం, ఏకత్వం–సాటి కల్పించటం, మంచి–చెడు స్పష్టంగా

కనబడుతున్నాయని, విశ్వాసులు తౌహీద్‌ని అనుసరించారని షిర్క్‌కు దూరంగా ఉన్నారని పేర్కొనడం జరిగింది. ఇంకా అవిశ్వాసులు శవం లాంటి వారని ఎలాగైతే శవం వెలుగులో కూడా చూడలేదో, సత్యాసత్యాలను గ్రహించలేదో అలాగే అవిశ్వాసులు మరియు తిరస్కారులు కళ్ళు ఉండి కూడా సత్యాన్ని చూడలేరని, చెవులు ఉండి కూడా సత్యాన్ని వినలేరని పేర్కొనడం జరిగింది.

వ్యాఖ్యానం : 20వ ఆయత్‌లో యూదులు ప్రవక్తను తమ కుమారులను గుర్తుపట్టే విధంగా గుర్తుపట్టేవారని, ఆయన (స) గుణగణాలు వారి గ్రంథాల్లో పేర్కొనబడి ఉన్నాయని, మరియు వారు ఆ గుణాలు గల ప్రవక్త కోసం ఎదురుచూసేవారని, అందువల్ల వారిలో ఎవరు విశ్వసించకపోయినా వారే నష్టపోయేవారని ఎందుకంటే వారు తెలుసుకున్న తర్వాత కూడా తిరస్కరిస్తున్నారని చెప్పబడింది.

21వ ఆయత్‌లో – ఏవిధంగా అల్లాహ్‌పై అసత్యాలు పలికేవాడు పరమ దుర్మార్గుడో అదేవిధంగా అల్లాహ్ సూచనలను, ఆయన ప్రవక్తను తిరస్కరించినవాడు కూడా పరమ దుర్మార్గుడు. తన్ను తాను దైవప్రవక్తనని ప్రకటించుకోవటం పరమ దుర్మార్గమని చెప్పినప్పటికీ ప్రతి శతాబ్దంలో చాలామంది తాము దైవప్రవక్తలమని అబద్ధాలు పలికారు. దీనిద్వారా ప్రవక్త (స) పలికిన భవిష్యవాణి పూర్తయ్యింది. అంటే 30 మంది మేము దైవప్రవక్తలమని వాదిస్తారు. వెనుకటి శతాబ్దంలో కూడా ఖాదియాన్‌కు చెందిన ఒక వ్యక్తి తాను దైవప్రవక్తనని దావా చేసాడు. కొందరు అతన్ని ప్రవక్తగా, మరికొందరు మసీహ్‌గా అంటే కొంతమంది మాత్రమే అతన్ని ప్రవక్తగా విశ్వసిస్తున్నారు. ఏదో కొంతమంది ఒక అసత్యవాదిని నమ్మినంత మాత్రాన అది సత్యం కాజాలదు. ధృవీకరణకు ఖుర్‌ఆన్ మరియు హదీసుల యొక్క స్పష్టమైన ఆధారాలు తప్పనిసరి. ఈ విషయంలో వాదించిన వారందరూ వైఫల్యాన్నే చవి చూసారు. చివరికి పాకిస్తాన్ అసెంబ్లీలో మీర్జా నాసిర్ అహ్మద్ ఖాదియానీ తన దైవదౌత్యాన్ని బలపరచడానికి ఆధారాలు సమర్పించలేకపోయాడు. ఈ విధంగా ఖాదియానీలు ముస్లిమేతరులుగా పరిగణించడం జరిగింది. అంటే అల్లాహ్‌పై అబద్ధాన్ని ఆపాదించేవాడు, సత్యాన్ని తిరస్కరించేవాడు ఇద్దరూ పరమ దుర్మార్గులే. వీరు ఎన్నటికీ సాఫల్యం పొందలేదు. (అహ్‌సనుల్ బయాన్).

28, 29 ఆయత్‌లలో అల్లాహ్‌తఆలా పరలోకాన్ని చూసిన తరువాత మళ్ళీ ఇహలోకంలోకి రావాలని కోరే అవిశ్వాసుల గురించి ప్రస్తావించాడు. ఈ కోరిక విశ్వసించటానికి ఉండదు. కేవలం దైవశిక్ష నుండి తప్పించుకోవడానికే ఉంటుంది. తీర్పుదినం నాడు దైవశిక్ష వాళ్ళ ముందుంటుంది. వాళ్ళు తమ కళ్ళతో దాన్ని చూసుకుంటారు. ఒకవేళ వారికోరిక ప్రకారం వారిని భూలోకంలోకి పంపించినా మొదట చేసిన వాటినే మళ్ళీ చేస్తారు. ప్రాపంచిక జీవితంలో పరలోకాన్ని తిరస్కరించేవాడే దైవ తిరస్కారానికి గురవుతాడు. మానవుని మనసులో పరలోక విశ్వాసం నమ్మకం నాటుకుంటే వెంటనే తిరస్కారం, సాటి కల్పించటం నుండి దూరంగా ఉంటాడు. అంటే పరలోక జీవితం చూసిన తరువాత పరలోక జీవితం సత్యమని నమ్ముతారు, కాని అక్కడ విశ్వసించడం వల్ల ఎటువంటి లాభమూ చేకూరదు. తిరస్కారానికి బదులు శిక్షను అనుభవించవలసిందే.

33 – 35 ఆయత్‌ల వివరణ :ఆయత్‌ల మధ్య సంబంధం : ప్రవక్త (స)ని సత్య తిరస్కారులు ధిక్కరించటం వల్ల ఆయన (స)కు చాలా బాధ కలిగింది. ఆ బాధను దూరం చేయటానికి ప్రవక్త (స)ని అల్లాహ్ ఇలా ఓదార్చుతున్నాడు, "ఓ ప్రవక్తా! వారు నిన్ను తిరస్కరించుట లేదు, అసలు వారు దైవాదేశాలను తిరస్కరిస్తున్నారు. ఇది కూడా ఒక దుర్మార్గమే." తిర్మిజీలో ఇలా ఒక ఉల్లేఖనం ఉంది. "అబూజహల్ ఒకసారి ప్రవక్త (స)తో, 'ఓ ముహమ్మద్ (స) మేము మిమ్మల్ని కాదు, మీరు తెచ్చిన ఈ వాక్యాలను తిరస్కరిస్తున్నాము" అన్నాడు. దానిపై ఈ ఆయత్ అవతరించింది. ఈ ఉల్లేఖనం బలహీనమైనది. కాని ఇంకో రివాయత్ దీన్ని ధృవీకరిస్తుంది. మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స)ని "అమీన్" (నిజాయితీపరుడు) అని పిలిచేవారు. కాని విశ్వసించేవారు కారు.

اِنَّمَا يَسْتَجِيْبُ الَّذِيْنَ يَسْمَعُوْنَ ؕ وَالْمَوْتٰى
يَبْعَثُهُمُ اللّٰهُ ثُمَّ اِلَيْهِ يُرْجَعُوْنَ ﴿36﴾

(36) శ్రద్ధగా వినేవారు మాత్రమే స్వీకరిస్తారు. ఇక మృతుల విషయం, అల్లాహ్ వారిని సజీవంగా లేపుతాడు. తరువాత వారు తిరిగి తీసుకొని రాబడతారు.

وَقَالُوْا لَوْلَا نُزِّلَ عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ؕ قُلْ اِنَّ اللّٰهَ
قَادِرٌ عَلٰٓى اَنْ يُّنَزِّلَ اٰيَةً وَّلٰكِنَّ اَكْثَرَهُمْ لَا
يَعْلَمُوْنَ ﴿37﴾

(37) “ఈ ప్రవక్తపై అతని ప్రభువు తరపు నుండి ఏదైనా సూచన ఎందుకు అవతరింపబడలేదు?” అని వారంటారు. ఇలా అను : “అల్లాహ్ సూచనను అవతరింపజేసే సంపూర్ణ శక్తి గలవాడు.” కాని వారిలో చాలామంది అజ్ఞానంలో పడివున్నారు.

وَمَا مِنْ دَآبَّةٍ فِى الْاَرْضِ وَلَا طٰٓئِرٍ يَّطِيْرُ
بِجَنَاحَيْهِ اِلَّاۤ اُمَمٌ اَمْثَالُكُمْ ؕ مَا فَرَّطْنَا فِى
الْكِتٰبِ مِنْ شَىْءٍ ثُمَّ اِلٰى رَبِّهِمْ يُحْشَرُوْنَ ﴿38﴾

(38) భూమిపై సంచరించే ఏ జంతువునైనా, గాలిలో రెక్కలతో ఎగిరే ఏ పక్షినైనా చూడండి. ఇవన్నీ మీవంటి జీవులే. వాటి విధి వ్రాసి ఉన్న గ్రంథంలో మేము ఏ కొరతా ఉంచలేదు. ఇవన్నీ వారి ప్రభువు వద్ద సమావేశపరచబడేవే.

وَالَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا صُمٌّ وَّبُكْمٌ فِى الظُّلُمٰتِ ؕ
مَنْ يَّشَاِ اللّٰهُ يُضْلِلْهُ ؕ وَمَنْ يَّشَاْ يَجْعَلْهُ عَلٰى
صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿39﴾

(39) మా సూచనలను తిరస్కరించినవారు చెవిటివారు, మూగవారు, అంధకారంలో పడివున్నవారు. అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టులుగా చేస్తాడు. తాను కోరిన వారిని రుజుమార్గగాములుగా చేస్తాడు.

قُلْ اَرَءَيْتَكُمْ اِنْ اَتٰىكُمْ عَذَابُ اللّٰهِ اَوْ
اَتَتْكُمُ السَّاعَةُ اَغَيْرَ اللّٰهِ تَدْعُوْنَ ۚ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ﴿40﴾

(40) వారితో ఇలా అను : “ఆలోచించి మరీ చెప్పండి : ఒకవేళ అల్లాహ్ తరపు నుండి మీపై ఏదైనా ఆపద లేదా ప్రళయం సంభవిస్తే మీరు అల్లాహ్‌ను తప్ప ఎవర్నయినా పిలుస్తారా? మీరు సత్యవంతులే అయితే చెప్పండి.

ఈనాడు కూడా చాలామంది ప్రవక్త (స) గురించి గొప్పగా చెప్పుకుంటారు. కాని విధేయత సమయం వస్తే ఇమామ్ యొక్క విధానానికి ప్రాధాన్యతనిస్తారు. ఇలాంటివారు తాము ఏ విధానాన్ని అనుసరిస్తున్నారో ఆలోచించుకోవాలి. అల్లాహ్ తన ప్రవక్త (స) ని ఓదార్చుతూ, మీ కంటే ముందు ప్రవక్తలను కూడా అవిశ్వాసులు తిరస్కరించారు. మీరు కూడా వారి వలె సహనం వహించండి. తప్పకుండా అల్లాహ్ వద్ద నుండి సహాయం వస్తుంది. ఇంకా అల్లాహ్ వాగ్దానభంగం చేయడు. అతని వాగ్దానం నెరవేరుతుంది. “మీరు అవిశ్వాసులపై ఆధిక్యం పొందుతారు” అనేది తప్పకుండా పూర్తవుతుంది. అలాగే జరిగింది. దీనివల్ల తెలిసిందేమిటంటే, ప్రారంభంలో ప్రవక్తలను వారి జాతులు తిరస్కరించాయి. కాని చివరికి అల్లాహ్ సహాయం రానే వచ్చింది. వారికి విజయం ప్రాప్తించింది.

https://teluguislam.net/quran/

بَلْ اِيَّاهُ تَدْعُوْنَ فَيَكْشِفُ مَا تَدْعُوْنَ اِلَيْهِ اِنْ
شَآءَ وَتَنْسَوْنَ مَا تُشْرِكُوْنَ ﴿41﴾ ع 4 11 10
وَلَقَدْ اَرْسَلْنَآ اِلٰٓى اُمَمٍ مِّنْ قَبْلِكَ فَاَخَذْنٰهُمْ
بِالْبَاْسَآءِ وَالضَّرَّآءِ لَعَلَّهُمْ يَتَضَرَّعُوْنَ ﴿42﴾
فَلَوْلَآ اِذْ جَآءَهُمْ بَاْسُنَا تَضَرَّعُوْا وَلٰكِنْ قَسَتْ
قُلُوْبُهُمْ وَزَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ مَا كَانُوْا
يَعْمَلُوْنَ ﴿43﴾
فَلَمَّا نَسُوْا مَا ذُكِّرُوْا بِهٖ فَتَحْنَا عَلَيْهِمْ اَبْوَابَ
كُلِّ شَيْءٍ ؕ حَتّٰٓى اِذَا فَرِحُوْا بِمَآ اُوْتُوْٓا اَخَذْنٰهُمْ
بَغْتَةً فَاِذَا هُمْ مُّبْلِسُوْنَ ﴿44﴾
فَقُطِعَ دَابِرُ الْقَوْمِ الَّذِيْنَ ظَلَمُوْا ؕ وَالْحَمْدُ لِلّٰهِ
رَبِّ الْعٰلَمِيْنَ ﴿45﴾

قُلْ اَرَءَيْتُمْ اِنْ اَخَذَ اللّٰهُ سَمْعَكُمْ وَاَبْصَارَكُمْ
وَخَتَمَ عَلٰى قُلُوْبِكُمْ مَّنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ
بِهٖ ؕ اُنْظُرْ كَيْفَ نُصَرِّفُ الْاٰيٰتِ ثُمَّ هُمْ
يَصْدِفُوْنَ ﴿46﴾

قُلْ اَرَءَيْتَكُمْ اِنْ اَتٰىكُمْ عَذَابُ اللّٰهِ بَغْتَةً اَوْ
جَهْرَةً هَلْ يُهْلَكُ اِلَّا الْقَوْمُ الظّٰلِمُوْنَ ﴿47﴾

(41) అప్పుడు మీరు అల్లాహ్‌నే పిలుస్తారు. ఆయన గనక తలచుకుంటే ఆ ఆపదను మీపై నుండి తొలగిస్తాడు. అలాంటి సమయంలో మీరు నిలబెట్టిన దైవానికి భాగస్వాములను మీరు మరచిపోతారు.” (42) మీకు పూర్వం అనేక జాతుల వద్దకు మేము ప్రవక్తలను పంపాము. ఆ జాతులను మేము కష్టనష్టాలకు గురిచేశాము, వారు మమ్ము వినయంగా ప్రార్థించాలని. (43) మా వద్ద నుండి వారిపైకి ఆపద వచ్చిపడినప్పుడు వారు వినమ్రులు ఎందుకు కాలేదు? అయితే వారి హృదయాలు చాలా కఠినంగా తయారయ్యాయి. షైతాను వారి దుష్కార్యాలను మంచివిగా అలంకరించి వారికి చూపాడు. (44) వారు తమకు వినిపించబడిన బోధనల్ని విస్మరించినప్పుడు, మేము వారికొరకు సకల భోగభాగ్యాల ద్వారాలను తెరిచాము. చివరకు వారు తమకు ప్రసాదించబడిన దానిలో నిమగ్నులై ఉండగా, అకస్మాత్తుగా మేము వారిని పట్టుకున్నాము. అప్పుడు వారు ప్రతి విషయం నుండి నిరాశ చెందారు. (45) ఈ విధంగా దుర్మార్గులను సమూలంగా నిర్మూలించటం జరిగింది. స్తోత్రం కేవలం సకల లోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే. (46) ఓ ప్రవక్తా! ఇలా అను : “ఆలోచించారా, అల్లాహ్ మిమ్మల్ని అంధులుగా చేసివేస్తే, మిమ్మల్ని చెవిటివారుగా చేసివేస్తే, మీ హృదయాలను మూసివేస్తే, మళ్ళీ మీకు వాటిని ఇవ్వగల మరొక దేవుడెవరైనా ఉన్నారా?” చూడు! ఎలా మేము మాటిమాటికీ మా సూచనలను తెలుపుతున్నామో! అయినా వారు ముఖం త్రిప్పుకుంటున్నారు.

(47) ఇలా అను : “ఆలోచించండి! అల్లాహ్ తరఫునుండి అకస్మాత్తుగా, లేదా బహిరంగంగా మీపై శిక్ష అవతరిస్తే, అప్పుడు దుర్మార్గులు తప్ప వేరెవరైనా నాశనమవుతారా?

https://teluguislam.net/quran/

وَمَا نُرۡسِلُ الۡمُرۡسَلِيۡنَ اِلَّا مُبَشِّرِيۡنَ
وَمُنۡذِرِيۡنَ ۚ فَمَنۡ اٰمَنَ وَاَصۡلَحَ فَلَا خَوۡفٌ
عَلَيۡهِمۡ وَلَا هُمۡ يَحۡزَنُوۡنَ ﴿48﴾
وَالَّذِيۡنَ كَذَّبُوۡا بِاٰيٰتِنَا يَمَسُّهُمُ الۡعَذَابُ بِمَا
كَانُوۡا يَفۡسُقُوۡنَ ﴿49﴾
قُلۡ لَّاۤ اَقُوۡلُ لَـكُمۡ عِنۡدِىۡ خَزَآٮِٕنُ اللّٰهِ وَلَاۤ
اَعۡلَمُ الۡغَيۡبَ وَلَاۤ اَقُوۡلُ لَـكُمۡ اِنِّىۡ مَلَكٌ ۚ اِنۡ
اَتَّبِعُ اِلَّا مَا يُوۡحٰٓى اِلَىَّ ؕ قُلۡ هَلۡ يَسۡتَوِى الۡاَعۡمٰى
وَالۡبَصِيۡرُ ؕ اَفَلَا تَتَفَكَّرُوۡنَ ﴿50﴾ ع 5 9 11
وَاَنۡذِرۡ بِهِ الَّذِيۡنَ يَخَافُوۡنَ اَنۡ يُّحۡشَرُوۡۤا اِلٰى رَبِّهِمۡ
لَيۡسَ لَهُمۡ مِّنۡ دُوۡنِهٖ وَلِىٌّ وَّلَا شَفِيۡعٌ لَّعَلَّهُمۡ
يَتَّقُوۡنَ ﴿51﴾
وَلَا تَطۡرُدِ الَّذِيۡنَ يَدۡعُوۡنَ رَبَّهُمۡ بِالۡغَدٰوةِ
وَالۡعَشِىِّ يُرِيۡدُوۡنَ وَجۡهَهٗ ؕ مَا عَلَيۡكَ مِنۡ
حِسَابِهِمۡ مِّنۡ شَىۡءٍ وَّمَا مِنۡ حِسَابِكَ عَلَيۡهِمۡ
مِّنۡ شَىۡءٍ فَتَطۡرُدَهُمۡ فَتَكُوۡنَ مِنَ
الظّٰلِمِيۡنَ ﴿52﴾
وَكَذٰلِكَ فَتَنَّا بَعۡضَهُمۡ بِبَعۡضٍ لِّيَـقُوۡلُوۡۤا
اَهٰٓؤُلَۤاءِ مَنَّ اللّٰهُ عَلَيۡهِمۡ مِّنۡۢ بَيۡنِنَا ؕ اَلَيۡسَ اللّٰهُ
بِاَعۡلَمَ بِالشّٰكِرِيۡنَ ﴿53﴾

(48) మేము ప్రవక్తలను, శుభవార్తలు ఇచ్చేవారుగా, భయపెట్టేవారుగా పంపాము. అయితే, వారి మాట విని, తమ్ము తాము సంస్కరించుకునే వారికి భయంకానీ, విచారంకానీ కలుగదు. (49) కాని మా వాక్యాలను తిరస్కరించేవారికి వారి దుష్కార్యాల ఫలితంగా తప్పకుండా శిక్ష చుట్టుకుంటుంది. (50) ఓ ప్రవక్తా! వారితో ఇలా అను : "నా వద్ద అల్లాహ్ నిధులు ఉన్నాయనిగానీ, నాకు అగోచర జ్ఞానం ఉందనిగానీ, నేను మీతో చెప్పటం లేదు. ఇంకా నేను దైవదూతనని కూడా మీతో అనటం లేదు. కేవలం నేను నాపై అవతరింపచేయబడే 'వహీ'ని మాత్రమే అనుసరిస్తున్నాను." వారిని అడుగు : "గ్రుడ్డివాడూ, కళ్ళు గలవాడూ ఇద్దరూ సమానులేనా? మరి మీరెందుకు ఆలోచించరు?" (51) ఓ ప్రవక్తా! ఆయన తప్ప తమకు సహాయం చేసేవాడుగాని, తమ కొరకు సిఫారసు చేసేవాడుగానీ లేనటువంటి తమ ప్రభువు ముందు సమావేశపరచబడుదురని భయపడేవారికి, వారు దైవభీతి గలవారుగా మారేందుకు నీవు దీనిద్వారా బోధించు.

(52) రాత్రింబవళ్ళు తమ ప్రభువును ఆయన ప్రసన్నతను పొందే ప్రయత్నంలో వేడుకునే వారినీ నీవు దూరంగా తొలగిపొమ్మనకు. వారికి సంబంధించిన ఏ విషయాన్ని గురించి నీపై భారం లేదు. నీకు సంబంధించిన ఏ విషయాన్ని గురించీ వారిపై భారం లేదు. దీని తరువాత కూడ నీవు వారిని దూరంగా గెంటివేస్తే దుర్మార్గులలో చేరిపోతావు.

(53) మేము ఈ విధంగా వారిలోని కొందరిని కొందరి ద్వారా పరీక్షకు గురిచేశాము. వారు వీరిని చూసి, "మాలో అల్లాహ్ దయను పొందిన వారు వీరేనా?" అని అనేందుకు – అవును! అల్లాహ్, కృతజ్ఞతలు చూపే తన దాసులను ఎరుగడా ఏమి?

وَاِذَا جَآءَكَ الَّذِيۡنَ يُؤۡمِنُوۡنَ بِاٰيٰتِنَا فَقُلۡ سَلٰمٌ
عَلَيۡكُمۡ كَتَبَ رَبُّكُمۡ عَلٰى نَفۡسِهِ الرَّحۡمَةَ ۙ اَنَّهٗ
مَنۡ عَمِلَ مِنۡكُمۡ سُوۡٓءًۢا بِجَهَالَةٍ ثُمَّ تَابَ مِنۡ
بَعۡدِهٖ وَاَصۡلَحَ ۙ فَاَنَّهٗ غَفُوۡرٌ رَّحِيۡمٌ ﴿54﴾
وَكَذٰلِكَ نُفَصِّلُ الۡاٰيٰتِ وَلِتَسۡتَبِيۡنَ سَبِيۡلُ
الۡمُجۡرِمِيۡنَ ﴿55﴾ ع 6 5 12
قُلۡ اِنِّىۡ نُهِيۡتُ اَنۡ اَعۡبُدَ الَّذِيۡنَ تَدۡعُوۡنَ مِنۡ
دُوۡنِ اللّٰهِ‌ ؕ قُلْ لَّاۤ اَتَّبِعُ اَهۡوَآءَكُمۡ ۙ قَدۡ ضَلَلۡتُ
اِذًا وَّمَاۤ اَنَا مِنَ الۡمُهۡتَدِيۡنَ ﴿56﴾
قُلۡ اِنِّىۡ عَلٰى بَيِّنَةٍ مِّنۡ رَّبِّىۡ وَكَذَّبۡتُمۡ بِهٖ‌ ؕ مَا
عِنۡدِىۡ مَا تَسۡتَعۡجِلُوۡنَ بِهٖ‌ ؕ اِنِ الۡحُكۡمُ اِلَّا لِلّٰهِ‌ ؕ
يَقُصُّ الۡحَـقَّ وَهُوَ خَيۡرُ الۡفٰصِلِيۡنَ ﴿57﴾
قُلْ لَّوۡ اَنَّ عِنۡدِىۡ مَا تَسۡتَعۡجِلُوۡنَ بِهٖ لَقُضِىَ
الۡاَمۡرُ بَيۡنِىۡ وَبَيۡنَكُمۡ‌ ؕ وَاللّٰهُ اَعۡلَمُ
بِالظّٰلِمِيۡنَ ﴿58﴾

(54) మా వాక్యాలను విశ్వసించేవారు నీ వద్దకు వచ్చినప్పుడు, వారితో ఇలా పలుకు : "మీపై శాంతి కురియుగాక! మీ ప్రభువు తనపై దయను విధించుకున్నాడు. ఒకవేళ మీలో ఎవరైనా అజ్ఞానం వల్ల ఏదైనా తప్పుచేసి, తరువాత పశ్చాత్తాపపడి సరిదిద్దుకుంటే, ఆయన అతనిని క్షమిస్తాడు. ఉదారంగా వ్యవహరిస్తాడు." (55) ఈ విధంగా మేము మా సూచనలను స్పష్టంగా వివరిస్తాము. పాపాత్ముల మార్గం పూర్తిగా విపులం కావాలని. (56) ఓ ప్రవక్తా! ఇలా అను : "అల్లాహ్‌ను తప్ప మీరు వేడుకునే ఇతరులకు దాస్యం చెయ్యటం నాపై నిషేధించబడింది." ఇలా అను : "నేను మీ కోరికలను అనుసరించను. అలా చేస్తే, నేను మార్గభ్రష్టుడనయిపోతాను. సన్మార్గం నుండి తప్పిపోతాను." (57) ఇలా అను : "నా ప్రభువు వద్ద నుండి వచ్చిన స్పష్టమైన ప్రమాణంపై నేను స్థిరంగా ఉన్నాను. మీరు దానిని తిరస్కరించారు. మీరు తొందరపెడుతున్న విషయం మాత్రం నా అధీనంలో లేదు. సంపూర్ణ అధికారం కేవలం అల్లాహ్‌కే ఉంది. ఆయనే సత్యాన్ని ప్రకటిస్తాడు. ఆయనే ఉత్తమ తీర్పు ఇచ్చేవాడు." (58) ఇలా అను : "మీరు తొందరపెట్టే విషయం నా అధీనంలో గనక ఉన్నట్లయితే, నాకూ మీకూ మధ్య ఎప్పుడో తీర్పు జరిగి ఉండేది. అయితే దుర్మార్గుల గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు.

36 – 58 ఆయత్‌ల వివరణ : ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో విగ్రహారాధకులు, తిరస్కారులు ప్రవక్త (స)ని, ఖుర్‌ఆన్‌ని తిరస్కరించారని చెప్పబడింది. ఈ వాక్యాల్లో దానికి కారణం కూడా తెలుపబడింది. ఎందుకంటే తిరస్కారులు, విగ్రహారాధకులు శవాల్లాంటివారని, ఎలాగైతే ఒక శవం వెలుగులో కూడా చూడలేదో అదేవిధంగా వీరు కూడా చూడలేరు.

ఖుర్‌ఆన్ రుజుమార్గ దీపం మరియు కాంతిలాంటిది. కాని వీరు ఖుర్‌ఆన్ వెలుగు నుండి లాభం పొందడం లేదు. ఇదేవిధంగా ప్రవక్త (స) జీవితం కూడా ఒక ఆదర్శమైన జీవితం. ప్రవక్త (స) జీవితమంతా వారి ముందే గడిచింది. ఏనాడూ మోసం, అబద్ధం లాంటి ఏ విషయమూ ఆయన (స) జీవితంలో లేదు. ఆయన్ని అందరూ

"సత్యవంతుడు", "సత్యసంధుడు" అని పిలిచేవారు. ఇంత జరిగినా వీళ్ళుప్రవక్త (స)ని తిరస్కరించారు. ఖుర్ఆన్ మరియు ప్రవక్త (స) రుజుమార్గదీపంగా మరియు మానవ జీవితానికి వెలుగుదీపంగా ఉండేవి. వీరు శవాల్లా ఉన్నారు. అందువల్లే వీటి నుండి లాభం పొందలేకపోయారు. విశ్వాసులు మరియు ముస్లిములు చైతన్యవంతులు. . అందువల్లే వారు ఖుర్ఆన్ మరియు ప్రవక్త (స) బోధనల వెలుగులో సత్యాసత్యాల తేడా గ్రహించారు. వెంటనే ఖుర్ఆన్‌ని, ప్రవక్త (స)ని విశ్వసించారు.

వ్యాఖ్యానం : 24 నుండి 54వ ఆయత్ వరకు అల్లాహ్‌తఆలా తన శిక్ష గురించి వివరణ ఇచ్చాడు. ఏజాతి దైవ తిరస్కారానికి గురవుతుందో దానిపై ముందు చిన్న చిన్న శిక్షలు అంటే కరువు, ఆకలి లేదా రోగానికి గురిచేయడం జరుగుతుంది. ఇవి కేవలం హెచ్చరికలుగా వస్తాయి. వారు దాన్ని గ్రహించి అల్లాహ్ మార్గం వైపు వస్తే శిక్షను వారి నుండి ఎత్తివేసి వారిపై కరుణా కటాక్షాలు కురిపిస్తాడు. లేదా ఇంకో రకం శిక్షను పంపిస్తాడు. అంటే సిరిసంపదలు భోగవిలాసాలలో వాళ్ళు మునిగి ఉంటారు. అల్లాహ్‌ను మరచిపోతారు. ఇంకా సమాజం అభివృద్ధి చెందుతుందని భావిస్తారు. వారి పాపాలు, ధిక్కరణ హద్దు మీరిపోతాయి. అప్పుడు వారిపై అకస్మాత్తుగా అల్లాహ్ కఠినమైనశిక్ష అవతరిస్తుంది. వారిని సర్వనాశనం చేసివేస్తుంది.

50వ ఆయత్ : కొందరు అమాయకులు దైవభక్తులు సామాన్య మానవుల నుండి వేరుగా ఉండాలని, వారు సైగ చేస్తే కొండ బంగారం అయిపోవాలని, వారు ఆజ్ఞాపిస్తే భూమిలో నిధినిక్షేపాలు రావాలని, వారికి ప్రజల పరిస్థితులు తెలిసి ఉండాలనీ, పోయిన వస్తువుల గురించి తెలిసి ఉండాలని, రోగి గురించి, గర్భంలో ఉన్న బిడ్డ గురించి అంటే సామాన్య మానవ లోపాలు అతనిలో ఉండకూడదని భావిస్తారు. అమాయకులు ఆకలిదప్పికలు ఉన్నవారిని నిద్రపోయేవారిని, భార్యాబిడ్డలు ఉన్నవారిని, వ్యాపారం చేసేవారిని దైవభక్తులుగా భావించరు. ప్రవక్త (స) పట్ల కూడా ఇలాంటి భావాలే ఉండేవి. దైవదౌత్యం గురించి విన్నప్పటి నుండి దాని ధృవీకరణకు అగోచర విషయాల గురించి ప్రశ్నించేవారు. అసాధ్యమైన విషయాల గురించి ప్రశ్నించేవారు. ఈ ప్రవక్త వింతగా ఉన్నాడు, తింటాడు, త్రాగుతాడు, ఇతనికి భార్యాబిడ్డలున్నారు. బజారులో నడుస్తాడే! అని ఆశ్చర్యపోయేవారు. వీటి గురించి ఈ ఆయత్‌లలో సమాధానం ఇవ్వబడింది.

52వ వాక్యం వ్యాఖ్యానం : అంటే నిరాధారులైన పేద ముస్లిములు భక్తి శ్రద్ధలతో తమ ప్రభువును వేడుకుంటూ ఉంటారు. ఆయన్ని ఆరాధిస్తారు. ముష్రికుల యొక్క ఈ కోరిక : "ఓ ముహమ్మద్! మీవద్ద పేదల, బిచ్చగాళ్ళ సమూహమే ఉంటుంది. కొంచెం వారిని దూరంగా ఉంచండి. మేము కూడా మీతో కలిసి కూర్చుంటాము" అని అన్నప్పుడు, అల్లాహ్ ప్రవక్తను ఇలా ఆజ్ఞాపించాడు, "ఆ పేద వారిని దూరం చేయకండి. ఎందుకంటే వారి విషయంతో మీకు సంబంధం లేదు. మీ విషయంతో వారికి సంబంధం లేదు. ఒకవేళ మీరు అలా చేస్తే అన్యాయం చేసినట్లే. అది మీకు తగని పని. మీ పని జాతిని వివరించడం, బోధించడం." పేదలను బలహీనులను చిన్నచూపు చూడటం లేదా వారి సహవాసాన్ని ఇష్టపడకపోవటం లేదా వారికి దూరంగా ఉండటం ఇవన్నీ బుద్ధిహీనుల పనులు. విశ్వాసులు ఇలా చెయ్యరు. విశ్వాసులు విశ్వాసులను ప్రేమిస్తారు. వారు బీదవారైనా, బలహీనమైనవారైనా సరే.

53 – 54 ఆయత్‌ల వ్యాఖ్యానం : ఇస్లాం ప్రారంభ సమయంలో పేదవారు, బానిసల వంటి వారే ఇస్లాం స్వీకరించారు. అందువల్లే ఈ విషయం ధనవంతులకు, నాయకులకు, తిరస్కారులకు వింతగా అనిపించింది. ఇంకా వారు పేదలను ఎగతాళి చేసేవారు. వారిలో నుండి తమ ఇష్టం వచ్చిన వారిని కఠిన బాధలకు గురిచేసేవారు. ఇంకా "అల్లాహ్ కరుణ చూపినది వీరినేనా" అని అపహాస్యం చేసేవారు. అసలు వీరి ఆలోచన ఏమిటంటే ఇస్లాం మరియు ఈమాన్ ఒకవేళ అల్లాహ్ కరుణే అయితే అందరికన్నా ముందు తమను కరుణించేవాడు. ఇంకోచోట ఇలా

وَعِنْدَهٗ مَفَاتِحُ الْغَيْبِ لَا يَعْلَمُهَآ اِلَّا هُوَ ؕ
وَيَعْلَمُ مَا فِى الْبَرِّ وَالْبَحْرِ ؕ وَمَا تَسْقُطُ مِنْ
وَّرَقَةٍ اِلَّا يَعْلَمُهَا وَلَا حَبَّةٍ فِىْ ظُلُمٰتِ الْاَرْضِ
وَلَا رَطْبٍ وَّلَا يَابِسٍ اِلَّا فِىْ كِتٰبٍ مُّبِيْنٍ ﴿59﴾

وَهُوَ الَّذِىْ يَتَوَفّٰىكُمْ بِالَّيْلِ وَيَعْلَمُ مَا
جَرَحْتُمْ بِالنَّهَارِ ثُمَّ يَبْعَثُكُمْ فِيْهِ لِيُقْضٰٓى
اَجَلٌ مُّسَمًّى ۚ ثُمَّ اِلَيْهِ مَرْجِعُكُمْ ثُمَّ
يُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿60﴾ 7 ع 5 13

وَهُوَ الْقَاهِرُ فَوْقَ عِبَادِهٖ وَيُرْسِلُ عَلَيْكُمْ
حَفَظَةً ؕ حَتّٰٓى اِذَا جَآءَ اَحَدَكُمُ الْمَوْتُ تَوَفَّتْهُ
رُسُلُنَا وَهُمْ لَا يُفَرِّطُوْنَ ﴿61﴾

(59) అగోచరాల తాళం చెవులు ఆయన వద్దనే ఉన్నాయి. వాటిని ఆయన తప్ప ఎవరూ ఎరుగరు. భూమిలోనూ, సముద్రంలోనూ ఉన్నదంతా ఆయనకు తెలుసు. చెట్టు నుండి ఏ ఆకు కూడా ఆయనకు తెలియకుండా రాలదు. భూమిలో చీకటి పొరలలో ఉన్న ఏ గింజైనా తడిగా లేదా పొడిగా ఉన్నదైనా ఆయనకు తెలియకుండా ఉండదు. ఇదంతా ఒక స్పష్టమైన గ్రంథంలో వ్రాయబడి ఉంది. (60) ఆయనే రాత్రివేళ మీ ఆత్మలను వశపరచుకుంటాడు. పగటివేళ మీరు చేసేదంతా ఆయనకు తెలుసు. మళ్ళీ ఆయన మిమ్మల్ని ఈ వ్యవహార ప్రపంచంలోకి తిరిగి పంపుతాడు, మీ నిర్ణీత కాలం పూర్తవటానికి. మరలా మీరు ఆయన వైపునకే మరలిపోవలసి ఉంది. అప్పుడు ఆయన మీకు మీరు చేస్తూ ఉన్నదంతా చూపుతాడు. (61) తన దాసులపై ఆయనకు పూర్తి అధికారం ఉంది. మీ రక్షకుల్ని నియమించి పంపుతాడు. చివరకు మీలో ఎవరికైనా మరణం సంభవించినప్పుడు, ఆయన పంపిన దూతలు అతని ప్రాణం తీసుకుంటారు. తమ కర్తవ్యంలో వారు ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరు.

ఉపదేశించాడు : "ఒకవేళ ఇది గనక మేలైనదై ఉంటే వీళ్లు (ఈ పేదలు) మాకన్నా ముందు దీని వైపునకు వెళ్ళి ఉండేవారు కారు." (అహ్ఖాఫ్ – 11). అంటే పేదవాళ్ళకన్నా, బలహీనులకన్నా ముందు మేము విశ్వసించాల్సింది. అంటే అల్లాహ్ బాహ్యారూపాన్ని చూడడు. మనసులో ఉన్న సంకల్పాన్ని చూస్తాడు. దాని ఆధారంగా అతను తనకు కృతజ్ఞతలు తెలిపే దాసులెవరో గుర్తిస్తాడు. అల్లాహ్ ఎవరిలో కృతజ్ఞతా భావం చూసాడో వారికి విశ్వాస భాగ్యం ప్రసాదించాడు. హదీసులో ఈ విధంగా ఉంది : "అల్లాహ్‌తఆలా మీ ముఖాలను, మీ రూపురేఖలను చూడడు. ఆయన మీ మనసులు మరియు మీరు చేసే కార్యాలను చూస్తాడు." (సహీహ్ ముస్లిం – హ.నెం.4651)

57వ ఆయత్ వ్యాఖ్యానం : అల్లాహ్ తన ప్రవక్తను ఇలా ఆదేశించాడు : "ఓ ప్రవక్తా! ఇలా పలకండి. అల్లాహ్‌ను వదలి మీరు ఎవరిని ప్రార్థిస్తున్నారో నేను వారిని ప్రార్థించను." ఈ విషయంలో వారి ఆశ నిరాశగా మార్చేందుకు ఆదేశమివ్వబడింది. ఇలా అను, "నేను మీ మనో కాంక్షలననుసరించి విగ్రహారాధన చేయలేను. ఇంకా పేద, బలహీనమైన ముస్లిములను తరిమి వేయలేను." ఈ వాక్యంలో ముష్రికుల మార్గభ్రష్టత్వానికి అసలు కారణం మనోకాంక్షలను అనుసరించటమే అని వాళ్ళు అనుసరిస్తున్న మార్గం రుజుమార్గం కాదని, మనోకాంక్షల దాస్యం అని పేర్కొన్నారు. సత్యాన్ని కోరేవారు, తాతముత్తాతల మార్గాన్ని వదలి సత్యబద్ధంగా తెలిసిన దానిపై అమలు చేయాలి. (తైసీరుర్ రహ్మాన్)

(62) మళ్ళీ వారంతా తమ వాస్తవ దైవం, అల్లాహ్ సన్నిధికి మరలింపబడతారు. గుర్తుంచుకోండి, తీర్పు చేసే సర్వాధికారాలు అతనికే ఉన్నాయి. ఆయన లెక్క తీసుకోవటంలో వడిగలవాడు." (63) ఓ ప్రవక్తా! ఇలా అడుగు : "భూసముద్రాల అంధకారం నుండి మిమ్మల్ని రక్షించేది ఎవరు? మీరు దీనంగా అతి గోప్యంగా ఈ కష్టాల నుండి ఆయన మమ్మల్ని రక్షిస్తే, మేము తప్పకుండా కృతజ్ఞులం అవుతాము" అని ప్రార్థించేది ఎవరిని? (64) ఇలా అను : "అల్లాహ్ మీకు దాని నుండి, ఇంకా ఇతర బాధల నుండీ విముక్తి కలిగిస్తాడు. తరువాత మీరు ఇతరులను ఆయనకు సాటి కల్పిస్తారు." (65) ఇలా అను : "ఆయన సర్వ శక్తిమంతుడు. మీపై నుండి లేదా మీ పాదాల కింద నుండి ఏదైనా శిక్షను అవతరింపచేయగలడు. లేదా మిమ్మల్ని వర్గాలుగా విభజించి ఒక వర్గం బలాన్ని మరొక వర్గానికి రుచి చూపించగలడు." చూడండి! వారు సత్యాన్ని గ్రహిస్తారని, మేము మా సూచనలను ఎలా వివరిస్తున్నామో! (66) ఇది సత్యం అయినప్పటికీ, నీ జాతి దాన్ని తిరస్కరించింది. వారితో ఇలా అను : "నేను మీ పట్ల బాధ్యుడను కాను. (67) ప్రతి వార్తకి ఒక గడువు ఉంటుంది. త్వరలోనే మీరు తెలుసుకుంటారు." (68) ఓ ప్రవక్తా! ప్రజలు మా ఆయతులలో తప్పులెన్నటాన్ని నీవు గమనిస్తే వారి వద్ద నుండి తొలగిపో – వారు మరో విషయాన్ని గురించి మాట్లాడటం మొదలుపెట్టేవరకు. ఒకవేళ నిన్ను షైతాను ఏమరుపాటుకు గురిచేస్తే, నీవు గ్రహించిన తరువాత, మళ్ళీ దుర్మార్గుల వద్ద కూర్చోకు. (69) వారి లెక్కలోని ఏ విషయానికీ దైవభీతి కలవారు బాధ్యులు కారు. అయితే హితబోధ చేయటం వారి విధి. ఎందుకంటే వారు దుష్కార్యాల నుండి దూరంగా ఉండేందుకు!

ثُمَّ رُدُّوْٓا اِلَى اللّٰهِ مَوْلٰىهُمُ الْحَقِّ ؕ اَلَا لَهُ
الْحُكْمُ ۟ وَهُوَ اَسْرَعُ الْحٰسِبِيْنَ ﴿62﴾
قُلْ مَنْ يُّنَجِّيْكُمْ مِّنْ ظُلُمٰتِ الْبَرِّ وَالْبَحْرِ
تَدْعُوْنَهٗ تَضَرُّعًا وَّخُفْيَةً ۚ لَئِنْ اَنْجٰىنَا مِنْ هٰذِهٖ
لَنَكُوْنَنَّ مِنَ الشّٰكِرِيْنَ ﴿63﴾
قُلِ اللّٰهُ يُنَجِّيْكُمْ مِّنْهَا وَمِنْ كُلِّ كَرْبٍ ثُمَّ
اَنْتُمْ تُشْرِكُوْنَ ﴿64﴾
قُلْ هُوَ الْقَادِرُ عَلٰٓى اَنْ يَّبْعَثَ عَلَيْكُمْ عَذَابًا
مِّنْ فَوْقِكُمْ اَوْ مِنْ تَحْتِ اَرْجُلِكُمْ اَوْ
يَلْبِسَكُمْ شِيَعًا وَّيُذِيْقَ بَعْضَكُمْ بَاْسَ
بَعْضٍ ؕ اُنْظُرْ كَيْفَ نُصَرِّفُ الْاٰيٰتِ لَعَلَّهُمْ
يَفْقَهُوْنَ ﴿65﴾
وَكَذَّبَ بِهٖ قَوْمُكَ وَهُوَ الْحَقُّ ؕ قُلْ لَّسْتُ
عَلَيْكُمْ بِوَكِيْلٍ ؕ ﴿66﴾
لِكُلِّ نَبَاٍ مُّسْتَقَرٌّ ؗ وَّسَوْفَ تَعْلَمُوْنَ ﴿67﴾
وَاِذَا رَاَيْتَ الَّذِيْنَ يَخُوْضُوْنَ فِيْٓ اٰيٰتِنَا فَاَعْرِضْ
عَنْهُمْ حَتّٰى يَخُوْضُوْا فِيْ حَدِيْثٍ غَيْرِهٖ ؕ وَاِمَّا
يُنْسِيَنَّكَ الشَّيْطٰنُ فَلَا تَقْعُدْ بَعْدَ الذِّكْرٰى
مَعَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿68﴾
وَمَا عَلَى الَّذِيْنَ يَتَّقُوْنَ مِنْ حِسَابِهِمْ مِّنْ شَيْءٍ
وَّلٰكِنْ ذِكْرٰى لَعَلَّهُمْ يَتَّقُوْنَ ﴿69﴾

وَذَرِ الَّذِيْنَ اتَّخَذُوْا دِيْنَهُمْ لَعِبًا وَّلَهْوًا
وَّغَرَّتْهُمُ الْحَيٰوةُ الدُّنْيَا وَذَكِّرْ بِهٖٓ اَنْ تُبْسَلَ
نَفْسٌۢ بِمَا كَسَبَتْ ۖ لَيْسَ لَهَا مِنْ دُوْنِ اللّٰهِ
وَلِيٌّ وَّلَا شَفِيْعٌ ۚ وَاِنْ تَعْدِلْ كُلَّ عَدْلٍ لَّا يُؤْخَذْ
مِنْهَا ؕ اُولٰٓئِكَ الَّذِيْنَ اُبْسِلُوْا بِمَا كَسَبُوْا ۚ
لَهُمْ شَرَابٌ مِّنْ حَمِيْمٍ وَّعَذَابٌ اَلِيْمٌۢ بِمَا
كَانُوْا يَكْفُرُوْنَ ۧ ﴿70﴾ ع 8 10 14
قُلْ اَنَدْعُوْا مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُنَا وَلَا
يَضُرُّنَا وَنُرَدُّ عَلٰٓى اَعْقَابِنَا بَعْدَ اِذْ هَدٰىنَا اللّٰهُ
كَالَّذِى اسْتَهْوَتْهُ الشَّيٰطِيْنُ فِى الْاَرْضِ
حَيْرَانَ ۖ لَهٗۤ اَصْحٰبٌ يَّدْعُوْنَهٗۤ اِلَى الْهُدَى ائْتِنَا ؕ
قُلْ اِنَّ هُدَى اللّٰهِ هُوَ الْهُدٰى ؕ وَاُمِرْنَا لِنُسْلِمَ
لِرَبِّ الْعٰلَمِيْنَ ۙ ﴿71﴾

وَاَنْ اَقِيْمُوا الصَّلٰوةَ وَاتَّقُوْهُ ؕ وَهُوَ الَّذِىْۤ اِلَيْهِ
تُحْشَرُوْنَ ﴿72﴾
وَهُوَ الَّذِىْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ ؕ
وَيَوْمَ يَقُوْلُ كُنْ فَيَكُوْنُ ۬ قَوْلُهُ الْحَقُّ ؕ وَلَهُ
الْمُلْكُ يَوْمَ يُنْفَخُ فِى الصُّوْرِ ؕ عٰلِمُ الْغَيْبِ
وَالشَّهَادَةِ ؕ وَهُوَ الْحَكِيْمُ الْخَبِيْرُ ﴿73﴾

(70) తమ ధర్మాన్ని ఒక ఆటగా, ఒక తమాషాగా భావించినవారిని ప్రాపంచిక జీవితం మోసగించిన వారిని గురించి నీవు పట్టించుకోకు. ఇంకా వారిని దీని ద్వారా హితబోధ చెయ్యి. ఎందుకంటే, ప్రతి వ్యక్తీ తాను చేసిన దుష్కార్యాలకు బదులుగా బంధింపబడి ఉన్నాడు. అతనికి అల్లాహ్ తప్ప సహాయకుడుగాని, సిఫారసు జేసేవాడుగాని లేడు. ఇంకా అతడు దేనినైనా పరిహారంగా ఇవ్వదలచుకున్నా, అతని నుండి స్వీకరించబడదు. ఎందుకంటే వారు స్వయంగా తాము సంపాదించిన దానికి పట్టుబడ్డారు. వారి తిరస్కారానికి ఫలితంగా త్రాగటానికీ కాగే నీరు, కఠినమైన శిక్షా లభిస్తాయి. (71) ఓ ప్రవక్తా! ఇలా అడుగు : అల్లాహ్‌ను కాదని, మాకు లాభంకానీ, నష్టంకానీ కలిగించలేని వారిని మేము వేడుకోవాలా? అల్లాహ్ మాకు రుజుమార్గం ప్రసాదించిన తరువాత కూడా మేము ముందుకువేసిన అడుగును వెనక్కి త్రిప్పుకోవాలా? షైతానులు ఎడారిలో దారి తప్పించగా సహచరులు 'ఇటురా, సరైన మార్గం ఇక్కడుంది', అని పిలుస్తూ ఉన్నప్పటికీ తొందరపడి కలవరపాటుతో తిరిగే వాని స్థితి మాదిరిగానే మేమూ అయిపోవాలా? ఇలా అను : "వాస్తవానికి, సత్యమైన మార్గదర్శకత్వం ఒక్క అల్లాహ్ మార్గదర్శకత్వమే. సర్వ లోకాల ప్రభువుకు విధేయత చూపమని మాకు ఆజ్ఞాపించబడింది.

(72) నమాజును స్థాపించండి. ఆయనకు భయపడండి. ఆయన వైపునకే మీరంతా సమావేశపరచబడతారు." (73) ఆయనే ఆకాశాన్నీ, భూమినీ సత్యం ఆధారంగా సృష్టించాడు. ఆయన ప్రళయాన్ని "అయిపో" అని అనగానే అది సంభవిస్తుంది. ఆయన వాక్కు పూర్తిగా సత్యమైనది. శంఖంలో ఊదబడే దినమున విశ్వాధిపత్యం ఆయనదే. ఆయన గోచర అగోచర జ్ఞానం గలవాడు. అత్యంత వివేకి, సర్వమూ తెలిసినవాడు.

| | |
|---|---|
| (74) ఇంకా ఇబ్రాహీము తన తండ్రి ఆజరుతో "ఏమిటీ, నీవు విగ్రహాలను ఆరాధ్యులుగా చేస్తున్నావా? నువ్వూ, నీ జాతివారూ నిశ్చయంగా స్పష్టమైన అపమార్గంలో పడి ఉన్నట్లు చూస్తున్నాను" అని చెప్పిన సందర్భం స్మరించదగినది. | وَاِذۡ قَالَ اِبۡرٰهِيۡمُ لِاَبِيۡهِ اٰزَرَ اَتَتَّخِذُ اَصۡنَامًا اٰلِهَةً ۚ اِنِّىۡۤ اَرٰٮكَ وَقَوۡمَكَ فِىۡ ضَلٰلٍ مُّبِيۡنٍ ﴿74﴾ |

59 – 73 ఆయత్‌ల వివరణ :వాక్యాల సంబంధం : వెనుకటి ఆయత్‌లలో అల్లాహ్ కేవలం ఒక్కడే అని, ఆయన్నే ఆరాధించాలని, ఆయన సంపూర్ణ అగోచరజ్ఞానం కలవాడని, ఆయన తప్ప అగోచర జ్ఞానం కలవాడు ఎవడూ లేడని, బలంలో, శక్తిలో, గొప్పతనంలో, ఔన్నత్యంలో ఆయనకు ఎవరూ సాటి లేరని వివరించబడింది.

ఇప్పుడు ఈ ఆయత్‌లలో అల్లాహ్ దాసులపై దయ, కరుణ చూపేవాడని, వారి కష్టాలను దూరం చేసేవాడని, వారి సమస్యలను పరిష్కరించేవాడని, ఇంకా అల్లాహ్ చాలా బలవంతుడని ఒకవేళ ఏ జాతిగాని, ఏ వ్యక్తిగాని, ఏ రారాజు గాని, ఎవరైనా సరే ఆయనకు అవిధేయత చూపినా, లేదా అతను పంపించిన ప్రవక్తలను ధిక్కరించినా అతన్ని పట్టుకొని శిక్షించే శక్తిగలవాడని తెలియజేయబడింది. 59వ వాక్యంలో అల్లాహ్‌తఆలా అంతులేని అగోచర జ్ఞానం కలిగి ఉన్నాడని తెలియజేయడానికి ప్రత్యేకపదాలను ఉపయోగించడం జరిగింది. అంటే శిక్షకు సంబంధించిన నిర్ణయాలు మరియు వాటి నిర్ధారణ ఇవన్నీ ఎలాంటివంటె ఒక్క అల్లాహ్‌కే ఇలాంటి విషయాలు తెలియును. అగోచర జ్ఞానమంతా అల్లాహ్ వద్దనే ఉంది. వివరాలకు సూరె లుఖ్మాన్ చూడండి. బుఖారీలోని ఒక హదీసులో ఇలా ఉంది – ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "అగోచర జ్ఞానం తాళాలు అయిదు ఉన్నాయి. అవి కేవలం అల్లాహ్‌కే తెలుసు. 1. తీర్పుదినం ఎప్పుడు సంభవించేది 2. ఆయనే వర్షాన్ని కురిపిస్తాడు. 3. గర్భంలో ఉన్న శిశువు గురించి కేవలం ఆయనకే తెలియును. 4. ఏ మానవునికీ రేపు ఏమి సంపాదిస్తాడు? 5. లేదా ఎక్కడ మరణిస్తాడు అనేది ఎంతమాత్రం తెలియదు. ఇవన్నీ కేవలం అల్లాహ్‌కే తెలుసు. (సహీహ్ బుఖారీ – హ.నెం.981) ఈనాడు చాలామంది జ్యోతిష్యులు, మాంత్రికులు, బాబాలు ప్రజలను మోసం చేస్తున్నారు. తమకు అగోచర జ్ఞానం కలదని ప్రజలను నమ్మిస్తున్నారు. అబూదావూద్‌లో ఒక హదీసు ఉంది : ప్రవక్త (స) ఇలా బోధించారు : "ఎవరయినా జ్యోతిష్యుని వద్దకు లేదా మాంత్రికుని (బాబా) వద్దకు వెళ్ళి దేని గురించైనా ప్రశ్నించి దాన్ని సత్యమని నమ్మితే అతను ముహమ్మద్(స)పై అవతరించబడిన దానిని తిరస్కరించినట్లే." అంటే పరిశుభ్రమైన షరీఅత్‌ని తిరస్కరించాడు. కితాబుల్ ముబీన్ అంటే ఉద్గ్రంథం. అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ ఇలా అంటున్నారు, "నేను ప్రవక్త (స)ను ఇలా అంటూ ఉండగా విన్నాను, అల్లాహ్ సృష్టితాల జాతకం భూమ్యాకాశాలను సృష్టించటానికి 50 వేల సంవత్సరాల ముందే వ్రాసి ఉంచాడు. అప్పుడు అతని సింహాసనం నీటిపై ఉండేది." (ముస్లిమ్ – హ.నెం.4797)

60వ వాక్యంలో నిద్రను, చావుతో పోల్చబడింది. ఎందుకంటే ఆ రెంటిలో గ్రహించే శక్తి, పరికించే శక్తి ఉండదు. చావును వివరిస్తూ మేల్కోవడాన్ని జీవంతో పోల్చబడింది. మానవునికి నిద్ర చాలా అవసరం. పడుకున్న తరువాత మేల్కొంటాడు. ఇదేవిధంగా అతని జీవితం గడుస్తుంది. చివరికి అతని ప్రాపంచిక జీవితం అంతమౌతుంది. అతనికి చావు వస్తుంది. తీర్పుదినాన ప్రతి మానవుడు తన సృష్టికర్త, ప్రభువు ముందు హాజరౌతాడు. మరియు ప్రాపంచిక జీవితంలో చేసిన కర్మలకు ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ప్రవక్త (స) నిద్రను చావు చెల్లెలుగా గుర్తించారు. నిద్రా సమయంలో శారీరక ఆత్మ శరీరంలో ఉంటుంది. కాని మానసిక ఆత్మ శరీరం నుండి వేరుగా ఉంటుంది. అందువల్ల తెలిసేదేమిటంటే ఎలాగైతే అల్లాహ్ మానసిక ఆత్మను వశపరచుకుంటాడో మరల తిరిగి ఎలా శరీరంలో పంపిస్తాడో అదేవిధంగా మరణ సమయంలో మీ శారీరక ఆత్మను కూడా వశపరచుకుంటాడు. ఇంకా తీర్పుదినం నాడు ఆ ఆత్మనే తిరిగి ప్రవేశింపజేసి మిమ్మల్ని లేపి నిలబెడతాడు.

65వ వాక్యంలో మూడు రకాల శిక్షల గురించి వివరించబడింది. సఅద్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : ప్రవక్త (స) ఇలా ఉల్లేఖించారు, "నేను అల్లాహ్‌తో మూడు దుఆలు చేసాను. రెండు స్వీకరించబడ్డాయి. ఒకటి స్వీకరించబడలేదు. నేను నా ప్రభువును సామాన్య కరువు ద్వారా నా ఉమ్మత్ నాశనం కాకూడదని ప్రార్థించాను. అల్లాహ్ దాన్ని స్వీకరించాడు. ఇంకా నా ఉమ్మత్‌ను ముంచి నాశనం చేయకూడదని ప్రార్థించాను. అల్లాహ్ దాన్ని కూడా స్వీకరించాడు. ఇంకా నేను ఓ అల్లాహ్ నా ఉమ్మత్ పరస్పరంగా కోట్లాడుకోకూడదని ప్రార్థించాను, కాని అల్లాహ్ ఈ మూడో దుఆను రద్దు చేసాడు. ఇంకా అటువంటి దుఆ నుండి నన్ను వారించాడు. (సహీహ్ ముస్లిం – హ.నెం.5145)

68వ వాక్యంలో ఒకవేళ ఒక ముస్లిం ఒక సమావేశంలో కూర్చొని ఉండగా అక్కడ దైవాదేశాల గురించి, ప్రవక్త సాంప్రదాయాన్ని గురించి హేళనగా మాట్లాడటం, చిన్న చూపు చూడటం జరిగితే అది నోటితో గాని, చేతలతోగాని, దానికి సమాధానంగా తగిన చర్యను చేపట్టకపోతే అతనిలో ధార్మిక పౌరుషం, సానుభూతి లేదన్నమాట. ఇలాంటి సమావేశాల్లో కూర్చోవటం నిషేధించబడింది. అల్లాహ్ ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు : మరియు మీ కొరకు తన పుస్తకంలో దైవాదేశాలను హేళనగా మాట్లాడేచోట, లేదా తిరస్కరించబడేచోట వారు ఇంకో విషయం గురించి మాట్లాడటం ప్రారంభించేంత వరకు వారితో కలసి కూర్చోవద్దని ఆజ్ఞాపించడం జరిగింది. లేకపోతే మీరు కూడా వారి వలె అయిపోతారు. నిస్సందేహంగా అల్లాహ్ తిరస్కారులు, మునాఫిఖులు అందరినీ నరకంలో సమావేశపరుస్తాడు. (సూరె నిసా – తైసిరుల్ ఖుర్ఆన్).

71వ వాక్యంలో ఆరాధ్యుని ప్రధాన గుణం ఏమిటంటే అతను లాభనష్టాలు కలిగించేవాడై ఉండాలి. తన నుండి నష్టాన్ని దూరం చేయలేనివాడు ఇతరుల నష్టాన్ని ఎలా దూరం చేయగలడు? వారి ఉపమానం ఎలా ఉందంటే ఒక వ్యక్తి రుజుమార్గం ప్రసాదించిన తర్వాత కూడా మార్గభ్రష్టుడై సత్యమార్గాన్ని విడిచినందువల్ల ఆందోళన పడుతుంటాడు. అతని స్నేహితులు అతన్ని పిలుస్తుంటారు. కాని అతను ఏ నిర్ణయానికీ రాలేడు. ఎలాగైతే వాస్తవ ఆరాధ్యుడు ఒక్కడు, కల్పించుకున్న ఆరాధ్యులు ఎందరో, అదేవిధంగా అల్లాహ్ ప్రసాదించిన రుజుమార్గం ఒక్కటే ఉంటుంది. కాని వక్రమార్గాలు ఎన్నో ఉంటాయి.

73వ వాక్యంలో శంఖం ఊదబడిననాడు రాజ్యాధికారం కేవలం అల్లాహ్‌దే మరియు తన విధేయత చూపిన దాసులపట్ల, పాపాత్ముల పట్ల వారు చేసిన కర్మల ప్రకారం ప్రవర్తించును. శంఖం అంటే దాన్ని ఇస్రాఫీల్ (అ) ఊదుతారు. ముస్నద్ అహ్మద్‌లో అబూ సయీద్ ఖుద్రీ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు – ప్రవక్త (స) ఇలా ఉపదేశించేవారు : "నేను సుఖంగా ఎలా ఉంటాను? శంఖం ఊదే (దైవదూత) శంఖాన్ని నోటిలో పెట్టుకొని ఉన్నాడు." (ముస్నద్ అహ్మద్ – హ.నెం.11039) "ముస్నద్ అహ్మద్"లో అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ఒక పల్లెటూరి వాడు ప్రవక్త (స)తో శంఖం గురించి ప్రశ్నించాడు. అప్పుడు ప్రవక్త (స) ఇలా సమాధానమిచ్చారు, "అది ఒక కొమ్ము, అందులో ఊదడం జరుగుతుంది." (అబూదావూద్–హ.నెం.4742)

అబూ హురైరా ఇలా ఉల్లేఖించారు : శంఖం రెండవసారి కూడ ఊదబడుతుంది. ఆ రెంటి మధ్య వ్యవధి 40 ఉంటుంది. 'నలభై రోజులా' అని ప్రజలు ప్రశ్నించారు. "నేను చెప్పలేను" అని సమాధానమిచ్చారు. నలభై నెలలదా! అని మళ్ళీ ప్రజలు ప్రశ్నించారు. "నేను చెప్పలేను" అని సమాధానమిచ్చారు. మళ్ళీ ప్రజలు నలభై సంవత్సరాలా? అని ప్రశ్నించారు. దానికి నేను చెప్పలేనని అన్నారు. ఆ తరువాత అబూహురైరా ఇలా అన్నారు, "అల్లాహ్‌తఆలా ఆకాశం నుండి వర్షం కురిపిస్తాడు. అప్పుడు ప్రజలు భూమి నుండి గడ్డి మొలిచినట్లు మొలుస్తారు. చూడండి, మానవుని శరీరమంతా క్రుళ్ళి కృశించి పోతుంది. కాని వెన్నెముక చివరి భాగం అంటే జంతువు తోక ఉండే భాగం, తీర్పుదినం నాడు ఆ ఎముకతోనే సృష్టితాలు బ్రతికించబడతారు. (సహీహ్ బుఖారీ – హ.నెం.4554) మొదటి శంఖాన్ని "ఫజిఅ" లేదా "సఅఖ్" మరియు రెండవ శంఖాన్ని "ఖియామ్" అని అంటారు. (తైసీరుల్ ఖుర్ఆన్).

وَكَذٰلِكَ نُرِيْٓ اِبْرٰهِيْمَ مَلَكُوْتَ السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَلِيَكُوْنَ مِنَ الْمُوْقِنِيْنَ ﴿75﴾
فَلَمَّا جَنَّ عَلَيْهِ الَّيْلُ رَاٰ كَوْكَبًا ۚ قَالَ هٰذَا
رَبِّيْ ۚ فَلَمَّآ اَفَلَ قَالَ لَآ اُحِبُّ الْاٰفِلِيْنَ ﴿76﴾
فَلَمَّا رَاَ الْقَمَرَ بَازِغًا قَالَ هٰذَا رَبِّيْ ۚ فَلَمَّآ اَفَلَ
قَالَ لَىِٕنْ لَّمْ يَهْدِنِيْ رَبِّيْ لَاَكُوْنَنَّ مِنَ الْقَوْمِ
الضَّآلِّيْنَ ﴿77﴾
فَلَمَّا رَاَ الشَّمْسَ بَازِغَةً قَالَ هٰذَا رَبِّيْ هٰذَآ
اَكْبَرُ ۚ فَلَمَّآ اَفَلَتْ قَالَ يٰقَوْمِ اِنِّيْ بَرِيْٓءٌ مِّمَّا
تُشْرِكُوْنَ ﴿78﴾
اِنِّيْ وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِيْ فَطَرَ السَّمٰوٰتِ
وَالْاَرْضَ حَنِيْفًا وَّمَآ اَنَا مِنَ الْمُشْرِكِيْنَ ۚ ﴿79﴾
وَحَآجَّهٗ قَوْمُهٗ ؕ قَالَ اَتُحَآجُّوْٓنِّيْ فِي اللّٰهِ وَقَدْ
هَدٰىنِ ؕ وَلَآ اَخَافُ مَا تُشْرِكُوْنَ بِهٖٓ اِلَّآ اَنْ يَّشَآءَ
رَبِّيْ شَيْـًٔا ؕ وَسِعَ رَبِّيْ كُلَّ شَيْءٍ عِلْمًا ؕ اَفَلَا
تَتَذَكَّرُوْنَ ﴿80﴾
وَكَيْفَ اَخَافُ مَآ اَشْرَكْتُمْ وَلَا تَخَافُوْنَ اَنَّكُمْ
اَشْرَكْتُمْ بِاللّٰهِ مَا لَمْ يُنَزِّلْ بِهٖ عَلَيْكُمْ
سُلْطٰنًا ؕ فَاَيُّ الْفَرِيْقَيْنِ اَحَقُّ بِالْاَمْنِ ۚ اِنْ
كُنْتُمْ تَعْلَمُوْنَ ﴿81﴾

(75) ఈ విధంగానే మేము ఇబ్రాహీముకు భూమ్యాకాశాల పాలనా వ్యవస్థను చూపించేవారము. అతను దృఢమైన విశ్వాసం గలవాడై ఉండాలని. (76) అతనిపై రాత్రి ఆవరించగానే అతను ఒక నక్షత్రాన్ని చూశాడు. ఇలా అన్నాడు : "ఇది నా ప్రభువు." కాని అది అస్తమించగానే ఇలా అన్నాడు, "అస్తమించేవాటిని నేను ప్రేమించను". (77) చంద్రుడ్ని ప్రకాశిస్తూ చూడగానే, "ఇదీ నా ప్రభువు" అని అన్నాడు. కాని అదీ అస్తమించగానే ఇలా అన్నాడు, "నా ప్రభువు గనక నాకు మార్గం చూపి ఉండకపోతే, నేనూ మార్గభ్రష్టులలో కలసిపోయి ఉండేవాణ్ణే." (78) తరువాత అతను సూర్యుణ్ణి ప్రకాశిస్తూ ఉండగా చూసి, "ఇదీ నా ప్రభువు! ఇది అన్నిటికంటే పెద్దది" అని అన్నాడు. కాని అది కూడా అస్తమించగానే ఇలా ప్రకటించాడు : "ఓ నా జాతి ప్రజలారా! మీరు సాటి కల్పిస్తూ ఉన్నదానితో నాకు ఎటువంటి సంబంధమూ లేదు. (79) నేను ఏకాగ్రతతో నా ముఖాన్ని భూమ్యాకాశాలను సృష్టించిన వానివైపునకు త్రిప్పుకున్నాను. నేను సాటి కల్పించేవాడను ఏమాత్రం కాను." (80) అతని జాతి అతనితో కయ్యానికి దిగింది. అప్పుడు అతను వారితో ఇలా అన్నాడు : "మీరు అల్లాహ్ విషయంలో నాతో కలహానికి దిగుతున్నారా? వాస్తవానికి ఆయన నాకు సన్మార్గం చూపించాడు. మీరు అతనికి సాటి కల్పించిన వాటి నుండి నేను భయపడను. కాని, ప్రభువు ఏదైనా కోరితే తప్ప. నా ప్రభువు జ్ఞానం ప్రతిదానినీ ఆవరించి ఉన్నది. మీరు గ్రహించరా? (81) మీరు సాటి కల్పించేవాటికి నేను ఎందుకు భయపడాలి? మీరు వాటిని అల్లాహ్‌కు సాటి కల్పిస్తూ మీరు భయపడనప్పుడు? వాటి గురించి ఎలాంటి సూచననూ ఆయన అవతరింపజేయనప్పటికీ మన ఉభయ పక్షాలలో ఎవరు సురక్షిత స్థితికి ఎక్కువ అర్హులో తెలిస్తే మీరే చెప్పండి?

(82) వాస్తవానికి విశ్వసించిన వారు, తమ విశ్వాసాన్ని అత్యాచారంతో కలుషితం చేయనివారు, వారికొరకే శాంతి, వారు మాత్రమే రుజుమార్గంపై ఉన్నారు. (83) మేము ఇబ్రాహీముకు, అతని జాతికి వ్యతిరేకంగా ప్రసాదించిన సూచన ఇదే. మేము కోరినవారికి ఉన్నత స్థానాలను ప్రసాదిస్తాము. వాస్తవంగా నీ ప్రభువు వివేకవంతుడు, అన్నీ తెలిసినవాడు. (84) మేము అతనికి ఇస్హాఖ్, యాఖూబ్‌ను ప్రసాదించాము. ప్రతి ఒక్కరికి మేము సన్మార్గం చూపించాము. అంతకు ముందు నూహ్‌ను ఇంకా అతని సంతతి లోనివారైన దావూదు, సులైమాన్, అయ్యూబ్, యూసుఫ్, మూసా హారూన్‌లకు కూడా సన్మార్గం చూపించాము. ఈ విధంగా మేము సజ్జనులకు ప్రతిఫలం ఇస్తాము. (85) జకరియ్యా, యహ్‌యా, ఈసా, ఇల్యాస్‌లకు కూడా, వీరిలో ప్రతి ఒక్కరూ సజ్జనులే. (86) ఇస్మాయీలు, అల్‌యస్‌అ, యూనుస్, లూత్‌లకు వీరిలో ప్రతి ఒక్కరికీ మేము ప్రపంచ ప్రజలపై ఘనతను ప్రసాదించాము. (87) ఇంకా వారి తాత ముత్తాతలనూ వారి సంతానాన్నీ వారి సోదరులను మేము అనుగ్రహించాము. వారికి రుజుమార్గం వైపునకు దారి చూపాము. (88) ఇది అల్లాహ్ మార్గదర్శకత్వం. దాని ద్వారా తన దాసులలో తాను కోరిన వారికి సన్మార్గం ప్రసాదిస్తాడు. ఒకవేళ వారు కూడా సాటి కల్పించివుంటే, వారు చేసినదంతా నాశనం అయివుండేది.

اَلَّذِيْنَ اٰمَنُوْا وَلَمْ يَلْبِسُوْٓا اِيْمَانَهُمْ بِظُلْمٍ
اُولٰٓئِكَ لَهُمُ الْاَمْنُ وَهُمْ مُّهْتَدُوْنَ ﴿82﴾ ع 9 13 15
وَتِلْكَ حُجَّتُنَآ اٰتَيْنٰهَآ اِبْرٰهِيْمَ عَلٰى قَوْمِهٖ ط نَرْفَعُ
دَرَجٰتٍ مَّنْ نَّشَآءُ ط اِنَّ رَبَّكَ حَكِيْمٌ عَلِيْمٌ ﴿83﴾
وَوَهَبْنَا لَهٗٓ اِسْحٰقَ وَيَعْقُوْبَ ط كُلًّا هَدَيْنَا ج
وَنُوْحًا هَدَيْنَا مِنْ قَبْلُ وَمِنْ ذُرِّيَّتِهٖ دَاوٗدَ
وَسُلَيْمٰنَ وَاَيُّوْبَ وَيُوْسُفَ وَمُوْسٰى وَهٰرُوْنَ ط
وَكَذٰلِكَ نَجْزِى الْمُحْسِنِيْنَ لا ﴿84﴾
وَزَكَرِيَّا وَيَحْيٰى وَعِيْسٰى وَاِلْيَاسَ ط كُلٌّ مِّنَ
الصّٰلِحِيْنَ لا ﴿85﴾
وَاِسْمٰعِيْلَ وَالْيَسَعَ وَيُوْنُسَ وَلُوْطًا ط وَكُلًّا
فَضَّلْنَا عَلَى الْعٰلَمِيْنَ لا ﴿86﴾
وَمِنْ اٰبَآئِهِمْ وَذُرِّيّٰتِهِمْ وَاِخْوَانِهِمْ ج
وَاجْتَبَيْنٰهُمْ وَهَدَيْنٰهُمْ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿87﴾
ذٰلِكَ هُدَى اللّٰهِ يَهْدِيْ بِهٖ مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ط
وَلَوْ اَشْرَكُوْا لَحَبِطَ عَنْهُمْ مَّا كَانُوْا يَعْمَلُوْنَ ﴿88﴾

(89) మేము గ్రంథాన్నీ, వివేకాన్ని, దైవదౌత్యాన్నీ ప్రసాదించిన వారు వీరే. ఒకవేళ వారు దానిని విశ్వసించటానికి తిరస్కరిస్తే, మేము ఈ అనుగ్రహాన్ని వేరే వాళ్ళకు అప్పగించాము. వారు దానిని తిరస్కరించేవారు కారు.

اُولٰٓئِكَ الَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ وَالْحُكْمَ
وَالنُّبُوَّةَ ج فَاِنْ يَّكْفُرْ بِهَا هٰٓؤُلَآءِ فَقَدْ وَكَّلْنَا بِهَا
قَوْمًا لَّيْسُوْا بِهَا بِكٰفِرِيْنَ ﴿89﴾

اُولٰٓئِكَ الَّذِيْنَ هَدَى اللّٰهُ فَبِهُدٰىهُمُ اقْتَدِهْ ؕ قُلْ
لَّآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ اَجْرًا ؕ اِنْ هُوَ اِلَّا ذِكْرٰى
لِلْعٰلَمِيْنَ ﴿90﴾ ع 10 8 16

وَمَا قَدَرُوا اللّٰهَ حَقَّ قَدْرِهٖٓ اِذْ قَالُوْا مَآ اَنْزَلَ اللّٰهُ
عَلٰى بَشَرٍ مِّنْ شَيْءٍ ؕ قُلْ مَنْ اَنْزَلَ الْكِتٰبَ
الَّذِيْ جَآءَ بِهٖ مُوْسٰى نُوْرًا وَّهُدًى لِّلنَّاسِ
تَجْعَلُوْنَهٗ قَرَاطِيْسَ تُبْدُوْنَهَا وَتُخْفُوْنَ كَثِيْرًا ۚ
وَعُلِّمْتُمْ مَّا لَمْ تَعْلَمُوْٓا اَنْتُمْ وَلَآ اٰبَآؤُكُمْ ؕ
قُلِ اللّٰهُ ۙ ثُمَّ ذَرْهُمْ فِيْ خَوْضِهِمْ يَلْعَبُوْنَ ﴿91﴾

وَهٰذَا كِتٰبٌ اَنْزَلْنٰهُ مُبٰرَكٌ مُّصَدِّقُ الَّذِيْ بَيْنَ
يَدَيْهِ وَلِتُنْذِرَ اُمَّ الْقُرٰى وَمَنْ حَوْلَهَا ؕ
وَالَّذِيْنَ يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ يُؤْمِنُوْنَ بِهٖ وَهُمْ
عَلٰى صَلَاتِهِمْ يُحَافِظُوْنَ ﴿92﴾

(90) వారే అల్లాహ్ తరఫు నుండి మార్గదర్శకత్వం పొందినవారు. వారి మార్గాన్నే నీవు అనుసరించు. ఇలా అను : "నేను దీనికి బదులుగా ఏ ప్రతిఫలాన్నీ మీ నుండి ఆశించటం లేదు. సర్వ ప్రపంచ ప్రజలకు ఇది ఒక హితబోధ మాత్రమే." (91) వాళ్ళు అల్లాహ్‌ను ఎలా గుర్తించాలో అలా గుర్తించలేదు. ఇంకా ఇలా అన్నారు : "అల్లాహ్ ఏ మనిషిపైనా దేనినీ అవతరింపచెయ్యలేదు" వారిని అడుగు : "అయితే మూసా తెచ్చిన గ్రంథం – అది సమస్త మానవజాతికి వెలుగు, మానవుల కొరకు మార్గదర్శకత్వం, దానిని మీరు ముక్కలుగా చేసి ఉంచుతారు, కొంతభాగాన్ని చూపిస్తారు, అధిక భాగాన్ని దాచి ఉంచుతారు, దాని ద్వారా మీకూ, మీ తాత ముత్తాతలకూ లేని జ్ఞానాన్ని మీకు ప్రసాదించటం జరిగింది, ఇలా అను, "అల్లాహ్" మాత్రమే అవతరింపజేశాడు. ఆ తరువాత వారిని తమ వ్యర్థ విషయాలలో ఆడుకోవటానికి వదలివెయ్యండి.

(92) ఇది కూడా మేము అవతరింపజేసిన గ్రంథం. ఇది లెక్కలేని శుభాలు కలది. తనకు పూర్వం వచ్చిన వాటిని ధ్రువీకరిస్తుంది. దాని ద్వారా నీవు ముఖ్య పట్టణాన్ని, దాని చుట్టుపట్లా ఉండేవారినీ హెచ్చరించాలని. పరలోకాన్ని విశ్వసించేవారు ఈ గ్రంథాన్ని విశ్వసిస్తారు. వారు తమ నమాజులను భక్తిశ్రద్ధలతో నిర్వర్తిస్తారు.

74 – 94 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో కేవలం అల్లాహ్ దాస్యం చేయడమే సత్యమని, విగ్రహారాధన చేయడం తప్పని, పాపమని బోధించడం జరిగింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో ఇబ్రాహీమ్ (అ)ని తిరస్కారులు, విగ్రహారాధకులు మరియు క్రైస్తవులూ, యూదులు తమ నాయకుడిగా నమ్మేవారని, ఇబ్రాహీమ్ (అ) తన జీవితమంతా కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలని, విగ్రహారాధన చేయరాదని, ఎందుకంటే రాళ్ళు ప్రాణం లేనివి, ఎలాంటి శక్తి లేనివి అని బోధించేవారని వివరించబడింది. ఇంకా అల్లాహ్‌తఆలా ప్రవక్త (స)ని ఇబ్రాహీమ్ పద్ధతిని అనుసరించమని

https://teluguislam.net/quran/

وَمَنۡ اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا اَوۡ قَالَ
اُوۡحِىَ اِلَىَّ وَلَمۡ يُوۡحَ اِلَيۡهِ شَىۡءٌ وَّمَنۡ قَالَ
سَاُنۡزِلُ مِثۡلَ مَاۤ اَنۡزَلَ اللّٰهُ‌ؕ وَلَوۡ تَرٰٓى اِذِ
الظّٰلِمُوۡنَ فِىۡ غَمَرٰتِ الۡمَوۡتِ وَالۡمَلٰۤـئِكَةُ بَاسِطُوۡۤا
اَيۡدِيۡهِمۡ‌ۚ اَخۡرِجُوۡۤا اَنۡفُسَكُمُ‌ؕ اَلۡيَوۡمَ تُجۡزَوۡنَ
عَذَابَ الۡهُوۡنِ بِمَا كُنۡتُمۡ تَقُوۡلُوۡنَ عَلَى اللّٰهِ غَيۡرَ
الۡحَـقِّ وَكُنۡتُمۡ عَنۡ اٰيٰتِهٖ تَسۡتَكۡبِرُوۡنَ ﴿93﴾

وَلَقَدۡ جِئۡتُمُوۡنَا فُرَادٰى كَمَا خَلَقۡنٰكُمۡ اَوَّلَ
مَرَّةٍ وَّتَرَكۡتُمۡ مَّا خَوَّلۡنٰكُمۡ وَرَآءَ ظُهُوۡرِكُمۡ‌ۚ
وَمَا نَرٰى مَعَكُمۡ شُفَعَآءَكُمُ الَّذِيۡنَ زَعَمۡتُمۡ
اَنَّهُمۡ فِيۡكُمۡ شُرَكٰٓؤُا‌ ؕ لَقَدْ تَّقَطَّعَ بَيۡنَكُمۡ
وَضَلَّ عَنۡكُمۡ مَّا كُنۡتُمۡ تَزۡعُمُوۡنَ ﴿94﴾ ع 11 4 17

(93) అల్లాహ్‌పై అబద్ధపు అపనిందలు వేసేవాడికంటే, అతనిపై ఎలాంటి వహీ అవతరించనప్పటికీ "నాపై వహీ అవతరించింది" అని చెప్పేవాడికంటే లేదా అల్లాహ్ అవతరింప చేసినటువంటి వాటిని "నేను అవతరింపచేస్తాను" అని పలికేవాడికంటే మించిన పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు? ఈ దుర్మార్గులు మరణావస్థలో మునిగి ఉండగా, దైవదూతలు తమ హస్తాలను చాచి "బయటకు తీయండి మీ ప్రాణాలను, అల్లాహ్‌పై అభాండాలను మోపి ఆయన ఆయతుల పట్ల తిరస్కార భావం ప్రదర్శించినందుకు ఫలితంగా ఈనాడు మీకు అవమానకరమైన శిక్ష పడుతుంది" అని అంటూ ఉండగా నీవు చూస్తే ఎంత బాగుంటుంది! (94) "మేము మొదట మిమ్మల్ని ఒంటరిగా సృష్టించినట్లే ఇప్పుడు మీరు ఒంటరిగా మాముందు హాజరయ్యారు. మేము ఇహలోకంలో మీకు ప్రసాదించినదంతా, మీరు అక్కడే విడిచిపెట్టి వచ్చారు. మీ వెంట మీ కార్యాలు ఫలించడంలో పాత్ర ఉందని మీరు భావించిన మీ సిఫారసు దారులను మేము చూడటం లేదు. ఇప్పుడు మీ మధ్య సంబంధాలు అన్నీ తెగిపోయాయి. ఎవరిని గురించి మీరు ఆలోచించేవారో వారందరూ మిమ్మల్ని మరచిపోయారు."

ఆదేశించాడు. అంటే కేవలం అల్లాహ్‌నే ప్రార్థించాలి, ఇంకా ప్రజలను దేవుని దాస్యం వైపునకు ఆహ్వానించాలి. విగ్రహారాధన నుండి ప్రజలను వారించాలి. ఎందుకంటే రాళ్ళు ప్రాణం లేనివి.

74 – 81 వాక్యాల వ్యాఖ్యానం : దేవుని ఏకత్వం యొక్క ముఖ్య ఉద్దేశం ఇబ్రాహీం (అ)కు తెలియజేయబడింది. ఇంకా ఇతర ప్రవక్తలందరూ ఈ సందేశాన్ని మరియు ఈ విధానాన్నే అనుసరించారు. ఇబ్రాహీమ్ (అ) ఎలాంటి అజ్ఞానాంధకార కాలంలో, ఎలాంటి ప్రదేశంలో పంపబడ్డారంటే అక్కడి బాబిల్, నేన్వాల గొప్ప జాతులు గ్రహాలను పూజిస్తూ ఉండేవారు. ఇంకా ఉవర్ నగరంలో సూర్యచంద్రాదుల మరియు ఇతర గ్రహాల మందిరాలు ఉండేవి. అక్కడ ఉదయం, సాయంత్రం ప్రజలు పూజలు చేసేవారు. కాని ఇబ్రాహీమ్ (అ)ను, అల్లాహ్ (త) అల్లాహ్ దాస్యాన్ని గుర్తించే, గ్రహించే భాగ్యం ప్రసాదించాడు. అల్లాహ్ (త) ఆయనకు ఎలాంటి కాంతి మరియు ఎలాంటి వెలుగు

https://teluguislam.net/quran/

ప్రసాదించాడంటే అజ్ఞానాంధకారాల తెరలు ఆయనకు తమ గుప్పిట్లో ఉంచలేకపోయాయి. ఈ వాస్తవాన్ని అతను గ్రహించిన వెంటనే సన్మార్గం ఏదో, వక్రమార్గం ఏదో అతనికి తెలిసిపోయింది. ఖుర్ఆన్ అతన్ని గురించి చాలా చక్కని పంథాలో వివరించి మనకు బోధించింది. సాయంత్రం అవగానే నక్షత్రం ప్రకాశవంతమైన కాంతితో ఉదయించింది. ఇబ్రాహీమ్ (అ) తన జాతి నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రకాశిస్తూన్న నక్షత్రం నా ప్రభువు అన్నారు. ఎందుకంటే దాని విగ్రహాన్నే ప్రజలు పూజించేవారు. కొంత సమయం తరువాత అది అస్తమించింది. ఇబ్రాహీమ్ ఇలా అన్నాడు, "అస్తమించేవాడు నా ప్రభువు కాడు. ఒక క్రమశిక్షణకు లోబడి ఉన్నా వారు దాసులే. ఆరాధ్యులు కాలేరు. ఆ తరువాత చంద్రుడు ఉదయించాడు. వెంటనే ఇబ్రాహీమ్ (అ) "ఇది నా ప్రభువు" అన్నారు. ఎందుకంటే అతని జాతివారు చంద్రుణ్ణి పూజించేవారు.

కాని చంద్రుడు కూడా కొంతసేపటికి అస్తమించాడు. అప్పుడు ఇబ్రాహీమ్ "అస్తమించేవాడు నా ప్రభువు కాలేడు" అని అన్నాడు. రాత్రి గడిచిపోయింది. ప్రకాశవంతమైన వెలుగుతో సూర్యుడు ఉదయించాడు. ఇబ్రాహీమ్ (అ) "అదిగో, అదే నా ప్రభువు. ఎందుకంటే అది అన్నిటికంటే పెద్దది." చూస్తూ చూస్తూ తలపైకి వచ్చాడు. ఆ తరువాత క్రమక్రమంగా అస్తమించాడు. అప్పుడు ఇబ్రాహీమ్ "వీరిలో ఎవరూ నా ప్రభువు కాలేరు" అని అన్నారు. ఎందుకంటే ఇవి తమ స్థితిని చూపించి తాము ఏ అధికారము లేనివారమని, నిస్సహాయులమని, పాలకులం కామని, పాలితులమని మాపై ఒక శక్తి ఉందని ఆయనే తన ఆజ్ఞలకు, విధానాలకు బద్ధులుగా చేసాడని తెలుపుతున్నాయి. అన్నిటికంటే ఉన్నతుడైన, అన్నిటినీ సృష్టించినవాణ్ణే నేను ఆరాధిస్తాను. నా మార్గం సాటి కల్పించేవారి మార్గం కాదు" అని అన్నారు ఇబ్రాహీం (అ). తన జాతివారు ఆయనతో వాదోపవాదాలకు దిగితే ఆయన ఇలా అన్నారు, "మీరు కల్పించుకున్న ఆరాధ్యుల నుండి నన్ను భయపెట్టకండి, చూడండి, మనం రెండు వర్గాలుగా ఉన్నాం. ఒకటి నేను, ఆ విగ్రహాలను నమ్మను. వాటిని నమ్మేందుకు ఎలాంటి ఆధారంగాని, సూచన గాని లేదు. రెండోది మీరు. వాటన్నింటినీ ప్రార్థిస్తారు. పూజిస్తారు. దీనికి ఎలాంటి ఆధారము లేదు. మీరే చెప్పండి. రెండు వర్గాలలో ఎవరికి శాంతి ప్రాప్తమవుతుంది. వాస్తవమేమిటంటే ఎవరు ఆరాధ్యుడనటానికి ఆధారాలున్నాయో అతన్నే ఆరాధించాలి. ఈ మూలాన్నే అల్లాహ్ (త) ఇబ్రాహీమ్ మనసులో వికశింపజేశాడు. ఇదే ప్రధానమైన ధృవీకరణ. దీని ద్వారానే అల్లాహ్ దాస్యానికి మార్గాలన్నీ సుగమం అయ్యాయి.

88 – 90 ఆయత్‌ల వ్యాఖ్యానం :

ఇబ్రాహీమ్ (అ) మరియు అతని వంశానికి చెందిన ప్రముఖ వ్యక్తుల గురించి పేర్కొనడం జరిగింది. వారు సత్యమార్గాన్ని అవలంబించారు. అల్లాహ్ (త) వారిని గ్రంథం, మరియు దైవదౌత్యం ద్వారా గౌరవస్థానానికి ఎంచుకున్నాడు. ఓ ముహమ్మద్! తమరు కూడా వారి అడుగుజాడలనే అనుసరించండి. త్వరలోనే అల్లాహ్ సత్యవంతులైన విశ్వాసుల్ని సృష్టిస్తాడు. వారు ఆయన మార్గం యొక్క అనుసరణ, రక్షణ బాధ్యతలు తమపై వేసుకుంటారు. తిరస్కరించే చోటే సత్యం వ్యాపిస్తుంది. అయితే కొన్ని రోజుల్లోనే ముహాజిరీన్ల మరియు అన్సార్ల తెగలు చోటు చేసుకున్నాయి. వాళ్ళు అల్లాహ్ మార్గం యొక్క రక్షణా బాధ్యతలు తమపై వేసుకున్నారు.

91, 92 వాక్యాల వ్యాఖ్యానం :

ఈ ఆయత్‌లలో వహీ గురించి, గ్రంథం గురించి ఆశ్చర్యంగా మాట్లాడేవారిని ఇంకా అల్లాహ్ దేన్ని కూడా ఏ మానవునిపై అవతరింపజేయలేదని అనేవారిని ఖండించడం జరిగింది. ఈ విధంగా ప్రవక్త (స)పై అవతరించబడిన వహీని తిరస్కరించేవారు రెండు వర్గాలుగా ఉన్నారు. మొదటి వర్గం గ్రంథ ప్రజలైన యూద పండితులది. వీరు "వహీ" అవతరణ గురించి తిరస్కార భావం కలిగి ఉండేవారు కారు. కాని, పక్షపాతం, ఈర్ష్య, మనోకాంక్షలకు

| | |
|---|---|
| (95) నిస్సందేహంగా అల్లాహ్ విత్తనాన్నీ, టెంకనూ చీల్చేవాడు. సజీవమైన దానిని నిర్జీవమైన దానినుండి తీస్తాడు. ఇంకా నిర్జీవమైన దానిని సజీవమైన దానినుండి బయటికి తీసేవాడూ ఆయనే. వీటన్నింటినీ చేసేవాడు ఆయనే. అలాంటప్పుడు మీరు మార్గం తప్పి ఎటు పోతున్నారు? | اِنَّ اللّٰهَ فَالِقُ الْحَبِّ وَالنَّوٰى ؕ يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَمُخْرِجُ الْمَيِّتِ مِنَ الْحَيِّ ؕ ذٰلِكُمُ اللّٰهُ فَاَنّٰى تُؤْفَكُوْنَ ﴿95﴾ |

దాస్యం వల్ల ఖుర్‌ఆన్ గ్రంథం అవతరణపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసేవారు. ఇంకా దైవగ్రంథం ఈవిధంగా అవతరించడం జరుగదు అని అనేవారు. ఎందుకంటే వీరే విద్యావంతులుగా, జ్ఞాన సంపన్నులుగా, పండితులుగా చెలామణి అయ్యేవారు. అందువల్ల విగ్రహారాధకులు కూడా వీరి మాటల వల్ల ఇదే సత్యమని విశ్రవీగేవారు. రెండవ వర్గం దైవదౌత్యాన్ని, వహీను తిరస్కరించేవారిది. అయితే ఇక్కడ మొదట గ్రంథ ప్రజల పండితులకు ఒకవేళ అల్లాహ్ తన గ్రంథాన్ని అవతరింపజేయడు అని అనుకుంటే మూసా (అ)పై తౌరాత్‌ను ఎవరు అవతరింపజేసారు? వాటిని మీరు కాగితాల్లో వ్రాస్తుండేవారు. మరియు వాటిని మీరు ప్రజలకు చూపించేవారు. కాని వాటి ఆదేశాలను మనోకాంక్షల వల్ల దాచేవారని సమాధానం ఇవ్వబడింది.

అల్లాహ్ ఇంకా ఇలా అన్నాడు : "అవతరించబడిన గ్రంథం మక్కా మరియు దాని చుట్టుప్రక్కల ప్రాంతాల వారిని దుష్కార్యాల నుండి నిరోధిస్తుంది. సత్కార్యాల వైపునకు ఆహ్వానిస్తుంది."

ఇంకా తన ప్రచారం వల్ల ఎటువంటి సమూహాన్ని తయారు చేసిందంటే ఆ సమూహం దైవప్రార్థనలో ఆసక్తిగా ఉంటుంది. ఇలాంటి గ్రంథం అవతరించబడిన ఒక వ్యక్తి అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించే అవకాశం ఉందా? ఇది సాధ్యమా ఎంతకీ సాధ్యం కాదు. దీనికన్నా మించిన పాపకార్యం లేదు. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్)

93వ వాక్యం వ్యాఖ్యానం :

దుర్మార్గుడు అంటే దుర్మార్గంచేసే ప్రతివాడు అని అర్థం. వారిలో దైవగ్రంథాన్ని తిరస్కరించేవాడూ, తాను ప్రవక్తనని అర్థం పలికేవాడూ అందరూ ఉన్నారు. మరణావస్థ అంటే మరణ వేధింపులు, దైవదూతలు తమ చేతులు చాచి అంటే ఆత్మను బయటకు తీయటానికి "అల్‌యౌమ్" అంటే ఆత్మను శరీరం నుండి వేరుచేసే రోజు మరియు ఇదే శిక్షకూ ప్రారంభదినం; అంటే సమాధి నుండి శిక్ష ప్రారంభమవుతుంది. దీనివల్ల సమాధి శిక్ష సత్యం అని నిర్ధారణ అవుతుంది.

అలా కాకపోతే చేతులు చాచి ఆత్మను పైకి తీసే ఆజ్ఞ ఇవ్వటంతో పాటు ఈనాడు మీకు అవమానకరమైన శిక్ష ఇవ్వబడుతుందని అనటంలో అర్థం లేదు. అయితే సమాధి అంటే బర్జఖ్ జీవితం అని అర్థం. ప్రాపంచిక జీవితం తరువాత, పరలోక జీవితానికి ముందు ఇది ఒక మధ్యస్థ జీవితం. దీని వ్యవధి మానవుని మరణం నుండి తీర్పుదినం సంభవించే వరకు ఉంటుంది. దీన్ని బర్‌జఖీ జీవితం అంటారు. అతన్ని క్రూరమృగాలు తినివేసినా శవం సముద్రం పాలైనా, లేదా అతన్ని కాల్చి బూడిద చేసివేసినా, లేదా సమాధిలో పాతిపెట్టినా, అది బర్‌జఖీ జీవితం అనబడుతుంది. అందులో శిక్షించేశక్తి అల్లాహ్‌కు ఉంది. అల్లాహ్‌పై అసత్యాలు పలికినా, దైవగ్రంథాల పట్ల, ప్రవక్తల పట్ల తిరస్కార భావం కలిగి ఉన్నా, ఇంకా దైవదౌత్యం నాకు లభించిందని అసత్యాలు పలికినా, ఇదేవిధంగా దైవదౌత్యాన్ని, దైవవాణిని తిరస్కరించటం కూడా ఈ రెండు సందర్భాలలోనూ అవమానకరంగా నీచంగా శిక్షించబడును. (అహ్‌సనుల్ బయాన్)

فَالِقُ الۡاِصۡبَاحِۚ وَجَعَلَ الَّيۡلَ سَكَنًا
وَّالشَّمۡسَ وَالۡقَمَرَ حُسۡبَانًاؕ ذٰلِكَ تَقۡدِيۡرُ
الۡعَزِيۡزِ الۡعَلِيۡمِ ﴿96﴾
وَهُوَ الَّذِىۡ جَعَلَ لَـكُمُ النُّجُوۡمَ لِتَهۡتَدُوۡا بِهَا فِىۡ
ظُلُمٰتِ الۡبَرِّ وَالۡبَحۡرِؕ قَدۡ فَصَّلۡنَا الۡاٰيٰتِ لِقَوۡمٍ
يَّعۡلَمُوۡنَ ﴿97﴾
وَهُوَ الَّذِىۡۤ اَنۡشَاَكُمۡ مِّنۡ نَّفۡسٍ وَّاحِدَةٍ فَمُسۡتَقَرٌّ
وَّمُسۡتَوۡدَعٌؕ قَدۡ فَصَّلۡنَا الۡاٰيٰتِ لِقَوۡمٍ
يَّفۡقَهُوۡنَ ﴿98﴾
وَهُوَ الَّذِىۡۤ اَنۡزَلَ مِنَ السَّمَآءِ مَآءًۚ فَاَخۡرَجۡنَا بِهٖ
نَبَاتَ كُلِّ شَىۡءٍ فَاَخۡرَجۡنَا مِنۡهُ خَضِرًا نُّخۡرِجُ
مِنۡهُ حَبًّا مُّتَرَاكِبًاۚ وَمِنَ النَّخۡلِ مِنۡ طَلۡعِهَا
قِنۡوَانٌ دَانِيَةٌ وَّجَنّٰتٍ مِّنۡ اَعۡنَابٍ وَّالزَّيۡتُوۡنَ
وَالرُّمَّانَ مُشۡتَبِهًا وَّغَيۡرَ مُتَشَابِهٍؕ اُنۡظُرُوۡۤا اِلٰى
ثَمَرِهٖۤ اِذَاۤ اَثۡمَرَ وَيَنۡعِهٖؕ اِنَّ فِىۡ ذٰلِكُمۡ لَاٰيٰتٍ
لِّقَوۡمٍ يُّؤۡمِنُوۡنَ ﴿99﴾
وَجَعَلُوۡا لِلّٰهِ شُرَكَآءَ الۡجِنَّ وَخَلَقَهُمۡ وَخَرَقُوۡا لَهٗ
بَنِيۡنَ وَبَنٰتٍۢ بِغَيۡرِ عِلۡمٍؕ سُبۡحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا
يَصِفُوۡنَ ﴿100﴾ع 12 6 18

(96) ఉదయం వెలుగును వెలికి తీసేవాడూ ఆయనే. ఆయనే రాత్రిని విశ్రాంతి సమయంగా చేశాడు. ఆయనే సూర్యచంద్రుల కాలాలను నిర్ణయించాడు. ఇవన్నీ ఆ అనంత శక్తిమంతుడు, మహాజ్ఞాని చేసిన నిర్ణయాలే. (97) ఆయనే మీ కొరకు నక్షత్రాలను భూమి మరియు సముద్రాల చీకట్లలో మార్గాన్ని తెలుసుకునే సాధనంగా చేశాడు. మేము జ్ఞానం గలవారి కొరకు మా సూచనలను విశదీకరించాము. (98) ఆయనే మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించాడు. ప్రతి ఒక్కరికీ ఒక నివాస స్థలం ఉంది. ఒక చేర్చే స్థలం ఉంది. తెలివిగల వారి కొరకు మేము ఈ సూచనలను విశదీకరించాము. (99) ఆయనే ఆకాశం నుండి వర్షాన్ని కురిపించాడు. దాని ద్వారా మేము సకల వృక్ష జాతులను ఉద్భవింప జేశాము. ఇంకా పచ్చని పొలాలనూ చెట్లనూ సృష్టించాము. వాటినుండి ఒకదానిపై ఒకటి వత్తుగా పెరిగిన గింజలను పండించాము. ఖర్జూరపు పువ్వుల నుండి బరువుతో వంగిన పండ్ల గుత్తులను సృజించాము. ఇంకా ద్రాక్ష, జైతూను, దానిమ్మ తోటలను సృష్టించాము. వాటి పండ్లు ఒకదానికొకటి పోలివున్నప్పటికీ వాటి ప్రత్యేకతలు వేర్వేరుగా ఉంటాయి. అది పంటకు వచ్చినప్పుడు, వాటికి పండ్లు కాయటం, అవి పండటం – దీనిని మీరు కొంచెం గమనించండి. విశ్వసించే వారికొరకు వీటిలో అనేక సూచనలు ఉన్నాయి.

(100) ప్రజలు జిన్నాతులను అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పించారు. వాస్తవానికి ఆయన వాటి సృష్టికర్త. జ్ఞానం లేకపోయినా వారు ఆయనకు కొడుకులను, కూతుళ్లను కల్పించారు. అయితే ఆయన అత్యంత పరిశుద్ధుడు, వారి కల్పితాలకు అతీతుడు.

(101) ఆయనే ఆకాశాలను, భూమినీ ప్రభవింపజేసినవాడు. ఆయనకు ఒక భార్య అంటూ లేనప్పుడు కొడుకు ఎలా ఉంటాడు? ఆయన ప్రతి వస్తువును పుట్టించాడు. ఆయనకు ప్రతి విషయాన్ని గురించీ తెలుసు. (102) ఆయనే అల్లాహ్. మీ ప్రభువు. ఆయన తప్ప ఇంకొక ఆరాధ్యుడు లేడు. ఆయన ప్రతి వస్తువుకూ సృష్టికర్త. కనుక మీరు ఆయననే పూజించండి. ఆయన ప్రతిదానికీ సంరక్షకుడు. (103) చూపులు ఆయన్ని అందుకోలేవు. ఆయన చూపులను అందుకుంటాడు. ఆయన సూక్ష్మదృష్టిగల సర్వజ్ఞాని. (104) మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుండి వివేచనా కాంతులు రానే వచ్చాయి. తన దృష్టిని వినియోగించుకునే వ్యక్తి తనకు తానే మేలు చేసుకుంటాడు. కాని గ్రుడ్డిగా వ్యవహరించే వ్యక్తి తనను తానే నష్టపరచుకుంటాడు. నేను మాత్రం మీపై రక్షకుణ్ని కాను. (105) ఈ విధంగా మేము మా ఆయతులను విభిన్నరీతులలో వివరిస్తూ ఉంటాము. ఎందుకంటే, ప్రజలు, “నీవు నేర్చుకుని వచ్చావు” అని అనాలని, ఇంకా విజ్ఞులైన వారికి సత్యాన్ని విశదపరచాలని. (106) ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరఫు నుండి నీపై అవతరించబడిన ‘వహీ’ని అనుసరిస్తూ ఉండు. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఇంకా అల్లాహ్‌కు సాటి కల్పించేవారికి దూరంగా ఉండు. (107) అల్లాహ్ తలచుకుంటే వారు సాటి కల్పించేవారు కాదు. మేము నిన్ను వారిపై రక్షకునిగా నియమించనూ లేదు, వారికి నీవు బాధ్యుడవూ కావు. (108) (ఓ ముస్లిములారా!) అల్లాహ్‌ను కాదని వారు వేడుకునే ఇతరులను దూషించకండి. ఎందుకంటే, వారు శత్రుత్వం వల్ల, అజ్ఞానం వల్ల అల్లాహ్‌ను దూషిస్తారు. ఈ విధంగా మేము ప్రతి జాతి వారికి వారు చేసే పనులు ఆకర్షణీయంగా చేశాము. తరువాత వారు తమ ప్రభువు వైపునకే మరలి రావలసి ఉంది. అప్పుడు ఆయన వారు ఏమి చేస్తూ ఉండేవారో వారికి తెలుపుతాడు.

بَدِيْعُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ اَنّٰى يَكُوْنُ لَهٗ وَلَدٌ
وَّلَمْ تَكُنْ لَّهٗ صَاحِبَةٌ ؕ وَخَلَقَ كُلَّ شَیْءٍ ۚ
وَهُوَ بِكُلِّ شَیْءٍ عَلِيْمٌ ﴿101﴾
ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ ۚ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ۚ خَالِقُ كُلِّ
شَیْءٍ فَاعْبُدُوْهُ ۚ وَهُوَ عَلٰى كُلِّ شَیْءٍ وَّكِيْلٌ ﴿102﴾
لَا تُدْرِكُهُ الْاَبْصَارُ ؗ وَهُوَ يُدْرِكُ الْاَبْصَارَ ۚ
وَهُوَ اللَّطِيْفُ الْخَبِيْرُ ﴿103﴾
قَدْ جَآءَكُمْ بَصَآئِرُ مِنْ رَّبِّكُمْ ۚ فَمَنْ اَبْصَرَ
فَلِنَفْسِهٖ ۚ وَمَنْ عَمِیَ فَعَلَيْهَا ؕ وَمَاۤ اَنَا عَلَيْكُمْ
بِحَفِيْظٍ ﴿104﴾
وَكَذٰلِكَ نُصَرِّفُ الْاٰيٰتِ وَلِيَقُوْلُوْا دَرَسْتَ
وَلِنُبَيِّنَهٗ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿105﴾
اِتَّبِعْ مَاۤ اُوْحِیَ اِلَيْكَ مِنْ رَّبِّكَ ۚ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ۚ
وَاَعْرِضْ عَنِ الْمُشْرِكِيْنَ ﴿106﴾
وَلَوْ شَآءَ اللّٰهُ مَاۤ اَشْرَكُوْا ؕ وَمَا جَعَلْنٰكَ عَلَيْهِمْ
حَفِيْظًا ۚ وَمَاۤ اَنْتَ عَلَيْهِمْ بِوَكِيْلٍ ﴿107﴾
وَلَا تَسُبُّوا الَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
فَيَسُبُّوا اللّٰهَ عَدْوًۢا بِغَيْرِ عِلْمٍ ؕ كَذٰلِكَ زَيَّنَّا
لِكُلِّ اُمَّةٍ عَمَلَهُمْ ۪ ثُمَّ اِلٰى رَبِّهِمْ مَّرْجِعُهُمْ
فَيُنَبِّئُهُمْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿108﴾

| | |
|---|---|
| (109) వీరు ఎల్లప్పుడూ అల్లాహ్‌పై ప్రమాణాలు చేస్తూ ఇలా అంటుంటారు : "మా ముందుకు ఏదైనా మహిమ తీసుకువస్తే, మేము దానిని తప్పక విశ్వసిస్తాము." ఇలా చెప్పు : "మహిమలు అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయి" ఒకవేళ మహిమలు చూపినా, వారు విశ్వసించేవారు కారు అని నీకు ఎలా బోధపరచాలి? (110) మొదటిసారి వారు దానిని విశ్వసించని విధంగా మేము వారి హృదయాలను, వారి చూపులను మళ్ళిస్తున్నాము, మేము వారిని తలబిరుసుతనంలోనే తిరిగేలా వదలివేస్తున్నాము. | وَاَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ جَآءَتْهُمْ اٰيَةٌ<br>لَّيُؤْمِنُنَّ بِهَا ؕ قُلْ اِنَّمَا الْاٰيٰتُ عِنْدَ اللّٰهِ وَمَا<br>يُشْعِرُكُمْ ۙ اَنَّهَاۤ اِذَا جَآءَتْ لَا يُؤْمِنُوْنَ ﴿109﴾<br>وَنُقَلِّبُ اَفْـِٕدَتَهُمْ وَاَبْصَارَهُمْ كَمَا لَمْ يُؤْمِنُوْا<br>بِهٖۤ اَوَّلَ مَرَّةٍ وَّنَذَرُهُمْ فِيْ طُغْيَانِهِمْ<br>يَعْمَهُوْنَ ۠ ﴿110﴾ 13 ع 10 19 |

95 – 110 వాక్యాల వ్యాఖ్యానం :వెనుకటి ఆయత్‌లలో ఏకత్వంతో పాటు దైవదౌత్యం గురించి కూడా వివరించబడింది. ఇప్పుడు, ఈ ఆయత్‌లలో మన సృష్టికర్త ఉన్నాడనీ అతను సర్వజ్ఞాని అనీ, మరియు ఆయన మహాశక్తిమంతుడనీ, మహా వివేకవంతుడనీ తెలియజేయబడింది. ఇంకా ప్రవక్త ద్వారా మానవులకు అల్లాహ్ గురించి, ఆయన గుణగణాలను గురించి తెలియజేయడం జరిగింది. అందువల్ల ప్రవక్తను అనుసరించటం తప్పనిసరి. ప్రవక్తను తిరస్కరించినవారు ఎన్నటికీ అల్లాహ్ గురించి తెలుసుకోలేరు. అల్లాహ్ వరకు చేరనూ లేరు.

95 – 99 వాక్యాల వ్యాఖ్యానం : వహీని తిరస్కరించేవారి తిరస్కారాన్నీ, దానికి సరైన సమాధానాన్ని పేర్కొంటూ 91వ ఆయత్‌లో వారు వాస్తవ ప్రభువు విలువను ఎలా తెలుసుకోవాలో అలా తెలుసుకోలేదని, అల్లాహ్ గురించీ, ఆయన గుణాలను గురించీ, వారికి తెలిసి ఉంటే వారు ఇలా ఎన్నడూ ఆలోచించేవారు కారని చెప్పబడింది. ఇక్కడ సంక్షిప్తంగా సమాధానం ఇవ్వబడింది. దీని వ్యాఖ్యానం కూడా ఇవ్వబడింది. వాస్తవ ప్రభువు ఎంత గొప్పవాడంటే ఆయన మీ జీవితానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసాడు. విశ్వంలోని ఏ వస్తువూ అతను సృష్టించకుండా లేదు. మన శరీరానికి పెరుగుదలకూ కావలసిన అన్ని ఏర్పాట్లు చేసాడు.

ఇన్ని చేసిన ఆయన, మన ఆత్మ గురించి, రుజుమార్గం గురించి ఏర్పాట్లు చేయకపోతే మనం అభాగ్యులుగా ఉండేవారం. ఆత్మకు మార్గదర్శకత్వం, దాని అభివృద్ధికి దైవవాణి అవతరింపజేయడం ద్వారా ఏర్పాట్లు చేసాడు. ఒకవేళ మీరు ఏ దైవవాణినీ అల్లాహ్ అవతరింపజేయలేదని అంటున్నారంటే నిస్సందేహంగా మీరు అల్లాహ్ గుణాలనూ, ఆయన చేసే కార్యాలను తెలుసుకోవడానికీ, అర్థం చేసుకోవడానికీ ప్రయత్నం చేయలేదు. ఆపై దాన్ని చిన్నచూపు చూసారు. దీన్ని గురించి విశ్వంలోని ప్రతి వస్తువూ సాక్ష్యం ఇస్తుంది. ఆయన చచ్చిన భూమికి జీవం పోస్తాడు. మరి మీ ఆత్మ చావును జీవితంగా మార్చలేడా? ఆకాశం నుండి వర్షం పడుతుంది, పొలాలు పచ్చగా మార్తాయి. దీనిపై మీరు ఏనాడూ ఆశ్చర్యం వ్యక్తం చేయలేదు. కాని మానవ ఆత్మ కొరకు అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి, దైవవాణి అవతరిస్తుంది అనే దానిపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మీపై చాలా జాలివేస్తుంది. మీరు ఆలోచించి అల్లాహ్ కరుణాకటాక్షాలకు, అతని గొప్పతనానికి ఇవ్వవలసిన విలువ ఇవ్వలేకపోయారు.

100 – 102 వాక్యాల వ్యాఖ్యానం :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో ఒక వైపు వహీని తిరస్కరించేవారికి సమాధానం ఇవ్వబడింది. రెండవ వైపు ఈ విశ్వానికి కేవలం అల్లాహ్ మాత్రమే సృష్టికర్త అని నిరూపించడం జరిగింది.

ఇది ఖుర్‌ఆన్‌లో కనిపించే సామాన్య పద్ధతి. దైవ క్రమశిక్షణ ఉద్దేశం ఏమిటంటే మనం చూస్తున్నాం – ప్రకృతి మన పెరుగుదల, సౌలభ్యాల్లో నిమగ్నమయి ఉంది. దీన్నిబట్టి ఎవరో మన అవసరాలన్నీ పూర్తిగా గమనించి తెలుసుకున్నాడని, దాని అమలుకు ఒక పరిశ్రమనే తయారు చేసాడని తెలుస్తుంది, ఖుర్‌ఆన్ ఇలా అంటుంది – ఒకవేళ దేవుడు లేకపోతే ఈ విశ్వాన్ని స్థాపించి నడిపిస్తున్నదెవరు? ఇంకా ఏకత్వం గురించి కూడా దీనిద్వారానే రుజువు చేస్తున్నాడు. మీరు అల్లాహ్‌ను వదలి ఎవరిని ఆరాధ్యులుగా నిలబెట్టారో వారిలో ఎవరైనా ఈ విశ్వంలో దేన్నయినా తయారుచేసిన వారున్నారా?

100వ వాక్యంలో ముష్రికుల మూఢనమ్మకాలను ఖండించడం జరిగింది. ప్రజల్లో జిన్నులను గురించి అనేక విధాలుగా మూఢ విశ్వాసాలు ఉండేవి. ఇంకా జిన్నులు మానవులలో ఎవరిని కోరితే వారికి నష్టానికి గురిచేయగలరని, ఎవరిని కోరితే వారికి లాభం, శక్తి చేకూర్చగలరని భావించేవారు. ఇంకా పుణ్యాత్ములు అంటే దైవదూతలు అల్లాహ్ సంతానమని వారు విశ్వంలో తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించగలరని భావించేవారు.

107వ వాక్యం వ్యాఖ్యానం :

ఇక్కడ ప్రపంచంలో విభేదాలు, వివిధ ఆలోచనలు చేతలు తప్పకుండా ఉంటాయనే వాస్తవాన్ని తెలియజేయడం జరిగింది. మరియు మీరు మానవులందరినీ ఒకేవిధమైన ఆలోచన గలవారుగా చేయలేరని, అందువల్ల మీరు దేన్ని సత్యం అనుకుంటే దాని ప్రచారం చేయమని  ఆజ్ఞాపించబడింది. కాని అందరూ మీ మాట వినాలనే పట్టుపట్టకండి.

ఎవరికి అర్థం అయితే వారు నీ సందేశాన్ని స్వీకరిస్తారు. ఓ ప్రవక్తా! నీవు ప్రజలకు బాధ్యుడవు కావు. వారు చేసే ఏ పనికీ నీవు బాధ్యుడవు కావు. అలాగే మీలో ఎవరిపై కూడా ఇతరులను తప్పకుండా మంచిమార్గం వైపునకు తేవాలన్న బాధ్యతా లేదు. ఒకవేళ అల్లాహ్ తలచుకుంటే అందరినీ జంతువుల్లా ఒకేవిధంగా చేసివేస్తాడు. అందరూ తమ స్థితిలో సమానంగా ఉంటారు. కాని మీరు అలా చూడటం లేదు. ప్రతి మానవుడూ వేరు వేరు ఆలోచనలు కలిగి ఉన్నాడు. ప్రతి మానవుడూ తాను చేసిందే సరయినదిగా భావిస్తాడు – మీ దృష్టిలో అతను చేసింది ఎంత తప్పు అయినాసరే. అందువల్ల ఈ విషయంలో ఓర్పు వహించాలి, సహనం వహించాలి.

108వ వాక్యం వ్యాఖ్యానం :

ఈ వాక్యంలో – ఆ తరువాత ఎవరైతే విగ్రహారాధనలో పడి ఉన్నారో వారికి సత్యసందేశ ప్రచారం చేయమని అయితే వారిపట్ల చెడుగా ప్రవర్తించకూడదని, మంచిగా ప్రవర్తించాలని చెప్పబడింది. ఒకవేళ మీరు వారి విగ్రహాలను గురించి చెడుగా మాట్లాడితే, వారు కూడా అజ్ఞానం వల్ల  అల్లాహ్ గురించి చెడుగా మాట్లాడుతారు. ఫలితం ఏమిటంటే, మీరు వారిని తిడతారు. వారు మిమ్మల్ని తిడతారు. సత్యసందేశ ప్రచారం ఎంతమాత్రం జరుగదు, పరస్పరం తిట్టుకోవటం తప్ప.

وَلَوْ اَنَّنَا نَزَّلْنَاۤ اِلَيْهِمُ الْمَلٰٓئِكَةَ وَكَلَّمَهُمُ الْمَوْتٰى
وَحَشَرْنَا عَلَيْهِمْ كُلَّ شَىْءٍ قُبُلًا مَّا كَانُوْا
لِيُؤْمِنُوْۤا اِلَّاۤ اَنْ يَّشَآءَ اللّٰهُ وَلٰكِنَّ اَكْثَرَهُمْ
يَجْهَلُوْنَ ﴿111﴾

وَكَذٰلِكَ جَعَلْنَا لِكُلِّ نَبِىٍّ عَدُوًّا شَيٰطِيْنَ
الْاِنْسِ وَالْجِنِّ يُوْحِىْ بَعْضُهُمْ اِلٰى بَعْضٍ
زُخْرُفَ الْقَوْلِ غُرُوْرًا ؕ وَلَوْ شَآءَ رَبُّكَ مَا
فَعَلُوْهُ فَذَرْهُمْ وَمَا يَفْتَرُوْنَ ﴿112﴾

وَلِتَصْغٰۤى اِلَيْهِ اَفْـِٕدَةُ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ
وَلِيَرْضَوْهُ وَلِيَقْتَرِفُوْا مَا هُمْ مُّقْتَرِفُوْنَ ﴿113﴾

اَفَغَيْرَ اللّٰهِ اَبْتَغِىْ حَكَمًا وَّهُوَ الَّذِىْۤ اَنْزَلَ اِلَيْكُمُ
الْكِتٰبَ مُفَصَّلًا ؕ وَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ
يَعْلَمُوْنَ اَنَّهٗ مُنَزَّلٌ مِّنْ رَّبِّكَ بِالْحَقِّ فَلَا تَكُوْنَنَّ
مِنَ الْمُمْتَرِيْنَ ﴿114﴾

وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ صِدْقًا وَّعَدْلًا ؕ لَا مُبَدِّلَ
لِكَلِمٰتِهٖ ۚ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿115﴾

وَاِنْ تُطِعْ اَكْثَرَ مَنْ فِى الْاَرْضِ يُضِلُّوْكَ عَنْ
سَبِيْلِ اللّٰهِ ؕ اِنْ يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ وَاِنْ هُمْ اِلَّا
يَخْرُصُوْنَ ﴿116﴾

(111) ఒకవేళ మేము వారి వైపు దైవదూతలను అవతరింపజేసినా, శవాలు వారితో మాట్లాడినా, సమస్త వస్తువుల్ని వారిముందు ప్రోగుజేసి పెట్టినా కూడా వారు విశ్వసించేవారు కారు, అయితే అల్లాహ్ సంకల్పిస్తే తప్ప. కాని వారిలో చాలామంది అజ్ఞానపు మాటలు పలికేవారున్నారు. (112) ఇదేవిధంగా మేము ప్రతి ప్రవక్తకు మానవుల మరియు జిన్నాతుల నుండి షైతానులను శత్రువులుగా చేశాము. ప్రజలను మోసగించే ఉద్దేశ్యంతో వారు సంతోషకరమైన మాటలను పరస్పరం ప్రేరేపించుకుంటూ ఉంటారు. ఒకవేళ నీ ప్రభువు సంకల్పిస్తే, వారు ఎన్నటికీ అలా చెయ్యలేరు. కనుక వారిని వారి ప్రగల్భాలను వదలిపెట్టు. (113) ఎందుకంటే పరలోకాన్ని విశ్వసించని హృదయాలు ఆ వైపునకు మొగ్గు చూపాలని, వారు దాన్ని ఇష్టపడాలని, వారు తాము చేస్తున్న పాపాలను చేస్తూ పోవాలని.

(114) నేను అల్లాహ్‌ను కాదని తీర్పు చెప్పే ఇతరుల కోసం వెతకాలా? వాస్తవానికి ఆయన మీ వద్దకు వివరంగా ఉన్న గ్రంథాన్ని అవతరింప జేసినప్పటికీ మేము గ్రంథం ప్రసాదించినది వారికి తెలుసు. ఈ గ్రంథం సత్యం ఆధారంగా నీ ప్రభువు తరఫునుండే అవతరించిందని. కనుక నీవు అనుమానించేవారిలో చేరిపోకు. (115) నీ ప్రభువు వాక్కు సత్యం రీత్యా, న్యాయం రీత్యా సంపూర్ణమైనది. ఆయన ఆదేశాలను మార్చేవాడు ఎవడూ లేడు. ఆయన అన్నీ వినేవాడు, అన్నీ తెలిసినవాడు. (116) ఓ ప్రవక్తా! ఒకవేళ నీవు భూమిపై నివసించే వారిలో అధికసంఖ్యాకుల మాట వింటే వారు నిన్ను అల్లాహ్ మార్గం నుండి తప్పిస్తారు. కేవలం వారు అనుమానాలను, ఊహలను మాత్రమే అనుసరిస్తున్నారు.

إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ مَن يَضِلُّ عَن سَبِيلِهِۦ ۖ
وَهُوَ أَعْلَمُ بِٱلْمُهْتَدِينَ ﴿117﴾
فَكُلُوا۟ مِمَّا ذُكِرَ ٱسْمُ ٱللَّهِ عَلَيْهِ إِن كُنتُم بِـَٔايَٰتِهِۦ
مُؤْمِنِينَ ﴿118﴾
وَمَا لَكُمْ أَلَّا تَأْكُلُوا۟ مِمَّا ذُكِرَ ٱسْمُ ٱللَّهِ عَلَيْهِ وَقَدْ
فَصَّلَ لَكُم مَّا حَرَّمَ عَلَيْكُمْ إِلَّا مَا ٱضْطُرِرْتُمْ
إِلَيْهِ ۗ وَإِنَّ كَثِيرًا لَّيُضِلُّونَ بِأَهْوَآئِهِم بِغَيْرِ
عِلْمٍ ۗ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ بِٱلْمُعْتَدِينَ ﴿119﴾
وَذَرُوا۟ ظَٰهِرَ ٱلْإِثْمِ وَبَاطِنَهُۥ ۚ إِنَّ ٱلَّذِينَ
يَكْسِبُونَ ٱلْإِثْمَ سَيُجْزَوْنَ بِمَا كَانُوا۟
يَقْتَرِفُونَ ﴿120﴾
وَلَا تَأْكُلُوا۟ مِمَّا لَمْ يُذْكَرِ ٱسْمُ ٱللَّهِ عَلَيْهِ وَإِنَّهُۥ
لَفِسْقٌ ۗ وَإِنَّ ٱلشَّيَٰطِينَ لَيُوحُونَ إِلَىٰٓ أَوْلِيَآئِهِمْ
لِيُجَٰدِلُوكُمْ ۖ وَإِنْ أَطَعْتُمُوهُمْ إِنَّكُمْ
لَمُشْرِكُونَ ﴿121﴾ 14 ع 11 11
أَوَمَن كَانَ مَيْتًا فَأَحْيَيْنَٰهُ وَجَعَلْنَا لَهُۥ نُورًا
يَمْشِى بِهِۦ فِى ٱلنَّاسِ كَمَن مَّثَلُهُۥ فِى ٱلظُّلُمَٰتِ
لَيْسَ بِخَارِجٍ مِّنْهَا ۚ كَذَٰلِكَ زُيِّنَ لِلْكَٰفِرِينَ مَا
كَانُوا۟ يَعْمَلُونَ ﴿122﴾
وَكَذَٰلِكَ جَعَلْنَا فِى كُلِّ قَرْيَةٍ أَكَٰبِرَ مُجْرِمِيهَا
لِيَمْكُرُوا۟ فِيهَا ۖ وَمَا يَمْكُرُونَ إِلَّا بِأَنفُسِهِمْ
وَمَا يَشْعُرُونَ ﴿123﴾

(117) వాస్తవం ఏమిటో నీ ప్రభువుకే బాగా తెలుసు, ఎవరు అతని మార్గం నుండి తప్పుకుంటున్నారో, ఇంకెవరు రుజుమార్గంపై ఉన్నారో. (118) మీరు అల్లాహ్ ఆయతులను విశ్వసించేవారే అయితే అల్లాహ్ పేరు స్మరించబడిన వాటినే తినండి. (119) మీరు అల్లాహ్ పేరు స్మరించబడిన వస్తువును తినకపోవటానికి అసలు కారణం ఏమిటి? గత్యంతరం లేని పరిస్థితులలో తప్ప, అల్లాహ్ తాను నిషేధించిన వస్తువులన్నింటిని గూర్చి తెలియజేశాడు. చాలామంది జ్ఞానం లేకపోయినా కేవలం తమ మనోకాంక్షలకు లోనయి ఇతరులను మార్గభ్రష్టులుగా చేస్తారు. మితిమీరి ప్రవర్తించే ఇలాంటి వారిని గురించి నీ ప్రభువుకు బాగా తెలుసు. (120) మీరు బహిరంగమైన మరియు రహస్యమైన పాపాలకూ దూరంగా ఉండండి. పాపాలు చేసేవారు తమ సంపాదనకు ప్రతిఫలం తప్పకుండా పొందితీరుతారు. (121) అల్లాహ్ పేరు స్మరింపబడని జంతువులను తినకండి. ఎందుకంటే ఇది మహా పాపం. మీతో కయ్యానికి దిగటానికిగాను షైతానులు తమ సహచరుల మనస్సులలో అనుమానాలను, అపోహలను ప్రేరేపిస్తారు. ఒకవేళ మీరు వారిపట్ల విధేయత చూపితే నిస్సందేహంగా మీరూ ముష్రిక్కులే. (122) చచ్చి పడివున్న వ్యక్తికి మేము ప్రాణంపోసి జ్యోతిని ప్రసాదించగా, దాని ద్వారా ప్రజల మధ్య జీవితం గడిపే వ్యక్తీ, అంధకారాల్లో కూరుకుపోయి వాటి నుండి బయటకు రాలేని వ్యక్తీ సమానులా? ఈవిధంగా అవిశ్వాసులకు వారి పాపాలు ఆకర్షణీయమైనవిగా చెయ్యబడ్డాయి. (123) ఇంకా ఇదేవిధంగా ప్రతి పట్టణంలోనూ దానిలో ఉన్న మహా నేరస్తులను అక్కడ తమ కుతంత్రాలను, మోసాలను పన్నటానికి నియమించాము. వాస్తవానికి వారు తమకు తామే మోసానికి గురిచేసుకుంటారు. కాని వాళ్ళు దాన్ని గమనించరు.

وَإِذَا جَآءَتْهُمْ ءَايَةٌ قَالُوا۟ لَن نُّؤْمِنَ حَتَّىٰ نُؤْتَىٰ
مِثْلَ مَآ أُوتِىَ رُسُلُ ٱللَّهِ ۘ ٱللَّهُ أَعْلَمُ حَيْثُ
يَجْعَلُ رِسَالَتَهُۥ ۗ سَيُصِيبُ ٱلَّذِينَ أَجْرَمُوا۟
صَغَارٌ عِندَ ٱللَّهِ وَعَذَابٌ شَدِيدٌۢ بِمَا كَانُوا۟
يَمْكُرُونَ ﴿124﴾
فَمَن يُرِدِ ٱللَّهُ أَن يَهْدِيَهُۥ يَشْرَحْ صَدْرَهُۥ
لِلْإِسْلَٰمِ ۖ وَمَن يُرِدْ أَن يُضِلَّهُۥ يَجْعَلْ صَدْرَهُۥ
ضَيِّقًا حَرَجًا كَأَنَّمَا يَصَّعَّدُ فِى ٱلسَّمَآءِ ۚ كَذَٰلِكَ
يَجْعَلُ ٱللَّهُ ٱلرِّجْسَ عَلَى ٱلَّذِينَ لَا يُؤْمِنُونَ ﴿125﴾
وَهَٰذَا صِرَٰطُ رَبِّكَ مُسْتَقِيمًا ۗ قَدْ فَصَّلْنَا
ٱلْءَايَٰتِ لِقَوْمٍ يَذَّكَّرُونَ ﴿126﴾
لَهُمْ دَارُ ٱلسَّلَٰمِ عِندَ رَبِّهِمْ ۖ وَهُوَ وَلِيُّهُم بِمَا
كَانُوا۟ يَعْمَلُونَ ﴿127﴾

(124) వారి వద్దకు ఏదైనా వాక్యం వచ్చినప్పుడు వారు “అల్లాహ్ ప్రవక్తలకు ఇవ్వబడినటువంటిదే మాకూ ఇవ్వబడనంతవరకు, మేము విశ్వసించము” అని అంటారు. తన సందేశ ప్రచార బాధ్యత ఎవరి ద్వారా తీసుకోవాలో అల్లాహ్‌కే బాగా తెలుసు. త్వరలోనే నేరస్తులు తమ పన్నాగాలకు ఫలితంగా అల్లాహ్ వద్ద తీవ్ర పరాభవం, కఠిన శిక్ష చవిచూస్తారు. (125) కనుక అల్లాహ్ తాను రుజుమార్గం చూపదలచిన వ్యక్తి హృదయాన్ని ఇస్లాం కొరకు తెరచివేస్తాడు. తాను మార్గభ్రష్టుడుగా చెయ్యదలచిన వ్యక్తి హృదయాన్ని ఇరుకుగా చేసి అతనికి ఎత్తైన ప్రదేశం వైపునకు ఎక్కుతున్నట్లు అనిపిస్తుంది. ఈ విధంగా అల్లాహ్ సత్యం నుండి వెనుతిరిగే, ద్వేషించే మనస్తత్వం అనే మాలిన్యాన్ని అవిశ్వాసులపై రుద్దుతాడు. (126) వాస్తవం ఏమిటంటే ఇది నీ ప్రభువు యొక్క రుజుమార్గం. మేము వాక్యాలను, హితబోధను స్వీకరించేవారి కొరకు స్పష్టపరిచాము. (127) వారి ప్రభువు వద్ద వారికొరకు శాంతి నిలయం ఉంది. వారి సరిఅయిన ప్రవర్తన కారణంగా ఆయన వారి సంరక్షకుడుగా ఉంటాడు.

111 - 127 వాక్యాల వివరణ

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి వాక్యాల్లో దేవుని ఏకత్వం, తీర్పుదినం మరియు దైవదౌత్యం యొక్క నమ్మకాలను సాక్ష్యాధారాల ద్వారా నిరూపించడం జరిగింది. కాని అవిశ్వాసులు, విగ్రహారాధకులు దాన్ని తిరస్కరించారు. ఇప్పుడు ఈ వాక్యాల్లో మనసులో అంధకారం ఉన్న వారి ముందు మహిమలైనా, స్పష్టమైన సాక్ష్యాధారాలైనా ఏమాత్రం పనిచేయవని చెప్పటం జరిగింది. ఎందుకంటే సూర్యుని వెలుగులో కూడా ఒక అంధుడు ఏ వస్తువునూ చూడలేడు. అయితే సూర్యుని వెలుగులో ప్రతి వస్తువూ కనబడుతుంది. అందువల్ల అదేవిధంగా అంధమనస్కులు స్పష్టమైన సాక్ష్యాధారాల మరియు, దైవ మహిమల వెలుగులో సత్యాన్ని చూడలేరు.

111 - 113 : విషయాన్ని ‘వహీ’ అంటారు. మానవులనూ, జిన్నాతులనూ, మార్గభ్రష్టులుగా చేసేందుకు పరస్పరం కుతంత్రాలను నేర్పుతారు. దీనిద్వారా ప్రజలను మోసాలకు, కుతంత్రాలకు గురిచేయడానికి ఈ సాధారణమైన విషయాన్ని మనం చూస్తూ ఉంటాం, చెడు కార్యాల్లో ప్రజలు పరస్పరం సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు. ఈ విధంగా చెడు చాలా తొందరగా వ్యాపిస్తుంది. అల్లాహ్ మాత్రం షైతానుల ప్రయత్నాలను విఫలం చేసే శక్తి గలవాడు. కాని ఆయన బలవంతంగా అలా చేయడు. ఎందుకంటే అలా చేయడం దైవ నియమావళికి విరుద్ధం.

https://teluguislam.net/quran/

وَيَوْمَ يَحْشُرُهُمْ جَمِيعًا ۚ يَٰمَعْشَرَ ٱلْجِنِّ قَدِ ٱسْتَكْثَرْتُم مِّنَ ٱلْإِنسِ ۖ وَقَالَ أَوْلِيَآؤُهُم مِّنَ ٱلْإِنسِ رَبَّنَا ٱسْتَمْتَعَ بَعْضُنَا بِبَعْضٍ وَبَلَغْنَآ أَجَلَنَا ٱلَّذِىٓ أَجَّلْتَ لَنَا ۚ قَالَ ٱلنَّارُ مَثْوَىٰكُمْ خَٰلِدِينَ فِيهَآ إِلَّا مَا شَآءَ ٱللَّهُ ۗ إِنَّ رَبَّكَ حَكِيمٌ عَلِيمٌ ﴿128﴾

(128) అల్లాహ్ వారందరినీ సమావేశపరచే దినమున జిన్నాతులను ఉద్దేశిస్తూ ఇలా అంటాడు : "ఓ జిన్నాతులారా! మీరు మానవజాతిని పూర్తిగా వాడుకున్నారు." మానవులలోని వారి మిత్రులు ఇలా విన్నవించుకుంటారు : 'ఓ మా 'ప్రభూ! మేమంతా పరస్పరము బాగా లాభం పొందాము. నీవు మా కొరకు నిర్ణయించిన సమయానికి మేము చేరుకున్నాము." అల్లాహ్ అంటాడు : "అగ్ని మాత్రమే మీ నివాసం. అందులో మీరు ఎల్లప్పుడూ ఉంటారు." కాని అల్లాహ్ ఏదన్నా తలిస్తే అది వేరే విషయం. నిస్సందేహంగా నీ ప్రభువు వివేక వంతుడు, జ్ఞానవంతుడూను.

116 వాక్యంలో ఖుర్ఆన్ బోధించిన వాస్తవాన్ని కూడా ప్రతికాలంలో దర్శించవచ్చు. ఇంకోచోట అల్లాహ్ ఇలా ఆదేశించాడు, "నువ్వు ఎంత కోరుకున్నా చాలామంది విశ్వసించేవారు కారు." (యూసుఫ్ : 103). దీనివల్ల తెలిసిందేమిటంటే రుజుమార్గంపై నడిచేవారు ఎప్పుడూ అల్పంగానే ఉంటారు. దీనివల్ల కూడా తెలిసిన విషయం ఏమిటంటే, సత్యాసత్యాల ప్రామాణికత సాక్ష్యాధారాల ద్వారా జరుగుతుంది. ప్రజల అధిక సంఖ్య, అల్పసంఖ్య ప్రామాణికతకు మూలాలు కావు. అధిక సంఖ్యాకులు అవలంబించింది సత్యం కాదు. అల్ప సంఖ్యాకులు అవలంబించింది అసత్యం కాదు. ఈ వాక్యం ద్వారా తెలిసిన ఇంకో విషయం ఏమిటంటే సత్యవంతులు అల్పసంఖ్యలో ఉంటారు, అసత్యవంతులు అధిక సంఖ్యలో ఉంటారు. దీన్ని సమర్థించటానికి ఒక హదీసులో ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "నా ఉమ్మత్ 73 వర్గాలుగా విభజించబడుతుంది. వీటిలో కేవలం ఒక్క వర్గం స్వర్గంలో ప్రవేశిస్తుంది. మిగతా వారందరూ నరకంలోనికి వెళతారు. ఆ వర్గం చిహ్నం ఏమిటంటే, నా మరియు నా సహాబాల పద్ధతిపై అమలు చేస్తారు. (అబూదావూద్, హ.నెం. 4597)

ఇదేవిధంగా ఈనాడు ప్రజాస్వామ్యం గురించి చాలా చర్చలు వింటున్నాము. ఖుర్ఆన్ వివరించిన ఈ నియమాల వల్ల ప్రజాస్వామ్యం అధిక సంఖ్యాకుల నిర్ణయం మరియు వారి మనోకాంక్షల పేరని మరియు ప్రజల్లో అధిక సంఖ్య రుజుమార్గానికి దూరమైన వాళ్ళదేనని తెలుస్తుంది. అందువల్ల వారి వెనుక నడిచే వారు కూడా మార్గభ్రష్టులే అయి ఉంటారు. రుజుమార్గంలో ఉన్నవారు కాదు. (అహ్సనుల్ బయాన్)

122 వాక్యంలో "అవమన్ కానమైతన్". ఇక్కడ మరణం అంటే అజ్ఞానం మరియు ఊహాశక్తి లేకపోవటం అని అర్థం. ఇంకా జీవితం అంటే జ్ఞానం, గ్రహణశక్తి, సత్యప్రియత్వం, ఏ వ్యక్తికి తప్పొప్పులను గ్రహించే శక్తి ఉండదో, ఇంకా ఎవరికి రుజుమార్గం అంటే ఏమిటో తెలియదో అలాంటి వ్యక్తి చూడ్డానికి బ్రతికున్నా అలాంటి వ్యక్తి మానవ జీవితం గడపలేడు. అతన్ని బ్రతికున్న జంతువు అనగలము, కాని బ్రతికున్న ఒక మానవుడు అనలేము. వాస్తవంగా మానవుడే సత్యాసత్యాలను గ్రహిస్తాడు. పాపపుణ్యాలను గూర్చి ఆలోచిస్తాడు.

125 : అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ఈ వాక్యం అవతరించినపుడు ప్రవక్త (స) సహాబాలతో ఇలా అన్నారు : "అల్లాహ్ విశ్వాసి మనసులో వెలుగు ప్రసరింపజేస్తాడు. దానిద్వారా అతని మనసు

وَكَذٰلِكَ نُوَلِّيْ بَعْضَ الظّٰلِمِيْنَ بَعْضًا بِمَا كَانُوْا
يَكْسِبُوْنَ ع ﴿129﴾ ع 15 8 2
يٰمَعْشَرَ الْجِنِّ وَالْاِنْسِ اَلَمْ يَاْتِكُمْ رُسُلٌ
مِّنْكُمْ يَقُصُّوْنَ عَلَيْكُمْ اٰيٰتِيْ وَيُنْذِرُوْنَكُمْ
لِقَآءَ يَوْمِكُمْ هٰذَا ؕ قَالُوْا شَهِدْنَا عَلٰٓى اَنْفُسِنَا
وَغَرَّتْهُمُ الْحَيٰوةُ الدُّنْيَا وَشَهِدُوْا عَلٰٓى اَنْفُسِهِمْ
اَنَّهُمْ كَانُوْا كٰفِرِيْنَ ﴿130﴾
ذٰلِكَ اَنْ لَّمْ يَكُنْ رَّبُّكَ مُهْلِكَ الْقُرٰى بِظُلْمٍ
وَّاَهْلُهَا غٰفِلُوْنَ ﴿131﴾
وَلِكُلٍّ دَرَجٰتٌ مِّمَّا عَمِلُوْا ؕ وَمَا رَبُّكَ بِغَافِلٍ
عَمَّا يَعْمَلُوْنَ ﴿132﴾
وَرَبُّكَ الْغَنِيُّ ذُو الرَّحْمَةِ ؕ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ
وَيَسْتَخْلِفْ مِنْۢ بَعْدِكُمْ مَّا يَشَآءُ كَمَآ
اَنْشَاَكُمْ مِّنْ ذُرِّيَّةِ قَوْمٍ اٰخَرِيْنَ ؕ ﴿133﴾
اِنَّ مَا تُوْعَدُوْنَ لَاٰتٍ ۙ وَّمَآ اَنْتُمْ بِمُعْجِزِيْنَ ﴿134﴾

(129) ఈవిధంగా మేము దుర్మార్గులను పరస్పరం సహచరులుగా చేస్తాము, వారి సంపాదనకు కారణంగా, (130) "ఓ జిన్నాతులారా! ఓ మానవులారా! మా వాక్యాలను మీకు వినిపించే మరియు ఈనాటి కలయికను గురించి హెచ్చరించే ప్రవక్తలు మీ వద్దకు మీనుండే రాలేదా?" వారు ఇలా అంటారు : "అవును వచ్చారు. మాకు వ్యతిరేకంగా స్వయంగా మేమే సాక్ష్యమిస్తున్నాము." వాస్తవం ఏమిటంటే ప్రాపంచిక జీవితం వారిని మోసానికి గురిచేసింది. కాని ఆనాడు తాము అవిశ్వాసులమని స్వయంగా వారే సాక్ష్యమిస్తారు. (131) ఇలా ఎందుకంటే ప్రజలు ఏమీ తెలియని స్థితిలో ఉన్నప్పుడు నీ ప్రభువు వారి పట్టణాలను అధర్మంగా నాశనం చెయ్యడు. (132) ప్రతి వ్యక్తి స్థానం అతడు చేసే పనులను బట్టి ఉంటుంది. నీ ప్రభువు ప్రజల పనులు తెలియకుండా లేడు. (133) నీ ప్రభువు అక్కర లేనివాడు. దయాగుణం గలవాడు. ఒకవేళ ఆయన తలచుకుంటే, మిమ్మల్ని తొలగించి, మీ స్థానంలో తాను కోరిన వారిని తీసుకువస్తాడు - మిమ్మల్ని వేరే ప్రజల సంతతి నుండి ప్రభవింపజేసినవిధంగా.

(134) మీకు వాగ్దానం చెయ్యబడుతున్న విషయం తప్పకుండా వస్తుంది. అల్లాహ్‌ను శక్తిహీనుడిగా చేసే శక్తి మీకు లేదు.

సత్యాన్ని చూడటానికి, అర్థం చేసుకోవటానికి, స్వీకరించటానికి తెరచుకుంటుంది." దీనికి సహాబాలు ఇలా ప్రశ్నించారు – "దీని గురించి ఏదైనా సూచన ఉందా? దానిద్వారా అతను పోల్చుకోవటానికి." ప్రవక్త (స) ఇలా అన్నారు, "అవును ఉంది, అతని ఆలోచనలు, కోరికలు అన్నీ తీర్పుదినం మరియు దాని అనుగ్రహాలవైపే ఉంటాయి. ప్రాపంచిక మనోకాంక్షలకూ, సుఖాలకు దూరంగా ఉంటాడు. ఇంకా చావు రాకముందే చావుకు సన్నాహాలు చేస్తూ ఉంటాడు." ఇంకా ఇలా అన్నారు, "అతని మనస్సు చిన్నదవడం అంటే అందులో సత్యానికీ, సత్కార్యాలకూ ఎలాంటి చోటు ఉండదు." ఇంకా అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు – "అతనికి అల్లాహ్ బోధనలు వింటున్నప్పుడు, భయంగా ఉంటుంది. ఇంకా విగ్రహారాధన మరియు తిరస్కారానికి సంబంధించిన విషయాలు ఆసక్తితో వింటాడు."

(135) ఓ ప్రవక్తా! ఇలా అను : “నా జాతి ప్రజలారా! మీరు మీ పని చేస్తూ ఉండండి. నేను కూడా నా పనిచేస్తూ ఉన్నాను. ఎవరిఫలితం మేలైనదో త్వరలోనే మీకు తెలిసిపోతుంది.” ఏది ఏమైనా దుర్మార్గులు సాఫల్యం పొందలేరు అనేదే వాస్తవం.

قُلْ يٰقَوْمِ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ اِنِّىْ عَامِلٌ ۚ
فَسَوْفَ تَعْلَمُوْنَ ۙ مَنْ تَكُوْنُ لَهٗ عَاقِبَةُ الدَّارِ ؕ
اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُوْنَ ﴿135﴾

(136) ఈ ప్రజలు అల్లాహ్ కొరకు ఆయన సృష్టించిన పొలాల నుండి, పశువుల నుండి ఒక భాగాన్ని కేటాయించారు. ఇది అల్లాహ్ కొరకు, ఇది మేము నిలబెట్టిన భాగస్వాముల కొరకు అని అంటున్నారు. వారి భాగస్వాములకు చెందిన భాగం అల్లాహ్‌కు ఎంతమాత్రం చేరదు. కాని అల్లాహ్‌కు చెందినది మాత్రం వారి భాగస్వాములకు చేరిపోతుంది. ఎంతటి తప్పుడు నిర్ణయాలు చేస్తున్నారు వీళ్ళు.

وَجَعَلُوْا لِلّٰهِ مِمَّا ذَرَاَ مِنَ الْحَرْثِ وَالْاَنْعَامِ
نَصِيْبًا فَقَالُوْا هٰذَا لِلّٰهِ بِزَعْمِهِمْ وَهٰذَا
لِشُرَكَآئِنَا ۚ فَمَا كَانَ لِشُرَكَآئِهِمْ فَلَا يَصِلُ اِلَى
اللّٰهِ ۚ وَمَا كَانَ لِلّٰهِ فَهُوَ يَصِلُ اِلٰى شُرَكَآئِهِمْ ؕ
سَآءَ مَا يَحْكُمُوْنَ ﴿136﴾

(137) ఇదేవిధంగా చాలామంది ముష్రిక్కులకు తమ సంతాన హత్యను, వారి భాగస్వాములు ఆకర్షణీయంగా కనిపించేలా చేశారు, వారిని నాశనం చెయ్యటానికి, వారికి వారి ధర్మం అనుమానాస్పదమైనదిగా చెయ్యటానికి. అల్లాహ్ తలచుకుని ఉంటే, వారు ఆ విధంగా చేసి ఉండేవారు కాదు. అందువల్ల వారిని, వారు కల్పించే కల్పనలను వదలివెయ్యండి.

وَكَذٰلِكَ زَيَّنَ لِكَثِيْرٍ مِّنَ الْمُشْرِكِيْنَ قَتْلَ
اَوْلَادِهِمْ شُرَكَآؤُهُمْ لِيُرْدُوْهُمْ وَلِيَلْبِسُوْا
عَلَيْهِمْ دِيْنَهُمْ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ مَا فَعَلُوْهُ
فَذَرْهُمْ وَمَا يَفْتَرُوْنَ ﴿137﴾

(138) ఇంకా ఇలా అంటున్నారు : “ఈ జంతువులు, ఈ పొలాలు అందరికీ సమ్మతం కావు. మేము తినిపించదలచిన వారే వాటిని తినగలుగుతారు.” మరికొన్ని జంతువులు స్వారీ చెయ్యటాన్ని, వాటిచే బరువు ఎత్తించటాన్ని నిషేధిస్తారు. మరికొన్ని జంతువులపై అల్లాహ్ నామాన్ని ఉచ్చరించేవారు కారు. ఇవన్నీ అల్లాహ్‌కు వారు అంటగట్టిన అసత్యాలు. త్వరలోనే అల్లాహ్ వారి అసత్యాలకు తగిన ప్రతిఫలం ఇస్తాడు.

وَقَالُوْا هٰذِهٖۤ اَنْعَامٌ وَّحَرْثٌ حِجْرٌ ۖ لَّا يَطْعَمُهَاۤ
اِلَّا مَنْ نَّشَآءُ بِزَعْمِهِمْ وَاَنْعَامٌ حُرِّمَتْ
ظُهُوْرُهَا وَاَنْعَامٌ لَّا يَذْكُرُوْنَ اسْمَ اللّٰهِ عَلَيْهَا
افْتِرَآءً عَلَيْهِ ؕ سَيَجْزِيْهِمْ بِمَا كَانُوْا
يَفْتَرُوْنَ ﴿138﴾

وَقَالُوا مَا فِي بُطُونِ هَٰذِهِ الْأَنْعَامِ خَالِصَةٌ
لِّذُكُورِنَا وَمُحَرَّمٌ عَلَىٰ أَزْوَاجِنَا ۖ وَإِن يَكُن
مَّيْتَةً فَهُمْ فِيهِ شُرَكَاءُ ۚ سَيَجْزِيهِمْ
وَصْفَهُمْ ۚ إِنَّهُ حَكِيمٌ عَلِيمٌ ﴿139﴾

قَدْ خَسِرَ الَّذِينَ قَتَلُوا أَوْلَادَهُمْ سَفَهًا بِغَيْرِ
عِلْمٍ وَحَرَّمُوا مَا رَزَقَهُمُ اللَّهُ افْتِرَاءً عَلَى اللَّهِ ۚ
قَدْ ضَلُّوا وَمَا كَانُوا مُهْتَدِينَ ﴿140﴾ ع 16 11 3

(139) ఇంకా ఇలా అన్నారు: "ఈ జంతువుల గర్భంలో ఉన్నది మా పురుషులకు సమ్మతించబడింది, మా స్త్రీలకు నిషిద్ధం. అయితే ఒకవేళ అది మరణించినదైతే ఇద్దరూ కలసి దానిని తినవచ్చు." వారు కల్పించుకుంటున్న ప్రగల్భాలకు అల్లాహ్ తప్పకుండా వారికి ప్రతిఫలం ఇస్తాడు. నిస్సందేహంగా అతను వివేకవంతుడు. సర్వ జ్ఞానీనూ. (140) మూఢత్వం వల్ల, తమ సంతానాన్ని హత్యచేసినవారూ, అల్లాహ్‌పై అబద్ధాలు ఆపాదించి వారికి ప్రసాదించిన ఆహారాన్ని నిషేధించుకున్నవారూ నిస్సందేహంగా నష్టానికి గురిఅయ్యారు. నిశ్చయంగా వారు మార్గభ్రష్టులయ్యారు. వీరు ఎన్నటికీ రుజుమార్గం పొందలేరు.

128 – 140 వాక్యాల వివరణ:

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయతుల్లో మానవులు రెండు విధాలుగా ఉన్నారని చెప్పబడింది : 1. సన్మార్గం పొందినవాడు. 2. మార్గభ్రష్టులు. ఒకరు మంచివారు, ఇంకొకరు చెడ్డవారు. ఎవరి మనస్సు సజీవంగా, దాని కళ్ళు తెరచుకుని ఉన్నాయో అటువంటివారు సాక్ష్యాధారాల వెలుగులో సత్యాన్ని స్వీకరిస్తారు. మరెవరి మనస్సు మనోకాంక్షలకు లోనయి వక్రమార్గాన్ని అనుసరిస్తారో అలాంటివారు మార్గభ్రష్టులౌతారు.

ఇప్పుడు ఈ ఆయత్‌లలో తీర్పుదినం నాడు అల్లాహ్ అందరినీ సమావేశపరచుతాడని, పుణ్యాత్ములను స్వర్గంలో, పాపాత్ములను నరకంలో పడవేస్తాడని పేర్కొనబడింది.

128 : మానవులు మరియు జిన్నులు పరస్పరం లాభం పొందారు. అయితే ఆ లాభం ఏమిటి? దీన్ని రెండు విధాలుగా పేర్కొనడం జరిగింది. జిన్నులు మానవుల నుండి లాభం పొందడం అంటే మానవుల్ని తమ అనుచరులుగా చేసి సంతోషపడటం. ఇంకా మానవులు జిన్నుల నుండి లాభం పొందడం అంటే షైతానుల పాపకార్యాలను చాలా అందంగా అలంకరింపజేసారు. వాటిని మానవులు స్వీకరించారు. పాపాల రుచిలో చిక్కుకున్నారు.

రెండవ అర్థం ఏమిటంటే, షైతానుల, జిన్నాతుల నుండి జ్యోతిష్యంగా జాతకంగా, మంత్రంగా ప్రచారం చేయబడిన అగోచరాల్ని మానవులు ధృవీకరించేవారు, అంటే జిన్నాతులు మానవుల్ని మోసం చేసి లాభం పొందారు. ఇంకా మానవులు లాభం పొందడం అంటే మానవులు జిన్నాతులు చెప్పిన అసత్యాలను, ప్రగల్భాలను విని సంతోషించేవారు. జ్యోతిష్యుల్లాంటి వారు దీనివల్ల ప్రాపంచిక లాభాన్ని పొందేవారు. ఇలాంటి మానవులనూ, జిన్నాతులను నరకంలో వేయటం జరుగుతుంది.

130 : ఇందులో తీర్పుదినం నాడు అవిశ్వాసులు అల్లాహ్ ప్రవక్తలను పంపించి తన బాధ్యత పూర్తిచేసాడని అంగీకరిస్తారని తెలియజేయబడింది. అప్పుడు అల్లాహ్ అవిశ్వాసులకు వారి ప్రాపంచిక జీవితం మోసగించిందని

అంటాడు. ఆ తరువాత అల్లాహ్ అవిశ్వాసుల సాక్ష్యాన్ని ఒకదాన్ని మీ ముందుంచుతున్నాడు. వారు ప్రవక్తల దైవదౌత్యం గురించి విశ్వసించలేదని వక్రమార్గాన్ని అవలంబించారని పేర్కొన్నాడు.

135 : ప్రవక్త (స) ద్వారా అవిశ్వాసులను హెచ్చరించటం జరిగింది. మీరు మీ మార్గాన్ని అవలంబించండి. నాకు మీ అవిశ్వాసం గురించి ఏమాత్రం ఫరవాలేదు. నేను కూడా ఇస్లాంపై నిలకడగా ఉంటాను. రుజుమార్గంపై ఎవరున్నారనేది మీరు త్వరలోనే తెలుసుకుంటారు. ఇంకా సాఫల్యం పొందేది మీరా, మేమా అనేది తేలిపోతుంది. ఈవిధంగా అల్లాహ్ తన ప్రవక్తతో చేసిన వాగ్దానం నెరవేర్చాడు. మక్కా జయించబడింది. ఇస్లాం శత్రువులు ఓడిపోయారు. ఇంకా ప్రవక్త (స) జీవితకాలంలోనే అరబ్ భూభాగామంతా ఇస్లాం స్వీకరించింది. ప్రవక్త (స) గతించిన తరువాత ఖలీఫాల కాలంలో విజయాల పరంపర మొదలయింది. చివరికి ఈరాన్, రూమ్, వీటి తరువాత భారతదేశ భూభాగంలోనూ ఇస్లాం వ్యాపించింది.

136 : అవిశ్వాసుల మూఢ విశ్వాసాల ఉదాహరణ ఇవ్వబడింది. వారు పంటల్లో, పశువుల్లో నుండి కొంతభాగం అల్లాహ్‌కు, కొంత భాగం తాము కల్పించుకున్న భాగస్వాములకు ప్రత్యేకించేవారు. అల్లాహ్ భాగాన్ని, అతిథుల్లో, బంధువుల్లో, పేదల్లో దానం చేసేవారు, భాగస్వాముల భాగాన్ని పూజారులకు దానం చేసేవారు. ఒకవేళ భాగస్వాముల భాగం అనుకున్నదానికి తక్కువగా ఉంటే అల్లాహ్ భాగం నుండి తీసి వీరి భాగం కలిపేవారు. దీనికి భిన్నంగా ఉంటే గనక భాగస్వాముల భాగం నుండి ఏమాత్రం తీయకుండా "అల్లాహ్ అక్కరలేనివాడు" అని అనేవారు. అల్లాహ్ భాగంలో తక్కువ పడితే భాగస్వాముల భాగం నుండి దానం చేయరు. అంటే అల్లాహ్‌కన్నా విగ్రహాలను గొప్పగా భావించేవారు, వాటికి భయపడేవారు. ఇలాంటివన్నీ ఈనాటి విగ్రహారాధకుల్లోనూ సర్వసాధారణమే.

137 : వాళ్ళు తమ కూతుళ్ళను సజీవంగా ఖననం చేయటాన్నీ, ఇంకా, విగ్రహాల ముందు బలి ఇవ్వటాన్ని అరబ్బుల్లో ఉన్న భ్రూణ హత్యలను గురించి సూచించడం జరిగింది.

1. కూతుళ్ళ హత్య : ఇతరులు వారి అల్లుడు కాకూడదని, వర్గాల యుద్ధాల్లో వారు ఇతరుల చేతికి చిక్కకూడదని, ఇతర గౌరవమర్యాదల దృష్ట్యా కూడా.

2. భ్రూణ హత్యలు : వారిని పోషించటం కష్టం అవుతుందని, ఆహారభారం పెరుగుతుందని.

3. పిల్లలను తమ విగ్రహాల ప్రసన్నత కొరకు బలి ఇచ్చుట.

138, 139 : ఈ వాక్యాల్లో అజ్ఞాన కాలం నాటి మూఢాచారాలను గురించి వివరించడం జరిగింది. ఇది మొదటి విధానం. ఈ జంతువు ఫలానా భాగం నుండి పెరిగింది. దీన్ని ఉపయోగించటం నిషిద్ధం. దాన్ని కేవలం మేము ఆజ్ఞాపించినవారే తినాలి. ఈ అవకాశం పూజారికి, అతని సహాయకులకు మాత్రమే వచ్చేది. రెండవ విధానం – ఇందులో అనేక రకాల జంతువులను భాగస్వాముల పేర్లపై విడిచిపెట్టేవారు. వాటితో ఎలాంటి పనీ చేయించేవారు కారు. మూడవ విధానం – ఇందులో జంతువులను బలి ఇచ్చేటప్పుడు అల్లాహ్ పేరును స్మరించేవారు కారు. భాగస్వాముల పేర్లు స్మరించేవారు. కొందరు విద్వాంసులు వాటిపై కూర్చొని హజ్‌కు వెళ్ళేవారు కారని వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఇవన్నీ వారు కల్పించుకున్నవే. ఇంకో విషయం ఏమిటంటే భాగస్వాములకు ప్రత్యేకించిన జంతువుల గురించి వీటి పాలు, వీటి కడుపు నుండి సజీవంగా ఉండే బిడ్డను కేవలం మగవాళ్ళే తినగలరు. ఇవి స్త్రీలకు నిషేధించబడినవి. ఒకవేళ చచ్చి జన్మిస్తే దాన్ని ఇద్దరూ తినవచ్చని అని అనేవారు. అయితే అల్లాహ్ వీరు పలుకుతున్న అసత్యాలకు, త్వరలో వారిని శిక్షిస్తాడని, ఆయన తన తీర్పులో వివేకం గలవాడని, తన దాసుల గురించి అన్నీ తెలిసినవాడని, తన వివేకం ద్వారా తన దాసుల బహుమానం, శిక్షలకు ఏర్పాట్లు చేస్తాడు" అని అన్నాడు.

وَهُوَ الَّذِيْٓ اَنْشَاَ جَنّٰتٍ مَّعْرُوْشٰتٍ وَّغَيْرَ
مَعْرُوْشٰتٍ وَّالنَّخْلَ وَالزَّرْعَ مُخْتَلِفًا اُكُلُهٗ
وَالزَّيْتُوْنَ وَالرُّمَّانَ مُتَشَابِهًا وَّغَيْرَ مُتَشَابِهٍ ؕ
كُلُوْا مِنْ ثَمَرِهٖٓ اِذَآ اَثْمَرَ وَاٰتُوْا حَقَّهٗ يَوْمَ
حَصَادِهٖ ۖ وَلَا تُسْرِفُوْا ؕ اِنَّهٗ لَا يُحِبُّ
الْمُسْرِفِيْنَ ۙ﴿141﴾
وَمِنَ الْاَنْعَامِ حَمُوْلَةً وَّفَرْشًا ؕ كُلُوْا مِمَّا
رَزَقَكُمُ اللّٰهُ وَلَا تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ ؕ
اِنَّهٗ لَكُمْ عَدُوٌّ مُّبِيْنٌ ۙ﴿142﴾
ثَمٰنِيَةَ اَزْوَاجٍ ۚ مِنَ الضَّاْنِ اثْنَيْنِ وَمِنَ الْمَعْزِ
اثْنَيْنِ ؕ قُلْ ءٰٓالذَّكَرَيْنِ حَرَّمَ اَمِ الْاُنْثَيَيْنِ
اَمَّا اشْتَمَلَتْ عَلَيْهِ اَرْحَامُ الْاُنْثَيَيْنِ ؕ
نَبِّـُٔوْنِيْ بِعِلْمٍ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۙ﴿143﴾
وَمِنَ الْاِبِلِ اثْنَيْنِ وَمِنَ الْبَقَرِ اثْنَيْنِ ؕ قُلْ
ءٰٓالذَّكَرَيْنِ حَرَّمَ اَمِ الْاُنْثَيَيْنِ اَمَّا اشْتَمَلَتْ
عَلَيْهِ اَرْحَامُ الْاُنْثَيَيْنِ ؕ اَمْ كُنْتُمْ شُهَدَآءَ اِذْ
وَصّٰىكُمُ اللّٰهُ بِهٰذَا ۚ فَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى
عَلَى اللّٰهِ كَذِبًا لِّيُضِلَّ النَّاسَ بِغَيْرِ عِلْمٍ ؕ اِنَّ
اللّٰهَ لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ ۧ﴿144﴾ 17 ع 4 4

(141) అల్లాహ్‌యే పొడవైన చెట్లుగల అనేక రకాల తోటలనూ, ద్రాక్షతోటలనూ, ఖర్జూరపు తోటలనూ సృష్టించాడు. పొలాలను పండించాడు. వాటిద్వారా రకరకాల ఆహార పదార్థాలు లభిస్తాయి. జైతూను చెట్లనూ దానిమ్మ చెట్లనూ ప్రభవింపజేశాడు. వాటి పండ్లు రూపంలో ఒకటే. కాని రుచిలో వేరు. అవి పండినప్పుడు వాటిని తినండి. వాటి పంటను కోసేసినప్పుడు అల్లాహ్ హక్కును చెల్లించండి. మితి మీరకండి. మితిమీరే వారిని అల్లాహ్ ప్రేమించడు. (142) ఆయనే పశువులలో స్వారీ చెయ్యటానికి, సామాన్లు మొయ్యటానికి, పరచుకోవటానికి కూడా ఉపయోగపడే జంతువులను సృష్టించాడు. అల్లాహ్ మీకు ప్రసాదించిన వాటిని తినండి. షైతాను అడుగుజాడలను అనుసరించకండి. వాడు మీకు బద్ధ శత్రువు. (143) మొత్తం అన్నీ కలిపి ఎనిమిది. రెండు గొఱ్ఱె జాతినుండి, రెండు మేక జాతి నుండి. ఓ ప్రవక్తా! వారిని అడుగు : అల్లాహ్ నిషేధించినది మగ జంతువులనా లేక ఆడ జంతువులనా లేక ఆ గొఱ్ఱెల గర్భాలలో, మేకల గర్భాలలో ఉన్న పిల్ల జంతువులనా? మీరు సత్యవంతులే అయితే సరియైన జ్ఞానంతో తెలుపండి. (144) అదేవిధంగా రెండు ఒంటె జాతి నుండి, మరొక రెండు ఆవుజాతి నుండి. వారిని అడుగు: వీటిలో అల్లాహ్ నిషేధించినవి మగపశువులా లేక ఆడపశువులా లేక ఒంటెల, ఆవుల గర్భాలలో ఉన్న పిల్ల పశువులా? వీటిని నిషేధిస్తూ అల్లాహ్ ఆజ్ఞాపించే సమయంలో మీరు ఉన్నారా? జ్ఞానం లేకుండా ప్రజలను మార్గభ్రష్టులుగా చేసే ఉద్దేశ్యంతో అల్లాహ్‌పై అసత్యాలను కల్పించి ఆపాదించే వ్యక్తికంటే మించిన దుర్మార్గుడెవడు? నిస్సందేహంగా అల్లాహ్ దుర్మార్గులకు సన్మార్గం చూపడు.

قُلْ لَّآ اَجِدُ فِيْ مَآ اُوْحِيَ اِلَيَّ مُحَرَّمًا عَلٰى طَاعِمٍ
يَّطْعَمُهٗٓ اِلَّآ اَنْ يَّكُوْنَ مَيْتَةً اَوْ دَمًا مَّسْفُوْحًا اَوْ
لَحْمَ خِنْزِيْرٍ فَاِنَّهٗ رِجْسٌ اَوْ فِسْقًا اُهِلَّ لِغَيْرِ اللّٰهِ
بِهٖ ۚ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَّلَا عَادٍ فَاِنَّ رَبَّكَ
غَفُوْرٌ رَّحِيْمٌ ﴿145﴾

وَعَلَى الَّذِيْنَ هَادُوْا حَرَّمْنَا كُلَّ ذِيْ ظُفُرٍ ۚ وَمِنَ
الْبَقَرِ وَالْغَنَمِ حَرَّمْنَا عَلَيْهِمْ شُحُوْمَهُمَآ اِلَّا مَا
حَمَلَتْ ظُهُوْرُهُمَآ اَوِ الْحَوَايَآ اَوْ مَا اخْتَلَطَ
بِعَظْمٍ ؕ ذٰلِكَ جَزَيْنٰهُمْ بِبَغْيِهِمْ ۖ وَاِنَّا
لَصٰدِقُوْنَ ﴿146﴾
فَاِنْ كَذَّبُوْكَ فَقُلْ رَّبُّكُمْ ذُوْ رَحْمَةٍ وَّاسِعَةٍ ۚ
وَلَا يُرَدُّ بَاْسُهٗ عَنِ الْقَوْمِ الْمُجْرِمِيْنَ ﴿147﴾
سَيَقُوْلُ الَّذِيْنَ اَشْرَكُوْا لَوْ شَآءَ اللّٰهُ مَآ اَشْرَكْنَا
وَلَآ اٰبَآؤُنَا وَلَا حَرَّمْنَا مِنْ شَيْءٍ ؕ كَذٰلِكَ كَذَّبَ
الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ حَتّٰى ذَاقُوْا بَاْسَنَا ؕ قُلْ هَلْ
عِنْدَكُمْ مِّنْ عِلْمٍ فَتُخْرِجُوْهُ لَنَا ؕ اِنْ تَتَّبِعُوْنَ
اِلَّا الظَّنَّ وَاِنْ اَنْتُمْ اِلَّا تَخْرُصُوْنَ ﴿148﴾
قُلْ فَلِلّٰهِ الْحُجَّةُ الْبَالِغَةُ ۚ فَلَوْ شَآءَ لَهَدٰىكُمْ
اَجْمَعِيْنَ ﴿149﴾

(145) ఓ ప్రవక్తా! వారితో ఇలా పలుకు : నా వద్దకు వచ్చిన వహీలో, తినేవారికొరకు ఏ వస్తువూ నిషేధించబడినట్లు లేదే. అయితే చచ్చిన జంతువు, వెలువడిన రక్తము, పంది మాంసము, ఇవి అపరిశుద్ధం గనక, లేక ఫిస్ఖ్ అంటే, అల్లాహ్ పేరుతోకాక ఇతరుల పేరుతో జిబహ్ చెయ్యబడింది తప్ప. కాని ఎవరైనా గత్యంతరం లేని పరిస్థితులలో అవిధేయత ఉద్దేశ్యం లేకుండా, అవసరానికి మించకుండా (దేన్నయినా తింటే), నిశ్చయంగా నీ ప్రభువు మన్నించేవాడు, కరుణించేవాడు. (146) యూదుమతం స్వీకరించిన వారికి మేము గోళ్ళు ఉన్న అన్ని జంతువులనూ నిషేధించాము – ఆవు, మేకల కొవ్వును కూడా, వాటి వీపునకూ లేక ప్రేగులకూ లేక ఎముకలకూ అంటివున్నది తప్ప. ఇది వారి తలబిరుసుతనానికిగాను మేము విధించిన శిక్ష. ఇంకా మేము సత్యమే పలుకుతున్నాము. (147) ఒకవేళ నిన్ను వారు తిరస్కరిస్తే, నీవు వారితో ఇలా చెప్పు : “మీ ప్రభువు దయా గుణం విశాలమైనది. ఆయన శిక్షను అపరాధులపై పడకుండా ఆపటం అసాధ్యం.” (148) ఈ ముష్రిక్కులు “ఒకవేళ అల్లాహ్‌యే కోరితే, మేమూ మా పూర్వీకులూ షిర్కుచేసి ఉండేవారమే కాము. ఇంకా మేము దేనినీ నిషేధించి కూడా ఉండేవారము కాము” అని అంటారు. ఇదేవిధంగా వారికి పూర్వం వారు కూడా సత్యాన్ని తిరస్కరించారు. చివరకు మా శిక్షను రుచిచూసారు. వారితో ఇలా పలుకు : “మీకు ఏమైనా జ్ఞానం ఉందా, మా ముందు పెట్టటానికి? మీరు కేవలం ఊహలను అనుసరిస్తున్నారు. మీరు చేసేవన్నీ పచ్చి అనుమానాలే.” (149) ఇలా అను : “సత్యమైన వాదన అల్లాహ్ వద్ద ఉంది. అల్లాహ్ తలచుకుంటే మీ అందరికీ సన్మార్గం ప్రసాదించేవాడు.”

| | |
|---|---|
| قُلْ هَلُمَّ شُهَدَاءَكُمُ الَّذِينَ يَشْهَدُونَ أَنَّ اللَّهَ حَرَّمَ هَٰذَا ۖ فَإِن شَهِدُوا فَلَا تَشْهَدْ مَعَهُمْ ۚ وَلَا تَتَّبِعْ أَهْوَاءَ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَالَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ وَهُم بِرَبِّهِمْ يَعْدِلُونَ ﴿150﴾ | (150) వారితో ఇలా అడుగు : "అల్లాహ్‌యే ఈ వస్తువులను నిషేధించాడు అని సాక్ష్యమిచ్చే మీ సాక్షులను తీసుకురండి." వారు ఒకవేళ అలా సాక్ష్యమిస్తే, నీవు వారితో కలసి సాక్ష్యం ఇవ్వకు. మా వాక్యాలను అసత్యాలుగా చిత్రించి తిరస్కరించేవారి, పరలోకాన్ని విశ్వసించనివారి, ఇతరులను తమ ప్రభువుకు సమానులుగా నిలబెట్టినవారి మనోకాంక్షలను నీవు ఎంతమాత్రం అనుసరించకు. |

18 ع 6 5

141 – 150 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో హలాల్, హరామ్ అని ఆదేశించే అధికారం కేవలం అల్లాహ్‌కే ఉందని, ఇతరులకు ఈ అధికారం లేదని హెచ్చరించబడింది. అవిశ్వాసులు, ముష్రికులు జంతువు లేదా పంటను నిషేధిస్తూ మేము అనుమతించిన వారే దాన్ని తినగలరు అనేవారు. ఇంకా ఈ అనుమతి కేవలం విగ్రహాల సేవకులకు, పూజారులకు ఇవ్వబడేది. అనేక రకాల జంతువులను విగ్రహాల పేరు మీద విడిచిపెట్టేవారు. వాటిని ప్రయాణం కొరకు ఉపయోగించేవారు కారు. ఇంకా వాటిని సామాన్లు మోయటానికి కూడా ఉపయోగించేవారు కారు. వాటిని జిబహ్ చేసేటప్పుడు విగ్రహాలను తలచుకునేవారు. అల్లాహ్ పేరు పలికేవారు కారు. ఇంకోవిధంగా కొన్ని జంతువులను విగ్రహాల పేరిట వదలి పెట్టేవారు. ఇంకా, "వీటి పాలు, వీటి కడుపులో ఉన్న బిడ్డ మగవారికి అనుమతించబడ్డాయి. స్త్రీలకు నిషేధించబడ్డాయి. ఒకవేళ బిడ్డ చచ్చిపుడితే దాన్ని పురుషులు, స్త్రీలు ఇద్దరూ తినవచ్చును" అని శాసించేవారు.

ఈ వాక్యాల్లో అల్లాహ్ మాత్రమే మీ ఆహార ప్రదాత అని, అతని అనుగ్రహాలను తిని అతనికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని, దుబారా ఖర్చు చేయరాదని, మీకు ప్రసాదించిన దానిలో నుంచి జకాత్ చెల్లించాలని, అల్లాహ్ సమ్మతించిన జంతువును ఆయన పేరుతో జిబహ్ చేయాలని, చచ్చిన జంతువు, రక్తం, పందిమాంసం, ఇతరుల పేరుతో జిబహ్ చేయబడిన జంతువు తినకూడదని ఆదేశించబడింది.

142 : పంటలో భాగం మాదిరిగా జంతువుల్లో కూడా మీరు మీ ఇష్టం వచ్చినట్లు హలాల్, హరామ్ అని విధించుకోకండి. ఈవిధంగా మూఢ విశ్వాసాలను కల్పించటం షైతానీ పనులని హెచ్చరించబడింది.

143 : మేక, మేకపోతు, గొర్రె, గొర్రెపోతు, ఒంటె, ఆడ ఒంటె, ఆవు, ఎద్దు. ఇవి మొత్తం 8 జంతువులు. ప్రతి ఒక్కటి జతలుగా ఉన్నాయి. నాలుగు మగవి, నాలుగు ఆడవి. ఈ నాలుగు జతలే అరబ్‌లో ఉండేవి. ఈ ఆయత్‌లో అల్లాహ్ వారి మూఢాచారాలను ఖండించాడు. ఒకవేళ వాటిలో ఏ జంతువైనా ధర్మసమ్మతమైతే అందులో మగది, ఆడది రెండూ అవ్వాలి. ఒకవేళ మగదైనా లేక ఆడదైనా హలాలైనా, హరామైనా ఇది అన్నిటికీ వర్తించాలి. ఆడది అందరికీ హలాలే కాని, దాని గర్భంలో ఉన్న బిడ్డ ఒకరికి హలాలు మరొకరికి హరామ్ ఏమిటి? ఇలా ఎందువల్ల? బుద్ధిని ఉపయోగించి మాట్లాడండి అని మందలించటం జరిగింది.

145 : రక్తం అంటే జంతువును జిబహ్ చేసేటప్పుడు, జంతువు శరీరం నుండి వెలువడే రక్తం, ఈ ఆయత్‌లో పేర్కొన్న నిషిద్ధాలే కాకుండా మరి కొన్నిటిని ప్రవక్త (స) పేర్కొన్నారు. కోరలున్న క్రూర జంతువులను, గోళ్ళు ఉన్న

పక్షులను నిషేధించారు. అంటే మీరు తింటున్న వాటిలో ఇవే కొన్ని నిషేధించబడ్డాయి. మీరు నిషేధించినవి హరామ్‌గా పరిగణించబడవు. షరీఅత్ హలాల్ – హరామ్‌ని గురించి ఆరోగ్యపరంగా, వైద్యపరంగా వాటివల్ల మానవులపై గల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఆదేశించింది. మరణం తరువాత కూడా దాని శరీరం నుండి రక్తం వెలువడకపోతే అలాంటి దేన్నయినా షరీఅత్ హరామ్‌గా పరిగణిస్తుంది.

రక్తంలో ఎలాంటి క్రిములుంటాయంటే అవి మానవ శరీరానికి హాని కలిగిస్తాయి. అంతేకాకుండా జిబహ్ చేయబడిన జంతువుకన్నా ముందుగా పీక పిసికి చంపబడిన జంతువు త్వరగా కృశించి పోతుంది. జంతువుల్లో పంది అన్నింటికంటే అపరిశుద్ధ జంతువు. ఆడపందితో శారీరక సంబంధం ఉన్న మగపందికి ఆ ఆడపందితో ఇతర ఎన్ని మగ పందులు శారీరక సంబంధం పెట్టుకున్నా ఎలాంటి అభ్యంతరం ఉండదు. అల్లాహ్ ఈ నాలుగు విషయాలను తన దాసులకు నిషేధించాడు. 1. చనిపోయిన జంతువు, దాని రక్తం వెలువడదు. అందువల్ల అది అపరిశుద్ధమౌతుంది. 2. వెలువడిన రక్తం, 3. పంది మాంసం (అది అపరిశుద్ధ పదార్థాలు తింటుంది గనుక) 4. విగ్రహాల పేర్లతో జిబహ్ చేయబడిన జంతువు. ఇతరుల పేర్లు పలికి జిబహ్ చేయబడిన జంతువు. దీన్ని ఖుర్‌ఆన్ "ఫిస్ఖ్" గా పేర్కొంది. అంటే ఇస్లాం సరిహద్దులు దాటుట. అంటే అల్లాహ్ తప్ప ఇతరుల పేర్లతో జిబహ్ చేయటం వల్ల ఒక వ్యక్తి ఇస్లాం నుండి బహిష్కరించబడతాడు. ఆ తరువాత ఒకవేళ ఎవరైనా నిస్సహాయస్థితిలో ప్రాణం కాపాడుకోవటానికి నిషిద్ధ వస్తువులోనూ ఏదైనా ఉపయోగిస్తే అలాంటి వ్యక్తిని అల్లాహ్ శిక్షించడు అని అల్లాహ్ ఉపదేశించాడు. ప్రవక్త (స) యొక్క సత్యమైన హదీసు ద్వారా గోర్లు ఉన్న జంతువుల, గోర్లు ఉన్న పక్షుల, కంచరగాడిదల, కుక్కల నిషేధం నిరూపించడం జరిగింది. ఎందుకంటే ఈ వాక్యం అవతరించబడిన తర్వాత ఖుర్‌ఆన్ లేదా ప్రవక్త ద్వారా నిషేధించబడినవన్నీ ఇస్లాంలో నిషిద్ధంగానే పరిగణించబడతాయి.

146 : ముస్లిముల కొరకు నిషేధించబడిన వస్తువుల తర్వాత ఇప్పుడు యూదులపై నిషేధించబడిన వాటి గురించి వివరించటం జరిగింది. అల్లాహ్‌తఆలా "మేము యూదులపై గోర్లు ఉన్న ప్రతి జంతువును నిషేధించాము" అని అన్నాడు. గోర్లు ఉన్నవి అంటే పంజా ఉన్న జంతువులన్నీ దీని పరిధిలోనికి వస్తాయి. అందువల్ల ఒంటె, ఆవు, మేక, అడవి కోడి, బాతు మొదలైనవి. అయితే ప్రత్యేకంగా వారికోసం మేక, ఆవుల మాంసం హలాల్ చేయబడింది. కేవలం వారి కొరకు వాటి క్రొవ్వు నిషేధించబడింది. అంటే వీపుకి తగిలి ఉన్న క్రొవ్వు. ప్రేగులకు తగిలి ఉన్న క్రొవ్వు కాదు, దుమ్ములకు తగిలి ఉన్న క్రొవ్వు తోక, కాళ్ళు, ప్రక్కటెముకలకు, తల, కళ్ళు మొదలైనవి) ఇదంతా వారు చేసిన ధిక్కారానికి తగిన శిక్ష. ఇంకా అల్లాహ్ వారిపట్ల న్యాయంగా ధర్మంగా వ్యవహరించాడు. ఇబ్నె జరీర్ (ర) ఈవిధంగా వ్యాఖ్యానించారు, "ఓ ముహమ్మద్! వారి కొరకు వీటిని నిషేధించామని" ఇచ్చిన వార్త సత్యమైనది. వారు యాఖూబ్ (అ) తనపై వాటిని నిషేధించామని ఇచ్చిన వార్త సత్యమైనది. వారు యాఖూబ్ (అ) తనపై వాటిని నిషేధించుకున్నారని అనుమానిస్తున్నది నిజం కాదు. వీళ్ళు అతని అనుసరణలో వాటిని తినుట లేదు. బుఖారీ, ముస్లిమ్‌లో అబూహురైరా ఉల్లేఖనం ఇలా ఉంది : "అల్లాహ్ శాపం యూదులపై పడుగాక! వారి కొరకు క్రొవ్వు పదార్థాలు నిషేధించబడినపుడు దాన్ని కరిగించి అమ్మేవారు, దాని ధరను తినేవారు." (సహీహ్ బుఖారీ : హ.నెం. 2082)

147 : ప్రవక్త (స)ను ఉద్దేశించి ఇలా ఆదేశించబడుతుంది – "ఒకవేళ ముష్రికులు, యూదులు మిమ్మల్ని తిరస్కరించి, "హలాల్ హరామ్‌కి సంబంధించిన ఆదేశాలు అల్లాహ్‌వని అంటున్నావు. ఈ విషయంలో మాకు సత్యంగా కనబడ్డం లేదు" అని అంటే, "అల్లాహ్ అమిత దయామయుడని, మీ అవిధేయతలకు ఫలితంగా శిక్షించటానికి తొందరపడటం లేదని, కాని శిక్ష ఆలస్యంగా రావటాన్ని శిక్ష రాదని, శిక్షను దూరం చేయగలమని ఎంతమాత్రం భావించరాదు. అల్లాహ్ జ్ఞానం ప్రకారం, అది వచ్చేస్తే దాన్ని ఆపేశక్తి ఎవరికీ లేదు. మరోవిధంగా వ్యాఖ్యానం ఇలా ఉంది – ఒకవేళ ప్రపంచంలో శిక్ష అవతరించకపోతే తీర్పుదినం నాడు వారి నుండి శిక్షను ఎవరూ తొలగించలేరు.

https://teluguislam.net/quran/

قُلْ تَعَالَوْا أَتْلُ مَا حَرَّمَ رَبُّكُمْ عَلَيْكُمْ أَلَّا
تُشْرِكُوا بِهِ شَيْئًا وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا وَلَا
تَقْتُلُوا أَوْلَادَكُمْ مِنْ إِمْلَاقٍ نَحْنُ نَرْزُقُكُمْ
وَإِيَّاهُمْ وَلَا تَقْرَبُوا الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا
وَمَا بَطَنَ وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِي حَرَّمَ اللَّهُ
إِلَّا بِالْحَقِّ ذَٰلِكُمْ وَصَّاكُمْ بِهِ لَعَلَّكُمْ
تَعْقِلُونَ (151)

وَلَا تَقْرَبُوا مَالَ الْيَتِيمِ إِلَّا بِالَّتِي هِيَ أَحْسَنُ
حَتَّىٰ يَبْلُغَ أَشُدَّهُ وَأَوْفُوا الْكَيْلَ وَالْمِيزَانَ
بِالْقِسْطِ لَا نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا وَإِذَا
قُلْتُمْ فَاعْدِلُوا وَلَوْ كَانَ ذَا قُرْبَىٰ وَبِعَهْدِ اللَّهِ
أَوْفُوا ذَٰلِكُمْ وَصَّاكُمْ بِهِ لَعَلَّكُمْ
تَذَكَّرُونَ (152)

(151) ఓ ప్రవక్తా! వారితో ఇలా పలుకు : "రండి మీ ప్రభువు మీపై విధించిన కట్టుబాట్లను మీకు వినిపిస్తాను. ఇతరులను ఆయనకు భాగస్వాములుగా నిలబెట్టరాదు. తల్లిదండ్రులతో మంచిగా ప్రవర్తించండి. పేదరికానికి భయపడి మీ సంతానాన్ని చంపకండి. మేము మీకూ, వారికి ఉపాధినిస్తాము. అశ్లీల విషయాల దరిదాపులకు కూడా పోకండి. అవి బహిరంగమైనవైనా, గోప్యమైనవైనా సరే. న్యాయంగా తప్ప అల్లాహ్ పవిత్రంగా నిర్ణయించిన ఏ ప్రాణాన్నీ హతమార్చకండి. ఈ విషయాలనే పాటించమని ఆయన మీకు ఉపదేశించాడు. మీరు ఆలోచించి అర్థం చేసుకుంటారని. (152) అనాథల సొమ్ము దరిదాపులకు పోకండి. ఉత్తమమైన విధంగా తప్ప, వారు యుక్తవయస్సుకు చేరేవరకు. కొలతల్లో తూనికల్లో పూర్తిగా న్యాయం చేయండి. మేము ప్రతి మనిషినీ అతని శక్తిమేరకే భారం మోపుతాము. పలికితే న్యాయమే పలకండి. సమస్య మీ బంధువుదైనా సరే. అల్లాహ్‌తో చేసిన ఒప్పందాలను నెరవేర్చండి. ఈ మాటలనే అల్లాహ్ మీకు ఉపదేశిస్తున్నాడు. మీరు హితబోధను స్వీకరిస్తారని.

148 : అల్లాహ్‌తఆలా ముష్రికుల ఒక అనుమానాన్ని ఖండించాడు. వారు ప్రవక్త (స)తో, "మేము అల్లాహ్‌కు సాటి కల్పిస్తున్నాము. ఇంకా కొన్ని వస్తువులను మేము స్వయంగా నిషేధిస్తున్నాము. ఇది అల్లాహ్‌కు తప్పకుండా తెలుసు. అయినా పరిస్థితి మార్చడెందుకు? ఇంకా మా మనసుల్లో విశ్వాసాన్ని ప్రవేశింపజేయడెందుకు? ఇలా జరగటం లేదు కాబట్టి తెలిసిన విషయం ఏమిటంటే, అంతా అతని ఇష్టప్రకారమే జరుగుతుంది. ఇంకా మేమంటే అతనికి ఎంతో ఇష్టం" అనేవారు. అల్లాహ్ (త) ఇలా అన్నాడు, "ఈ అనుమానం వలన ముందుకూడా చాలామంది మార్గభ్రష్టులయ్యారు. ఇంకా ఇది పనికిమాలిన వాదన. మీ మాటే నిజమైతే అల్లాహ్ మిమ్మల్ని నరకంలో ఎందుకు పడవేస్తాడు?" అని అన్నాడు. ఆ తరువాత అల్లాహ్ ప్రవక్త (స)ను ఉద్దేశించి ఇలా ఆదేశించాడు – ముష్రికులతో ఇలా అనండి, "మీరంటున్నట్లు అల్లాహ్‌కు మీరంటే ఎంతో ఇష్టమైతే ఇది సత్యమనడానికి సంబంధించిన వివరాలు ఏమైనా ఉంటే నాకు చూపించండి." ఆ తరువాత అల్లాహ్ స్వయంగా ఇలా ఆదేశించాడు : "ఓ ముష్రికులారా! మీ వద్ద అనుమానాలు, ఆలోచనలు, మూఢ నమ్మకాలు తప్ప మరేమీ లేవు. మీరు అల్లాహ్‌కు చాలా సులభంగా అబద్ధాలు అంటగడుతున్నారు." (తైసీరుర్రహ్మాన్)

وَاَنَّ هٰذَا صِرَاطِىْ مُسْتَقِيْمًا فَاتَّبِعُوْهُ ۚ وَلَا تَتَّبِعُوا السُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَنْ سَبِيْلِهٖ ؕ ذٰلِكُمْ وَصّٰىكُمْ بِهٖ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿153﴾

(153) ఇదే నా రుజుమార్గం, కనుక మీరు దీనినే అవలంబించండి. ఇతర మార్గాలను అవలంబించకండి. అవి మిమ్మల్ని ఆయన మార్గం నుండి వేరు చేస్తాయి. మీ ప్రభువు మీకు చేసిన హితోపదేశం ఇదే. మీరు వక్రమార్గాలకు దూరంగా ఉంటారని.

ثُمَّ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ تَمَامًا عَلَى الَّذِىْٓ اَحْسَنَ وَتَفْصِيْلًا لِّكُلِّ شَىْءٍ وَّهُدًى وَّرَحْمَةً لَّعَلَّهُمْ بِلِقَآءِ رَبِّهِمْ يُؤْمِنُوْنَ ﴿154﴾ ع 19 4 6

(154) మేము మూసాకు సంపూర్ణ గ్రంథాన్ని ప్రసాదించాము. అది మంచి వైఖరి అవలంబించే వారిపై అనుగ్రహ పరిపూర్తి, సకల విషయాల వివరణ, మార్గదర్శకం, కారుణ్యం. వారు తమ ప్రభువును కలుసుకోవటాన్ని విశ్వసించాలని.

وَهٰذَا كِتٰبٌ اَنْزَلْنٰهُ مُبٰرَكٌ فَاتَّبِعُوْهُ وَاتَّقُوْا لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿155﴾

(155) ఇదేవిధంగా మేము ఈ గ్రంథాన్ని అవతరింపజేశాము. శుభాలు గల గ్రంథమిది. అందువల్ల మీరు దీన్ని అనుసరించండి. భయభక్తుల వైఖరిని అవలంబించండి. మీరు కరుణకు అర్హులు కావచ్చు.

اَنْ تَقُوْلُوْٓا اِنَّمَآ اُنْزِلَ الْكِتٰبُ عَلٰى طَآئِفَتَيْنِ مِنْ قَبْلِنَا ۪ وَاِنْ كُنَّا عَنْ دِرَاسَتِهِمْ لَغٰفِلِيْنَ ﴿156﴾

(156) అయితే మీరు "మాకు పూర్వం రెండు వర్గాలకు గ్రంథం ఇవ్వబడింది. వారు ఏమి పఠించేవారో, ఏమి బోధించేవారో మాకు తెలియదు" అని అనలేరు.

اَوْ تَقُوْلُوْا لَوْ اَنَّآ اُنْزِلَ عَلَيْنَا الْكِتٰبُ لَكُنَّآ اَهْدٰى مِنْهُمْ ۚ فَقَدْ جَآءَكُمْ بَيِّنَةٌ مِّنْ رَّبِّكُمْ وَهُدًى وَّرَحْمَةٌ ۚ فَمَنْ اَظْلَمُ مِمَّنْ كَذَّبَ بِاٰيٰتِ اللّٰهِ وَصَدَفَ عَنْهَا ؕ سَنَجْزِى الَّذِيْنَ يَصْدِفُوْنَ عَنْ اٰيٰتِنَا سُوْٓءَ الْعَذَابِ بِمَا كَانُوْا يَصْدِفُوْنَ ﴿157﴾

(157) ఇంకా మీకు "మాపై గనుక గ్రంథాన్ని అవతరింపజేసి ఉన్నట్లయితే, మేము వారిని మించిన సన్మార్గగాములుగా అయిఉండేవారము" అనే సాకులు చెప్పుకునే అవకాశం కూడా లేదు. మీ వద్దకు మీ ప్రభువు వద్ద నుండి ఒక స్పష్టమైన ప్రమాణం, మార్గదర్శకం, కారుణ్యం వచ్చి ఉంది. ఇక అల్లాహ్ ఆయత్‌లను తిరస్కరించేవాడికంటే, వాటి నుండి అడ్డగించేవాడి కంటే పరమ దుర్మార్గుడు ఎవడు? మా వాక్యాల పట్ల విముఖులయ్యేవారికి, వారి విముఖత కారణంగా మేము నీచమైన శిక్షను విధించి తీరుతాము.

هَلۡ يَنۡظُرُوۡنَ اِلَّاۤ اَنۡ تَاۡتِيَهُمُ الۡمَلٰٓـئِكَةُ اَوۡ يَاۡتِىَ
رَبُّكَ اَوۡ يَاۡتِىَ بَعۡضُ اٰيٰتِ رَبِّكَؕ يَوۡمَ يَاۡتِىۡ بَعۡضُ
اٰيٰتِ رَبِّكَ لَا يَنۡفَعُ نَفۡسًا اِيۡمَانُهَا لَمۡ تَكُنۡ
اٰمَنَتۡ مِنۡ قَبۡلُ اَوۡ كَسَبَتۡ فِىۡۤ اِيۡمَانِهَا خَيۡرًاؕ
قُلِ انْتَظِرُوۡۤا اِنَّا مُنۡتَظِرُوۡنَ ﴿158﴾

(158) దైవదూతలు వారిముందు వచ్చి నిలబడాలని లేదా నీ ప్రభువే స్వయంగా రావాలని, లేదా నీ ప్రభువు యొక్క కొన్ని నిదర్శనాలు ప్రత్యక్షం కావాలని, వాళ్ళు నిరీక్షిస్తున్నారా? నీ ప్రభువు యొక్క కొన్ని సూచనలు ప్రత్యక్షమయ్యే రోజున పూర్వం విశ్వసించకుండా ఉండే వ్యక్తికీ లేదా విశ్వసించి కూడా ఏ పుణ్యాన్నీ సంపాదించుకోని వ్యక్తికీ తమ విశ్వాసం వల్ల ఎటువంటి లాభమూ చేకూరదు. ఓ ప్రవక్తా! ఇలా అను : "అయితే మంచిది మీరూ వేచి ఉండండి, మేమూ వేచి ఉంటాము."

اِنَّ الَّذِيۡنَ فَرَّقُوۡا دِيۡنَهُمۡ وَكَانُوۡا شِيَعًا لَّسۡتَ
مِنۡهُمۡ فِىۡ شَىۡءٍؕ اِنَّمَاۤ اَمۡرُهُمۡ اِلَى اللّٰهِ ثُمَّ
يُنَبِّئُهُمۡ بِمَا كَانُوۡا يَفۡعَلُوۡنَ ﴿159﴾
مَنۡ جَآءَ بِالۡحَسَنَةِ فَلَهٗ عَشۡرُ اَمۡثَالِهَا ۚ وَمَنۡ
جَآءَ بِالسَّيِّئَةِ فَلَا يُجۡزٰٓى اِلَّا مِثۡلَهَا وَهُمۡ لَا
يُظۡلَمُوۡنَ ﴿160﴾

(159) తమ ధర్మాన్ని ముక్కలుగా చేసి, వర్గాలుగా చీలిపోయిన వారితో నీకు ఎలాంటి సంబంధమూ లేదు. వారి వ్యవహారం కేవలం అల్లాహ్ అధీనంలో ఉంది. వారు ఏమి చేసేవారో ఆయనే వారికి తెలుపుతాడు. (160) అల్లాహ్ వద్దకు సత్కార్యాలు తీసుకువచ్చేవారి కొరకు పదింతలు పుణ్యం ఉంది. దుష్కార్యాలు తీసుకువచ్చేవారికి వారు ఎంత తప్పు చేశారో అంతే శిక్ష పడుతుంది. ఎవరికీ ఎలాంటి అన్యాయం జరుగదు.

قُلۡ اِنَّنِىۡ هَدٰٮنِىۡ رَبِّىۡۤ اِلٰى صِرَاطٍ مُّسۡتَقِيۡمٍ ۚ
دِيۡنًا قِيَمًا مِّلَّةَ اِبۡرٰهِيۡمَ حَنِيۡفًا ۚ وَمَا كَانَ مِنَ
الۡمُشۡرِكِيۡنَ ﴿161﴾

(161) ఓ ప్రవక్తా! ఇలా పలుకు : "నిస్సందేహంగా నా ప్రభువు నాకు రుజుమార్గాన్ని ప్రసాదించాడు. అది దృఢమైన ధర్మం. ఏకాగ్రతతో అవలంబించిన ఇబ్రాహీమ్ విధానం. అతడు ముష్రికుల్లోని వాడు కాడు.

قُلۡ اِنَّ صَلَاتِىۡ وَنُسُكِىۡ وَمَحۡيَاىَ وَمَمَاتِىۡ لِلّٰهِ رَبِّ
الۡعٰلَمِيۡنَ ۙ ﴿162﴾

(162) ఇలా పలుకు : "నా నమాజ్, నా సకల సమర్పణలు, నా జీవితం, నా మరణం సమస్తమూ సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కే అంకితం.

لَا شَرِيۡكَ لَهٗ ۚ وَبِذٰلِكَ اُمِرۡتُ وَاَنَا اَوَّلُ
الۡمُسۡلِمِيۡنَ ﴿163﴾

(163) ఆయనకు భాగస్వామి ఎవరూ లేరు. ఇదేవిధంగా నాకు ఆదేశించబడింది. అందరికంటే ముందు విధేయత చూపేవాణ్ని నేనే.

قُلْ أَغَيْرَ اللَّهِ أَبْغِي رَبًّا وَهُوَ رَبُّ كُلِّ شَيْءٍ ۚ وَلَا
تَكْسِبُ كُلُّ نَفْسٍ إِلَّا عَلَيْهَا ۚ وَلَا تَزِرُ وَازِرَةٌ
وِزْرَ أُخْرَىٰ ۚ ثُمَّ إِلَىٰ رَبِّكُمْ مَرْجِعُكُمْ
فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ فِيهِ تَخْتَلِفُونَ ﴿164﴾

وَهُوَ الَّذِي جَعَلَكُمْ خَلَائِفَ الْأَرْضِ وَرَفَعَ
بَعْضَكُمْ فَوْقَ بَعْضٍ دَرَجَاتٍ لِيَبْلُوَكُمْ فِي مَا
آتَاكُمْ ۗ إِنَّ رَبَّكَ سَرِيعُ الْعِقَابِ وَإِنَّهُ
لَغَفُورٌ رَحِيمٌ ﴿165﴾ 20 ع 11 7

(164) ఇలా పలుకు : “అల్లాహ్‌ను కాదని నేను వేరే ప్రభువును కోరుకోవాలా, ప్రతిదానికీ ప్రభువు ఆయనే అయినప్పుడు?'' ప్రతి వ్యక్తీ తాను సంపాదించేదానికి తానే బాధ్యుడు. బరువును మోసేవాడెవడూ ఇతరుల బరువును మోయడు. చివరకు మీరంతా మీ ప్రభువు వద్దకే మరలిపోవలసి ఉంది. అప్పుడు ఆయన మీ విభేదాల గురించి మీకు వివరిస్తాడు. (165) ఆయనే మిమ్మల్ని భూమికి ప్రతినిధులుగా చేశాడు. మీలో కొందరికి కొందరిపై ఉన్నత స్థానాలను ప్రసాదించాడు. మీకు ఇచ్చిన వాటితోనే మిమ్మల్ని పరీక్షించాలని. నిస్సందేహంగా నీ ప్రభువు శిక్షించటంలో శీఘ్రగామి. అధికంగా మన్నించేవాడూ, కరుణించేవాడు.

151 – 165 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో హలాల్, హరామ్ గురించి ఆదేశించే హక్కు కేవలం అల్లాహ్‌కే ఉందని బోధించబడింది. తిరస్కారులు, విగ్రహారాధకులు కొన్ని వస్తువులను హలాల్‌గా, మరి కొన్నింటిని హరామ్‌గా చేసుకున్న నిర్ణయం చాలా పెద్ద పొరపాటు.

ఇప్పుడు ఈ ఆయత్‌లలో మానవునికి ఏ ఏ విషయాలు నష్టం కలిగిస్తాయో వాటిని అల్లాహ్ హరామ్‌గా ఆదేశించడం జరిగింది. ఉదా : అల్లాహ్‌కు సాటి కల్పించడం, తల్లిదండ్రుల అవిధేయత, పేదరికం భయంతో సంతాన హత్య, అశ్లీలం, అధర్మంగా హత్య చేయటం, అనాథల సొమ్ము దోచుకోవటం, కొలతల్లో తూనికల్లో మోసం చేయటం, వాగ్దానభంగం ఇత్యాదివి –

వివరణ : 151వ వాక్యం మరియు దాని ముందు వాక్యాలలో ముష్రికుల “మేము మా తాత ముత్తాతలు అల్లాహ్‌కు సాటి కల్పిస్తూ ఉన్నాము. మేము ఇష్టపడిన వాటిని హరామ్‌గా పరిగణిస్తున్నాము. ఇదంతా అల్లాహ్ సంకల్పం వల్లే జరుగుతుంది” అనే వాదన ఖండించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో అల్లాహ్ తన ప్రవక్త (స) ను వాస్తవంగా అల్లాహ్ నిషేధించిన వాటిని పేర్కొనమని ఆదేశించడం జరిగింది. మూడు ఆయత్‌లలో పది ముఖ్యమైన మరియు నిషేధించిన వాటిని పేర్కొనటం జరిగింది.

మొదటి వాక్యంలో అయిదు నిషిద్ధ విషయాల గురించి పేర్కొనటం జరిగింది. 1. అల్లాహ్‌కు సాటి కల్పించుట (ముస్నద్, అహ్మద్, తిర్మిజి, దార్మి) అబూజర్ (ర) ఒక హదీసె ఖుదుసీలో ఇలా ఉల్లేఖిస్తున్నారు : “అల్లాహ్ ఇలా అంటున్నాడు, “ఓ ఆదమ్ కుమారుడా! నీవు నన్ను ప్రార్థించినా, వేడుకున్నా నేను క్షమిస్తాను. తెలియక చేసిన పాపాలను క్షమిస్తాను. భూమి నిండా పాపాలుచేసినా దానికి సమానంగా నేను క్షమించగలను. షరతు ఏమిటంటే నీవు ఇతరులను నాకు సాటి కల్పించకూడదు. 2. తల్లిదండ్రుల అవిధేయత : దీన్ని గురించి అల్లాహ్ ఈ ఆయత్‌లో వారిని గురించి ప్రస్తావించి వివరించాడు. అల్లాహ్ ఖుర్‌ఆన్‌లోని చాలా ఆయత్‌లలో తన విధేయత తర్వాత తల్లిదండ్రుల

విధేయతను గూర్చి పేర్కొన్నాడు. బుఖారీ, ముస్లింలలో ఇబ్నె మస్ఊద్ ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ఒకసారి నేను ప్రవక్త (స)తో సత్కార్యాలలో ఏది ఉత్తమం" అని ప్రశ్నించాను. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : 'నమాజును దాని సమయంలో పాటించడం.' ఆ తరువాత ఏది? అని నేను ప్రశ్నించాను. దానికి సమాధానంగా 'తల్లిదండ్రుల విధేయత' అని అన్నారు. ఆ తరువాత ఏది? అని నేను అడగ్గా, అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయుట అని సమాధానం ఇచ్చారు. (సహీహ్ బుఖారీ – హ.నెం.6980) (3) సంతాన హత్య : దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ చేయరాదు. అజ్ఞాన కాలంలో అరబ్బులు పేదరికం వల్ల తమ సంతానాన్ని హత్య చేసేవారు. మరియు తమ కూతుళ్ళను అవమానంగా భావించి సజీవ ఖననం చేసేవారు. బుఖారీ, ముస్లింలలో ఇబ్నె మస్ఊద్ ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ఒకసారి ప్రవక్త (స)తో, 'అన్నింటికంటే మహాపాపం ఏది?' అని ప్రశ్నించారు. దానికి ప్రవక్త (స) అల్లాహ్‌కు ఎవరిని సాటి కల్పించకు. ఎందుకంటే ఆయనే నిన్ను సృష్టించాడు. మళ్ళీ అడిగాను. దానికి సమాధానంగా మీతో పాటు తింటారని మీరు మీ సంతానాన్ని చంపేస్తారా? అని అన్నారు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 4117). మేము మీకూ వారికీ ఇద్దరికీ ఆహారాన్ని ప్రసాదిస్తామని అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ఉపదేశించాడు. ఎందుకంటే సేవకుల ఆహారానికి వాళ్ళ యజమానులే బాధ్యులు. (4) అశ్లీలానికి దూరంగా ఉండాలి – వ్యాఖ్యానకర్తలు దీన్ని వ్యభిచారంగా పరిగణిస్తున్నారు. ముగీరా బిన్ షోబా ఇలా ఉల్లేఖిస్తున్నారు : "సఅద్ బిన్ ఉబాదా ఇలా అన్నారు – "నేను ఒకవేళ నా భార్యను పరాయి మగవానితో చూస్తే ఆమెను కరవాలంతో నరికివేస్తాను." ఈ విషయం ప్రవక్త (స)కు తెలిసిన వెంటనే ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "మీరు సఅద్ పౌరుషాన్ని శంకిస్తున్నారా? అల్లాహ్ సాక్షి! నేను సఅద్ కన్నా పౌరుషం గలవాడిని. ఇంకా అల్లాహ్ నాకన్నా పౌరుషం గలవాడు. అందువల్లే అల్లాహ్ తఆలా గుప్తమైనా, బహిరంగమైన వ్యభిచారాన్ని మరియు అశ్లీల విషయాలన్నింటినీ నిషేధించాడు. (సహీహ్ బుఖారీ – హ.నెం.6866) (5) అధర్మంగా హత్య చేయటం. బుఖారీ, ముస్లిమ్‌లలో ఇబ్నె మస్ఊద్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు – ముస్లిం వ్యక్తి రక్తాన్ని అల్లాహ్ నిషేధించాడు. ఎందుకంటే అతను అల్లాహ్ తప్ప ఎవరూ ఆరాధ్యులు లేరని మరియు నేను ప్రవక్తనని సాక్ష్యమిస్తున్నాడు. కాని ముగ్గురు వ్యక్తులు తప్ప – వివాహిత వ్యభిచారి, ప్రాణానికి బదులు ప్రాణం, ఇస్లాం నుండి వెనుతిరిగిన వ్యక్తి తప్ప." (సహీహ్ బుఖారీ – హ.నెం.6370)

152 : నాలుగు రకాలకు చెందిన నిషిద్ధాలు పేర్కొనబడ్డాయి. (1) అనాథల సొమ్మును అధర్మంగా ఖర్చు చేయటం, అనాథల సంరక్షకులకు అనాథల సొమ్ము భద్రత, వ్యాపారంలో వేసి దాన్ని అధికం చేయాలని, మరియు అనాథలు యుక్త వయస్సుకు చేరగానే వారి ధనాన్ని వారికి అప్పగించాలని ఆదేశించబడింది. (2) తూనికల్లో, కొలతల్లో మోసం చేయటం. తీసుకునేటప్పుడు పూర్తిగా తీసుకోవటం, కాని ఇచ్చేటప్పుడు మోసం చేయటం. ఇది నైతికంగా చాలా నీచగుణం. షుఐబ్ (అ) జాతిలో ఈ నీచగుణం ఉండేది. ఇదే వారి నాశనానికి దారితీసింది. ఈనాడు ఈ నీచగుణం సర్వసామాన్యమై పోయింది. అల్లాహ్ మనందరినీ దీన్నుండి కాపాడుగాక! (ఆమీన్). (3) ఆజ్ఞాపాలనలో హెచ్చుతగ్గులు, సూరే నిసాలో అల్లాహ్ ఇలా ఉపదేశించాడు : "ఓ విశ్వాసులారా! న్యాయంగా వ్యవహరించండి. అల్లాహ్ ప్రీతి కొరకు సత్యమైన సాక్ష్యం ఇచ్చేవారవ్వండి. అది మీకు వ్యతిరేకమైనాసరే! లేదా మీ బంధువులదైనా సరే, అల్లాహ్ ఎల్లప్పుడూ న్యాయంగా ధర్మంగా వ్యవహరించమని ఆదేశిస్తున్నాడు. (4) వాగ్దానాన్ని భంగం చేయుట. చేసిన వాగ్దానానికి వ్యతిరేకంగా చేయటం. అది అల్లాహ్‌తో కాని, లేదా మానవునితోగాని. (తైసీరుర్రహ్మాన్)

153 : 'హాజా' (ఇది) అనబడింది అంటే, ఖుర్‌ఆన్ లేదా ఇస్లాం లేదా, దేవుని ఆదేశాలు అని అర్థం. ఇవి ప్రత్యేకంగా ఈ సూరాలో పేర్కొనబడ్డాయి. అవి దేవుని ఏకత్వం, దైవదౌత్యం ఇవే ఇస్లాం యొక్క ముఖ్యమైన ధర్మాలు, వీటిపైనే ఇస్లాం ఆధారపడి ఉంది. ఏ అర్థం తీసుకున్నా దాని భావం ఒక్కటే. ఇంకా ఇందులో "సిరాతె ముస్తఖీమ్"

అని పేర్కొనటం జరిగింది. ఎందుకంటే, అల్లాహ్ మార్గం, ఖుర్ఆన్ మార్గం, ప్రవక్త (స) మార్గం అందరి మార్గం ఒక్కటే. అందువల్లే ఈ మార్గాన్నే అనుసరించాలి. దీనిపైనే ముస్లిముల వ్యక్తిగత సామూహిక జీవితం ఆధారపడి ఉంది. దీన్ని అవలంబించని ముస్లిం సమాజం వర్గాల్లో చీలిపోయింది. ముస్లిం సమాజాన్ని ఇతర మార్గాలను అనుసరించవద్దని హెచ్చరించబడింది. ఇంకోచోట అల్లాహ్ ఇలా ఆదేశించాడు, "ధర్మాన్ని స్థాపించండి. అందులో చీలికలు తేకండి." (షూరా) ధర్మంలో విభేదాలకు, చీలికలకు ఎటువంటి అనుమతి లేదు. దీన్ని గురించే ఒక హదీసులో ప్రవక్త (స) ఈ విధంగా విశదపరిచారు : ప్రవక్త (స) తన చేత్తో ఒక గీతను గీసారు. ఇది సన్మార్గం అని అన్నారు. దానికి ఇరువైపులా గీతలు గీసారు. ఇలా అన్నారు, ఈ మార్గాల్లో షైతాన్ కూర్చొని ఉన్నాడు. వాడు, వాటివైపు ప్రజలను పిలుస్తూ ఉంటాడు. మరల ప్రవక్త (స) ఈ వాక్యాన్నే పఠించారు. (సహీహ్ ఇబ్నుమాజ : హ.నెం. 11) ముస్నద్ అహ్మద్, ఇబ్నె కసీర్‌ల ఉల్లేఖనాల్లో ఇలా ఉంది : "రెండు వైపులా రెండు గీతలు గీసారు. మొత్తం 4 గీతలు గీసారు. వాటిని షైతాన్ మార్గాలుగా చూపారు. కాని ఈనాడు కూడా చాలామంది రుజుమార్గం ఒకటి కాదు, 4 ఉన్నాయి అని అంటున్నారు. నాలుగు మార్గాలూ రుజుమార్గాలే అంటున్నారు. అయితే అల్లాహ్ ఇలా ఉపదేశిస్తున్నాడు : "సత్యం తరువాత మార్గవిహీనత తప్ప ఇంకేముంటుంది." (యూనుస్ : 32)

158 : ఖుర్ఆన్‌ను అవతరింపజేసి, ముహమ్మద్ (స) దైవదౌత్యం ప్రసాదించి, మా బాధ్యతను మేము పూర్తి చేసామని చెప్పబడింది. దీని తరువాత కూడ వీళ్ళు అజ్ఞానాంధకారాల నుండి వేరు కాకపోతే వీళ్ళు వీరి వద్దకు దైవదూత రావాలని, లేదా వారి ప్రభువు వారి వద్దకు రావాలని, లేదా అల్లాహ్ సూచన ఏదైనా రావాలని వేచి ఉండి, ఇలా చేస్తున్నారు అంటే చాలా తెలివి తక్కువ పని చేస్తున్నట్లే. ఎందుకంటే అల్లాహ్ సూచన ప్రత్యక్షమైన తరువాత విశ్వసించుట, పశ్చాత్తాపపడటం అనేవి స్వీకరించబడవు. ఒక సహీ హదీసులో ఇలా ఉంది. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "సూర్యుడు పడమర నుండి ఉదయించనంతవరకు ప్రళయం రాదు. అలా జరిగినప్పుడు ప్రజలు విశ్వసించడం ప్రారంభిస్తారు." మరల ప్రవక్త (స) ఈ వాక్యాన్ని పఠించారు : "అప్పుడు విశ్వసించటం వారికి ఏమాత్రం లాభం చేకూర్చదు." (సహీహ్ బుఖారీ – హ.నెం. 4269) అంటే అప్పుడు తిరస్కారి ఇస్లాం స్వీకరిస్తే స్వీకరించబడదు. పాపాత్ముడు పశ్చాత్తాపపడినా, క్షమాపణ కోరినా అతని మొర ఆలకించబడదు. ఈ సూచన తరువాత సత్కార్యం స్వీకరించబడదు. హదీసుల్లో కూడా దీన్ని గురించి వివరించబడింది. ఈ హదీసులో విశ్వసించని వారికి, పశ్చాత్తాపపడని వాళ్ళకు హెచ్చరించబడింది.

160 : అల్లాహ్ అనుగ్రహాల గురించి, ఆయన ప్రసాదాలను గురించి వివరించబడింది. ఇవి కేవలం విశ్వాసులకే లభిస్తాయి. వారికి ఒక దానికి పదింతలు పుణ్యం ప్రసాదిస్తాడు. ఇది కనిష్ఠ ప్రతిఫలం. ఖుర్ఆన్ మరియు హదీసులో కొన్ని సత్కార్యాలకు వందరెట్లు, వెయ్యిరెట్లు, లక్షరెట్లు వరకు అధికం చేసి ప్రతిఫలం ఇవ్వబడుతుందని వివరణలో ఉన్నాయి. పాపాలు చేసి ఉండి, పశ్చాత్తాపం పడకుండా ఉండి, సత్కార్యాలు పాపాలకన్నా తక్కువగా ఉండి, అల్లాహ్ కరుణ లభించకుండా ఉండి ఉంటే అల్లాహ్ వారి పాపాలకు తగినట్లుగానే శిక్షిస్తాడు.